సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
RNI No. APTEL 2015/ 66622
# రాజధాని వార్తలు
www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv
అమరావతి సోమవారం 7 - ఆదివారం 13 నవంబర్, 2016 సంపుటి : 2 సంచిక 7 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00


మైసూరు బెబ్బులి టీపు సుల్తాన్
వివరాలు 2లో...


చేతలతోనే స్ఫూర్తి
వివరాలు 3లో...


పొట్ట ఖాళీగా ఉంటే సుఖనిద్ర ఎందుకు పడుతుంది
వివరాలు 4లో...


పరమ పవిత్రం కార్తీకం
వివరాలు 5లో...


టగ్ ఆఫ్ వార్‌గా అమెరికా అధ్యక్ష ఎన్నికలు
వివరాలు 8లో...

# ట్రిపుల్ తలాక్‌తో విడాకులు అపోహ


ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్

• మహిళల భద్రతకే ఇస్లాం ప్రాధాన్యం • షరియత్ సదా ఆచరణీయం

**నిజాయితీకి నిబద్ధతకు మారుపేరైన ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్‌ను ట్రిపుల్ తలాక్‌పై అభిప్రాయం చెప్పాలని "రాజధాని వార్తలు" వార్తాపత్రిక కోరింది. దానిపై స్పందించిన ఆయన ఇస్లాం షరియత్‌ను సమగ్రంగా వివరించారు..**

**రాజధాని ప్రత్యేక ప్రతినిధి, విజయవాడ :** ఇస్లాంలో వివాహానికి అధిక ప్రాధాన్యత ఉంది. కుటుంబ జీవనం ఆదర్శంగా గడిపేందుకు నిఖా (పెళ్లి) తోడ్పడుతుందని దివ్య ఖురాన్ తెలిపింది. 'అల్లాహ్ ఆమోదయోగ్యం చేసిన విషయాలలో ఆయనకు నచ్చనిది తలాక్ అని స్పష్టంగా దివ్య ఖురాన్‌లో ఉంది' అయితే ఇస్లాంలో 'ట్రిపుల్' తలాక్ అనే పదం లేదు. తలాక్ ఇవ్వడం అంత తేలిక కాదు. దానికి చాలా పెద్ద తతంగం ఉంటుంది. భార్యాభర్తలకు సరిపడకపోతే కుటుంబసభ్యులు , మస్‌జిత్ పెద్దలు, ఇమాం, ఖాజీలు రాజీకి ప్రయత్నిస్తారు. వారికి నెలలు తరబడి కౌన్సిలింగ్ ఇస్తారు. అవన్నీ ఫలించనప్పుడు మాత్రమే అందరి సమక్షంలో వారు తలాక్ చెప్పవలసి ఉంటుంది. ఒక తలాక్ చెప్పిన తర్వాత మరొకటి చెప్పడానికి దాదాపు 30 రోజుల సమయం ఉంటుంది. ఎందుకంటే భార్యాభర్తలు మనస్సు మార్చుకొని మళ్లీ కలసి జీవిస్తారనే ఉద్ధేశ్యంతో ఈ సమయాన్ని పెద్దలు వెచ్చిస్తారన్నారని ఆయన వివరించారు.

భారతదేశం అనేక కులాలు మతాలకు ఆనవాలమై భిన్నసంస్కృతులతో విలసిల్లే ప్రవిత్రదేశమన్నారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, జైనులు, బుద్దులు ఇక్కడ కలసి మెలసి ఉంటారన్నారు. ప్రతి మతంలోనూ విడాకులు జరుగుతుంటాయన్నారు. ఇస్లాంలో కంటే అన్ని మతాలలో విడాకులు, భార్యభర్తలు వేరువేరుగా ఉండటం ఎక్కువగా ఉందని ఒక సర్వేలో తెలిందని తెలుస్తోంది. అయితే ముస్లింల్లో మూడు మార్లు తలాక్ చెబితే విడాకులు అయిపోయినట్లేననీ, ముస్లిం పురుషుడు స్త్రీలను చాలా చిన్న చూపుచూస్తారని , వారికి జీవన భద్రత కరువని అనుకోవడం కేవలం అపోహమాత్రమే... ముస్లిం బాలికలను ఇస్లాం సమాజపరంగా రక్షణ కల్పిస్తుంది, ఇద్దరు అమ్మాయిలు గల దంపతులను ముస్లిం కుటుంబాలు గౌరవిస్తాయి. వారిని సత్ సంప్రదాయంలో పెంచితే తల్లిదండ్రులకు స్వర్గంలో చోటు లభిస్తుందని నమ్ముతారు. అంటే పున్నామ నరకం నుంచి తప్పించేది ఇస్లాంలో కుమార్తెలు మాత్రమేనని షరీఫ్ వెల్లడించారు.

1450 ఏళ్ల క్రితమే అబ్బాయికి రెండు వాటాలు, అమ్మాయికి ఒక వాటాను తండ్రి నుంచి పొందే హక్కు ముస్లిం మహిళలకు ఉంది. అబ్బాయిని, అమ్మాయినీ వేర్వేరుగా చూడొద్దని దివ్య ఖురాన్‌లో చెప్పబడింది. పురుషులు దూర ప్రాంతాలకు వెళ్లి , వర్తక వ్యాపారాలు చేస్తూ ప్రమాదాలు పాలై, యుద్ధాల్లోనూ చనిపోతూ ఉండేవారు అందువల్ల మహిళలు వితంతువులుగా మారేవారు. వారి జీవితం మోడు బారకూడదని, వారికి రక్షణ ఉండాలన్న ఉద్ధేశ్యంతో సమర్థవంతంగా పోషించగలిగే మగవారు నాలుగు పెళ్లిళ్ల వరకు చేసుకోవచ్చని ఇస్లాం బోధించింది. ఆరోజుల్లో పురుషుల కంటే మహిళా జనాభా ఎక్కువగా ఉండటం కూడా ఒక కారణం అని, దానికి వక్ర భాష్యం చెప్పకూడదని ఆయన అర్జించారు. అందువల్లే ఇస్లాం మహిళల్లో నూటికి 99 మంది మహిళలు షరియత్‌ను గౌరవిస్తామని ప్రభుత్వానికి దరఖాస్తులు పంపుతున్నారని షరీఫ్ తెలిపారు. స్త్రీలను గౌరవించడంలో ఇస్లాం ముందుంటుందని తల్లి పాదాల కింద స్వర్గం ఉంటుందని దివ్య ఖురాన్ బోధిస్తోందన్నారు. చిన్నప్పటి నుంచి పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులను తప్పకుండా ముదిమిలో ఆదరించాలని ఇస్లాం ఆదేశించిందనీ, వృద్ధాశ్రమాలను ఇస్లాం వ్యతిరేకిస్తుందన్నారు. భర్త చనిపోయిన స్త్రీని ఆమె తల్లిదండ్రులు,లేక సోదరులు సాకాలి. మహిళకు కావాల్సిన ఆర్థిక భారాన్ని పూర్తిగ పురుషులపైనే షరియత్ పెట్టిందని షరీఫ్ పేర్కొన్నారు. ఈ రకంగా మహిళలకు పుట్టినప్పటి నుంచి చివరి వరకు ఇస్లాం మహిళలకు గౌరవనీయ స్థానం కల్పించిందన్నారు.

వాస్తవంగా చెప్పాలంటే ముస్లిం సామాజిక వర్గంలో లేనటువంటి ఈ పరిస్థితిని ఉన్నట్టుగా ఈనాటి మీడియా ఫోకస్ చేస్తోంది. ఇది చాలా దుష్టకరమైన పరిస్థితి. ప్రపంచంలోని అన్నింటి కంటే అత్యున్నతంగా దివ్య ఖురాన్‌ను నమ్ముతాం..మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను విశ్వసిస్తాం. ఒక మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు ఏ రకంగా జీవితాన్ని గడపాలో దివ్యఖురాన్ స్పష్టంగా చెప్పిందని ఎమ్మెల్సీ షరీఫ్ వెల్లడించారు.

ఇస్లాంను విశ్వసించే మీకు అల్లా మంత్రి పదవిని ఇస్తారని ఆశిస్తున్నాం... ఖుదాహాఫీస్

## ఆలోచనలు, అమలు స్వచ్ఛంగా ఉండాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఆలోచనలు,కార్యాచరణ స్వచ్ఛంగా ఉండాలని, వాటిని స్వచ్ఛంగా అమలు చేస్తేనే స్వచ్ఛాంధ్రప్రదేశ్/ స్వచ్ఛభారత్ సాకారం అవుతాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పారిశుధ్యం, అంటువ్యాధుల నియంత్రణపై ఉండవల్లిలోని తన నివాసం నుంచి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం, సకాలంలో వైద్య చికిత్స, ప్రజాచైతన్యం ద్వారానే వ్యాధులను పూర్తిస్థాయిలో నిర్మూలించగలమన్నారు. ఎన్ని గంటలు పనిచేశామన్నదికాదు, ఎంత సమర్థంగా పని చేశామన్నదే ముఖ్యమని స్పష్టం చేశారు. పడే కష్టానికి ఫలితం ఉండాలని ఆయన అన్నారు. పారిశుధ్యం మెరుగుపర్చడంలో స్థానిక సంస్థల అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. 2017 మార్చికల్లా రాష్ట్రంలో 3వేల పంచాయతీలు ఓడీఎఫ్ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కార్యాలయం ప్రత్యేక ముఖ్యకార్యదర్శి సతీష్‌చంద్ర, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ పంచాయితీరాజ్, కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఇళ్ల తొలగింపు తప్పదా...?

**రాజధాని, ప్రతినిధి- తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, మండల పరిధిలోని రాయపూడి-అబ్బరాజపాలెం గ్రామాల మధ్య కృష్ణానదీ కరకట్ట వద్దన నివాసం ఉంటున్న మత్స్యకారులకు కంటి మీద కునుకు కరవైంది. ప్రభుత్వం కరకట్టను అభివృద్ధి చేసేందుకు పలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రకాశం బ్యారేజీ సమీపం నుంచి వైకుంఠపురం వరకు సుమారు 21 కిలో మీటర్లు మేర కృష్ణా కరకట్టను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్లు ప్రచారం జరుగుతోంది. కరకట్టను 8 వరుసల రహదారిగా అభవృద్ధి చేసేందుకు కార్యచరణ చేపట్టనుండటంతో మత్స్యకారుల్లో ఆందోళన నెలకొంది.రాయపూడి- అబ్బరాజపాలెం మధ్య కరకట్టను ఆనుకుని సుమారు 200 మత్స్యకార కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.కృష్ణానదిలో చేపలను పట్టి అమ్ముకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. నాలుగేళ్ల క్రితం వరకు మత్స్యకారులు రాయపూడి లిఫ్ట్ఇరిగేషన్ భవనాల వద్ద పూరి గుడిసెలు నిర్మించుకొని బతుకు వెళ్లదీస్తూండేవారు. కృష్ణానదికి వరదలు వచ్చిన ప్రతిసారి నది వడ్డు కోతకు గురై గుడిసెలు నదిలో కలిసిపోతుండేవి.ప్రభుత్వం ఈ సందర్భంలో మత్స్యకారులను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తుండేది.ఈ నేపథ్యంలో మత్స్యకా రులు తమకు సురక్షిత ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కావాలని,ఇప్పటి వరకు ఓ వ్యక్తికి సంబందించిన పొలంలో గుడిసెలు వేసుకొని ఉంటున్నామని అధికా రులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవిస్తూ వచ్చారు.


రాయపూడి- అబ్బరాజపాలెం మధ్య ఉన్న మత్స్యకారుల ఇళ్లు ఇవే

దీంతో నాలుగేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన డొక్కా మాణిక్య వరప్రసాద్ చొరవతో రాయపూడి - అబ్బరాజపాలెం మధ్య కరకట్ట ప్రక్కనే మత్స్యకారులకు ఇళ్ల స్థలాలు దక్కాయి.దీంతో గృహ నిర్మాణ శాఖ పక్కా గృహాలను నిర్మించింది.ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం రాజధానిగా ప్రకటించడంతో మత్స్యకారుల ఇళ్లను తొలగిస్తారేమోనన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. కరకట్టకు సమీపంలోనే ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మిస్తే సముచితంగా ఉంటుందని లేదంటే తమ జీవనం ప్రమాదంలో పడుతుందని దిగాలుపడుతున్నారు.

## ఈవారం రాజధాని

- అమరావతిలో కాలచక్ర - ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- సచివాలయంకు హరితశోభ-కడియం, హైదరాబాద్, బెంగళూరు నుంచి మొక్కలు
- సచివాలయ ఉద్యోగులతో కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు, చంద్రబాబు సంభాషణ..విట్ యూనివర్సిటీ ప్రారంభం నాడు ఉద్యోగులతో మాటా మంతి
- మంగళగిరిలో బీజేపీ కార్యాలయం ఏర్పాటుకు యత్నాలు
- పక్కా సదుపాయాలతో రాజధాని రైతులకు స్థలాలు
- సమీకరణలో ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకుంటాం -సచివాలయంలో మంత్రి నారాయణ వెల్లడి
- రాజధాని ప్రాంతంలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'గడపగడపకూ వైఎస్ఆర్‌సీపీ'
- రాజధాని గ్రామాల్లో టీడీపీ నిర్వహిస్తున్న 'జనచైతన్య యాత్రలు'
- తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన మెగావైద్య శిబిరం
- రాజధాని ప్రాంతంలో ఖాళీస్థలాలపై పన్ను విధించాలని యోచిస్తోన్న ప్రభుత్వం
- రాజధానికి రూ. 3400 కోట్ల ఏడీబీ రుణం: సిఆర్‌డిఎ, ఏడిబి అధికారుల మధ్య చర్చలు
- భూమి ఎత్తు పెంచడం లేదు : గ్రామాలను ఖాళీచేయించడం లేదు - జాతీయ హరిత ట్రైబ్యునల్ కు తెలిపిన ప్రభుత్వం

## వక్ఫ్ బోర్డు భూములపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి : ఆర్డివో

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జీఎన్‌రావ్ :** అమలాపురం పట్టణ పరిసరాల్లో వక్ఫ్ బోర్డు భూములు 367 ఎకరాలు గుర్తించడం జరిగింది. ఇప్పటికే వీటి రిజిస్ట్రేషన్‌పై ఆంక్షలు విధించారు. అయితే ఈ భూముల్లో కట్టడాలు నిర్మించడంతో బాధితులు రోడ్డెక్కె పరిస్థితిఏర్పడింది. అమలాపురం దొమ్మేటివారి వీధి, వడ్డిగూడెం, మున్సిపల్ పార్కు పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 500 కుంటుంబాలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. పురపాలక సంఘ ప్రతిపక్ష నేత చెల్లుబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు మట్టపర్తి రజనీకుమారి, అడ్వకేట్ మురళీకృష్ణ, ప్రసాద్, బిఎస్ రాధమ్మ, శ్రీరామ్, సతీష్ తదితరుల ఆధ్వర్యంలో సర్వే నంబర్ 455 భూముల్లో నివాసం ఉంటున్న ప్రజలంతా సమావేశమై అమలాపురం ఆర్డివొకు తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రిజిష్టర్ సర్వేనంబర్ 700లో వంద సంవత్సరాలు పైబడి సొంత హక్కుగా అనుభవిస్తున్నామని ఆ సర్వే నంబరు భూమిని 27 ఎకరాల 95సెంట్లు భూమిని రెవెన్యూ రికార్డులో సబ్ డివిజన్ చేసి 455గా గుర్తించారని ఆ స్థలంలో తాము చాలా ఏళ్ల నుండి తాము నివసిస్తున్నామని ఆర్డివొకు వివరించారు. ఆ స్థలాల్లో ప్రస్తుతం గృహాలు, వాణిజ్య సముదాయాలు, ప్రార్థనా మందిరాలు నిర్మించుకున్నామని రిజిస్ట్రేషన్ ద్వారా ఎన్నో క్రయవిక్రయాలు జరిగాయని ఆ భూములను ఇప్పుడు వక్ఫ్‌బోర్డు భూములుగా గుర్తించి రిజిస్ట్రేషన్ నిలిపివేయడం వల్ల తాము పడుతున్న ఇబ్బందులు ఆర్డివోకు వివరించారు. ఈ ఆంక్షలు ఎత్తివేసి తమకు న్యాయం చేయాలని బాధితులు ఆర్డివోను కోరారు. ఈ సందర్భంగా ఆర్డివో గణేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుర్తించిన వక్ఫ్ భూముల్లో రిజిస్ట్రేషన్లు నిలిపివేశామని ప్రభుత్వం నుంచి తమకు తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకూ తాను ఏమిచేయలేనని ఆర్డివో బాధితులుకు తెలిపారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు విజయవాడలో డీటీపీ ఆపరేటర్లు, డిజైనర్లు కావలెను
94406 62699, 96768 44442

## అవిద్యను పారద్రోలతాం : హిదాయత్



ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్నికైన హిదాయత్‌ను "రాజధాని వార్తలు" వార్తా పత్రిక శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లింల అభ్యున్నతికి ఏ కార్యక్రమాలను రూపొందిస్తున్నారని అడిగింది. ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్నిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని హిదాయత్ తెలిపారు. పాలక వర్గంలో నియమితులవడానికి కృషిచేసిన ఎంపీ రాయపాటి సాంబశివరావు, ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని 40 లక్షల మంది మైనార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే మైనారిటీ కార్పోరేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. దీని ద్వారా ముస్లింల పేదరికాన్ని, అవిద్యను నిర్మూలించడానికి కృషి చేస్తామన్నారు. మైనార్టీ కార్పొరేషన్‌కు రూ. 710 కోట్లను ఇప్పటికే ముఖ్యమంత్రి విడుదల చేశారనీ, ప్రజలకు ఉపయోగపడే పథకాలను ఆయన దృష్టికి తీసుకువెళితే మరిన్ని నిధులను మంజూరు చేస్తామన్నారని హిదాయత్ తెలిపారు. దీంతో త్వరలో పాలక వర్గ సమావేశం ఏర్పాటు చేసి నూతన సంక్షేమ పథకాలను రూపొందించి వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలంతా మైనార్టీ కార్పోరేషన్ లోన్లు దరఖాస్తు చేయటానికి అర్హులనీ, అభ్యర్థులందరికీ పారదర్శకంగా లోన్లు ఇవ్వటానికి ప్రయత్నిస్తామన్నారు. నిరుద్యోగ ముస్లిం యువతకు నెల్లూరులో జాబ్‌మేళాను నిర్వహించబోతున్నామని, దీనిలో 15 కంటే ఎక్కువ కంపెనీలు 900 మంది నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తాయన్నారు.స్మార్ట్‌సర్వే తరువాత ప్రతీ పేదవానికి 10,000 వేల రూపాయల లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నారన్నారు. కామన్ సివిల్‌కోడ్‌పై మాట్లాడుతూ అవగాహన లేని వారు ముస్లిం షరియత్‌ను విమర్శిస్తున్నారని, ఈవిషయంలో షరియత్‌ను, ఖురాన్‌ను విశ్వసిస్తామని, కేంద్రం తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని హిదాయత్ విజ్ఞప్తి చేశారు.



# రాజధాని వార్తలు

కలం

## ప్రారంభోత్సవాలతో

# విద్యార్థులకు తిప్పలు

అధికారం ఆర్భాటం కలిపితే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనిపిస్తోంది. మొన్నటికిమొన్న ఏపీ పరిపాలనా కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాలలకు సెలవలు ఇచ్చి మరీ పిల్లలను ఆ కార్యక్రమంలో పాల్గొవాలని హుకుం జారీ చేశారు. ఎండలో వెళ్లిన పిల్లలు సాయంత్రం వర్షానికి తడిసి, కిలోమీటరు దూరంలోని బస్సులన్నీ బురదలో కూరుకుపోయి ఉంటే వాటిని తోసుకొని వచ్చారు. కొన్ని స్కూలు బస్సులకైతే డ్రైవర్లు పత్తాలేరు. నిజానికి పిల్లల్ని తల్లిదండ్రులంతా ఎంతో గారాబంగా చూస్తారు. కాస్త తడిస్తే జలుబువస్తుందని, బాగా తడిస్తే జ్వరాలొస్తాయని జాగ్రత్తలు తీసుకుంటారు. కాని అర్థాంతరంగా వారినంతా వదిలేసి ఎవరికి వారే ఇళ్లకు చేరుకోవాల్సి వచ్చింది. చాలా మంది పిల్లలు చీకటి పడింతర్వాత నడుచుకుంటూ వెళ్లారు. కేంద్రమంత్రుల ముందు ఘనంగా ఉండాలని ప్రారంభ కార్యక్రమాలకు పాఠశాలల పిల్లలను తీసుకెళ్లారనుకున్నా, ప్రతిసారీ ఇలా అయితే సిలబస్ పూర్తయ్యేదెలా అని స్కూలు యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. నవంబరు 3న విట్ విద్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఇదే పరిస్థితి తలెత్తింది. పిల్లలంతా స్కూలు సమయానికంటే ముందుగానే ఈ కార్యక్రమానికి హాజరై, ఎండలో ముఖ్యమంత్రి కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. కొత్త రాజధాని మాటేమిటోకాని మా పని అయిపోతోందని ఉద్యోగులంతా నిట్టూరుస్తున్నారు. ఏలూరులో జరిగిన బహిరంగ సభలో కుర్చీలు ఖాళీగా ఉండటంతో ఆగ్రహం చెందిన చంద్రబాబు నాయుడు పక్కనే ఉన్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను స్కూలు పిల్లలకు సెలవులెచ్చింది సభకు తరలించడానికి గాని ఇంటికి పంపడానికి కాదని మరోసారి ఇలా చేయవద్దని హెచ్చరించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్రమోడీ ఇలాంటి వ్యవహారమే జరిపితే ఒక పాఠశాల విద్యార్థి అయనకు లేఖరాస్తూ నా స్కూలు కంటే మీ ప్రచారం ముఖ్యమా అని సూటిగా ప్రశ్నించారు. ఏది ఏమైనా పాఠశాలల పిల్లలను ఇలా ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకామనడం ఏమాత్రం సహించరాని విషయం. డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీలు, పొదుపు సంఘాలు , కార్యకర్తలు ,ఇంకా ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇంకా తగ్గారనుకుంటే నాయకులు లారీలు ఏర్పాటు చేసి జనాలకు కూలీ ఇచ్చి, మధ్యాహ్ననికి పులిహోరా పొట్లాలు ఇచ్చి తెచ్చుకుంటారు. అయితే ఈ వ్యవహారం ఖర్చుతో కూడుకుంది కావడంతో పిల్లలను బలి చేస్తున్నారు.

ఈ కార్యక్రమాల్లో బాబు కేంద్రాన్ని ఎంతగా అర్థిస్తారో హాజరైన వారు చూస్తూనే ఉంటారు. ముఖ్యమంత్రి బీజేపీకి మిత్ర పక్షంగాఉన్నా గత రెండున్నరేళ్లుగా ఈ దయనీయ స్థితి తప్పడంలేదు. నిజానికి ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు కేంద్రాన్ని బతిమాలుకోవాలి. మిత్రపక్షం అధికారంలో రాష్ట్రం సులభంగా పనులు చేయించుకోవాలి. కాని చంద్రబాబు విషయంలో ఇది తలకిందులైంది. 'మరో ముందడుగు' అంటూ అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మళ్లీ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీతో శంకుస్థాపన చేయించారు. కేంద్రం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీకి (నిజానికి ఇది ప్రత్యేక సాయం మాత్రమే. కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ అని ప్రకటించలేదు) చట్టబద్ధత కల్పించాలని చంద్రబాబు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి గట్టిగా విజ్ఞప్తి చేశారు. నిధుల విడుదల ఆలస్యం కావడంవల్ల చెడ్డ పేరు వచ్చేలా ఉందని, ప్రతిపక్షాలు విమర్శించేందుకు అవకాశం ఇచ్చినట్లు అవుతోందని, ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించి నిధులు విడుదల చేస్తే అందరికీ మంచి పేరు వస్తుందని జైట్లీని కోరినా కేబినెట్ సమావేశంలోగాని లేదా ఆపై వచ్చే కేబినెట్ మీటింగ్‌లోగాని చట్టబద్ధతపై ఆలోచిస్తామని దాటవేశారు. అంటే దానర్థం లేనట్లే... ఏపీ విషయంలో కేంద్ర ఏమాత్రం సీరియస్‌గా లేని విషయం దీంతో అర్థమవుతోంది. రాష్ట్రాన్ని విడగొట్టడంలో కాంగ్రెసుతో కలిసి చురుగ్గా వ్యవహరించిన బీజేపీ విడిపోయాక 'చేద్దాం...చూద్దాం' అనే రీతిలో వ్యవహరిస్తోంది. చంద్రబాబు ప్రత్యేక హోదాకు తిలోదకాలిచ్చి విమర్శల పాలయ్యారు. ఇప్పుడు ప్రత్యేక ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించి నిధులు విడుదల చేయడంలో జాప్యం చేస్తుండటంతో ప్రతిపక్షాలు మరింతగా విజృంభిస్తాయని భయపడుతున్నారు. రాజధానిలేకుండా విడదీసిన రాష్ట్రానికి ఐదేళ్లలో రూ.2 కోట్లు సాయం అందిస్తామని కేంద్రం ప్రకటించింది. కాని అరుణ్‌జైట్లీ, వెంకయ్యనాయుడులు మాత్రం కేంద్రానికి ఏపీ అంటే ప్రత్యేక శ్రద్ధ, ఇష్టం లాంటి మాటలతో ఊదరగొడుతుంటారు. నిజానికి కేంద్రం ఆంధ్రప్రదేశ్‌పై మాత్రం అక్కసును వెళ్లగ్రక్కుతోంది. ప్రత్యేక హోదాకోసమో ఆర్థిక సాయానికి చట్టంబద్ధత కల్పించడం కోసమో కళాశాల, పాఠశాల విద్యార్థులను ర్యాలీలు చేపట్టినా అర్థం ఉంటుందికాని, ఏడాది పొడగునా నూతన నిర్మాణ ప్రారంభోత్సవాలకు రాష్ట్రప్రభుత్వం విధిగా బాలలను హాజరుపరచడం హర్షణీయం కాదు. దీనిపై విద్యావేత్తలంతా స్పందించాల్సిన అవసరం ఉంది.

## ఉండి హైస్కూల్‌ను సందర్శించిన ఏపీ ఓపెన్ స్కూల్స్ సొసైటీ కోఆర్డినేటర్!


**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ఉండి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను జిల్లా ఓపెన్ స్కూల్స్ సొసైటీ కోఆర్డినేటర్ టిటిఎఫ్ రూజ్‌వెల్ట్ సందర్శించారు. ఈసందర్భంగా రూజ్‌వెల్ట్ హైస్కూల్ స్టాఫ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్స్ సొసైటీ ద్వారా విద్యార్హత లేని వారిని పదవ తరగతి పరీక్షకు శిక్షణ ఇచ్చి ఉత్తీర్ణులను చేయడంలో పూర్తి సహకారం ఇవ్వాలని కోరారు. సమాజంలో స్కూలుకు వెళ్ల లేని వారికి ఈప్రత్యేక శక్షణ ఎంతో ఉపమోగపడుతుందన్నారు. ఈశిక్షకులకు ప్రతి వారంలో ఆదివారం మాత్రం ఉపాధ్యాయులు కోచింగ్ ఇస్తే సిలబస్ పూర్తి అవుతుందని, ఈసమాజ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములైతే వారు మంచి ఫలితాలను పొందగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్ ఉమాదేవి, ఉపాధ్యక్షులు జి చిట్టిబాబు, ఉపాధ్యాయులు సాయిరామ్, గోపాలరాజు, రామకృష్ణారావు, ఇందిర, సుబ్రమణ్యరాజు, వి బాబూరావు, స్కూలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గ్యాస్ కనెక్షన్ బ్యాంక్‌లో లింక్ అయ్యిందో లేదో ఇలా తెలుసుకోవచ్చు.

*99*99# ఏ మొబైల్ ఫోన్ నుంచి డైల్ చేస్తే మీ అధార్ కార్డు 12 నెంబర్ ను అడుగుతుంది. తరువాత send నొక్కితే మీ సబ్సిడి ఏ బ్యాంక్‌లో జమఅవుతుందో, లేదో తెలుస్తుంది.

# మైసూరు బెబ్బులి టీపు సుల్తాన్



మైసూరు బెబ్బులిగా ప్రసిద్ది గాంచిన టీపు సుల్తాన్ మతసామరస్యం పాటిస్తూ ఇతర మతాలను, మతా చారాలను గౌరవించేవాడు. ఫ్రెంచ్ వారి కోరికపై మైసూరులో మొట్టమొదటి చర్చి నిర్మించాడు. అతడికి భాషపై మంచి పట్టు ఉండేది. టిప్పు మంచికవి కూడా. బ్రిటీష్‌వాళ్లకు లంగిపోకుండా ఎదురు నిలిచి పోరాడిన ఏకైక భారతీయ రాజు టీపు సుల్తాన్. 1750 నవంబర్ 20న శ్రీరంగపట్నంలో హైదర్ అలీ అతని రెండవ భార్య ఫాతిమ లేక ఫఖ్రున్నీసాల ప్రథమ సంతానంగా జన్మించారు. ఇది బెంగళూరుకు 45 మైళ్ళ దూరంలో వుంది. అతని తండ్రి హైదర్ అలీ మైసూరును పరిపాలించెడివాడు 1782 లో జరిగిన రెండవ మైసూరు యుద్ధంలో తండ్రికి కుడిభుజంగా ఉండి బ్రిటీషువారినీ ఓడించాడు. తన పదహారవ యేట జరిగిన యుద్ధాలలో ఆశ్వికదళానికి సారథ్యం వహించాడు. 1775 - 1779 మధ్య జరిగిన మొదటి ఆంగ్లో-మరాఠా యుద్ధంలో తన వీరత్వాన్ని ప్రదర్శించాడు. 1792, లో ఇంగ్లీషు వారిపై రాకెట్లను లోహపు కవచాలు గల రాకెట్లను (తగ్రఖ్) టీపు సుల్తాన్ తన సైనికాదళంలో విజయవంతంగా ఉపయోగించాడు. అందుకే అమెరికాలోని ప్రతిష్టాత్మక అంరిక్షకేంద్రం నాసాలో ఆయన విగ్రహాన్ని నెలకొల్పారు. 1799 వరకు టీపు సుల్తాన్ మైసూరు సంస్థానమునకు ప్రభువుగా కొనసాగాడు. ఈ మైసూరు రాజ్యానికి సల్తనత్- ఎ -ఖుదాదాద్ అని పేరు. బ్రిటీషువారిపై చేసిన ఈ యుద్ధానికి స్థానిక చక్రవర్తులెవరూ ఆయనకు సహకరించలేదు సరికదా టిప్పు సుల్తాన్‌కు వ్యతిరేకంగా బ్రిటీషువారికి సైనిక సహకారాన్ని అందించారు. వాయువ్యం నుంచి మరాఠాలు ,ఈశాన్యంవైపు నుంచి నైజాం నవాబులు ఆయనపై దాడికి సైన్యాన్ని పంపడంతో లార్డ్ కార్న్‌వాలిస్ నేత అత్వంలోని బ్రిటీష్ సైన్యం విజయవంతంగా శ్రీరంగపట్నాన్ని స్వాధీనం చేసుకుంది, దీంతో టిప్పు సుల్తాన్ పరాజయం పాలైయ్యారు. మే 4, 1799న శ్రీరంగపట్నను రక్షింపబోయి బ్రిటిష్ చేతిలో మరణించాడు.

టీపు సుల్తాన్ ట్రావన్‌కోర్‌కు చెందిన నాయర్లతో యుద్ధములో తన ఖడ్గం పోగొట్టుకొని ఓడిపోయాడు. ట్రావన్‌కోర్ రాజు దానిని ఆర్కాట్ నవాబుకు బహూకరించాడు. అటునుండి అది లండన్ చేరింది. 2004లో జరిగిన వేలంలో భారతీయ వ్యాపారవేత్త అయిన విజయ్ మాల్య దానిని దాదాపు 200 సంవత్సరాల తరువాత వేలంలో కొని భారతదేశానికి తీసుకువచ్చాడు. టీపు సుల్తాన్ స్వర్ణమయ సింహాసనం మధ్యలో ఓ వజ్రం పొదిగి ఉంటుంది. ఈస్టిండియా కంపెనీ 1799 లో మైసూరును హస్తగతం చేసుకున్న తర్వాత టీపుసుల్తాన్ సింహాసనాన్ని ముక్కలు చేసి పంచుకోవడం జరిగింది.

# విద్యా దార్శనికుడు మౌలానా





మౌలానా అబుల్ కలాం అజాద్ నవంబరు 11, 1888లో సౌదీ అరేబియాలోని మక్కాలో అలియాబేగం, మహ్మద్ ఖైరుద్దీన్‌లకు జన్మించారు. మౌలానా స్వాతంత్ర్య సమరయోధుడు, నాయకుడు, రచయిత కూడా.మౌలానా అంటే మాస్టర్ అని అర్థం. మహ్మద్ ఖైరుద్దీన్ కోల్‌కతా వాసి కాగా,తల్లి సౌదీలోని మక్కావాసి. ప్రథమ స్వాతంత్ర్య పోరాటం తర్వాత మహ్మద్ మక్కాలో నివాసమున్నారు. మౌలానా అసలు పేరు అబుల్ కలాం కాగా ఆజాద్ ఆయన కలం పేరు. స్వాతంత్ర్య సంగ్రామం ఉధృతంగా జరుగుతున్న రోజుల్లో 1890లో ఆయన మళ్లీ కోల్‌కతా చేరుకున్నారు. ఉర్దు, హిందీ,పర్షియన్, బెంగాలీ, అరబిక్, ఆంగ్ల భాషల్లో మౌలానాకు మంచి పట్టుంది. అనేక రచనలు చేశారు. షరియత్, గణితం,ఫిలాసఫీ, ప్రపంచ చరిత్రల్లో ఆయనకుమంచి పట్టుంది. 12 ఏళ్ల నుంచే ఆయన డిబేట్‌లలో పాల్గొనే వారు. కవితా జర్నల్ నైరంగ్ -ఇ-ఆలం అల్ మిస్‌బా అనే వారపత్రికను కూడా ఆయన ప్రచురించారు.

ఆయన ఆధ్వర్యంలో ఉర్దూ వార్తా వారపత్రిక అల్ -హిలాల్ నడిపారు. మహాత్మా గాంధీ మార్గదర్శకత్వంలో సహాయ నిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 ఏళ్లు కారాగార వాస శిక్ష అనుభవించారు. 1919లో బ్రిటీషువారు ప్రవేశపెట్టిన రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా,అదే ఏడాది జరిగిన నరమేథం జలియన్ వాలాబాగ్ ఉందతాలకు వ్యతిరేకంగా ఆందోళన జరిపారు. ఆలిండియా ముస్లిం లీగ్ వేర్పాటు వాదం ఆయనకు నచ్చేది కాదు. హిందూ- ముస్లిం భాయి భాయ్ అని తెలిపే ఆల్ఇండియాఖిలాఫత్ కమిటీకి ఆయన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1938 ఆజాద్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

స్వాతంత్ర్యం తరువాత పాక్ విడిపోయిన సందర్భంలో కూడా ఆయన భారత్‌లోనే ఉండటానికి ఇష్టపడ్డారు. 1952,57ల్లో ఆయన పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. డిల్లీలో జరిగిన యునెస్కో స్వారత్రిక సభకు ఆయన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1957లో ఆయన ఇండియా విన్స్ ఫ్రీడంను ప్రచురించాలి. 14 ఏళ్ల వరకు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని ఆయన కోరారు. యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఇన్ బెంగళూరు, ఐఐటీలు ఆయన ఆధ్వర్యంలోనే వెలిశాయి. వీటి ద్వారా ఆయన ఉజ్వలమైన భారతావనికి పునాదులు వేశారు.

మౌలనాను గాంధీజీ భారతదేశ ప్లేటో (తత్వవేత్త) అని, నెహ్రూ ఇతడిని మౌలానా మీర్ ఎ కారవాన్ అని పిలుచుకునేవారు. ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం 1992లో ఆయనకు భారతరత్న ప్రదానం చేసింది. మౌలానా జన్మదినం నవంబరు 11న జాతీయ విద్యాదినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది.

# బెజవాడ కేంద్రంగా విస్తరించిన ఆధ్యాత్మిక సంస్కృతి

ఒకనాటి బెజవాడ వైభవం నాటి సింధూనాగరికతకు సమాంతరం. తెలుగువారిగా ప్రసిద్ధి చెంది ఆంధ్రులుగా జీవించిన యక్షులు, నాగులు, గరుడలు ఇక్కడివారే. యక్షులకు బెజవాడ రాజధానిగా ఉండేది. నాగులకు జిల్లాలోని మోపిదేవి రాజధాని అయితే గరుడలకు గృద్రవాడ (గుడివాడ) రాజధాని ఉండేది. శాతవానులు ధాన్యకటకం (ఇప్పటి అమరావతి)ని రాజధానిగా పాలించారని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. కృష్ణాజిల్లాఓ ఉన్న ఘంటశాలలో బౌద్ధుని అవశేషాలు ఇప్పటికీ అనేకం మ్యూజియంలో కూడా ఏర్పాటు చేశారు.


బెజవాడ కేంద్రంగా విస్తరించిన బౌద్ధ క్షేత్రాలతోపాటు బెజవాడ నుంచే వ్యాపార కేంద్రాలు విస్తరించాయి. విజయవాడ బౌద్ధంతోపాటు ఘంటశాల ప్రాంతం ప్రముఖ వ్యాపార కేంద్రాలుగా భాసిల్లాయి. ఆ నేలంతా బుద్ధుడు నడచిన పవిత్రభూమి, బౌద్ధ కాలంలో రెండు సిద్ధాంతాలు వ్యాప్తి చెందాయి. వాటిలో ఒకటి పూర్వ శిల, రెండోది అపర శిల. పూర్వ శౌలికులు మొగల్రాజపురం కేంద్రంగా చేసుకుంటే, అపరశైలికులు ఇంద్రకీలాద్రిని రాజధానిగా చేసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా తమ సిద్ధాంతాలు ప్రచారం చేసుకున్నారని చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. చైనా యాత్రికుడు పాహియాన్ నెల రోజులు చేసిన అధ్యయనం అనంతరం అతని రాతలనుబట్టి పూర్వశి సిద్ధాంతం వ్యాప్తి మొగల్రాజపురం నుంచే జరిగిందని తెలుస్తోంది. బౌద్ధ క్షేత్రాలు వెలసిన ప్రాంతాల్లోనే వ్యాపారాభివృద్ధి జరిగిందనేని చారిత్రకాధారాలను బట్టి వెల్లడవుతోంది. బెజవాడ నుంచి ఒరిస్సా, ఛత్తీగడ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడులను కలుపుతూ చూస్తే మొత్తం 55 బౌద్ధ క్షేత్రాలు చరిత్రలో కనిపిస్తాయి.వాటన్నింటికీ బెజవాడ కేంద్రంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. అయితే బౌద్ధ క్షేత్రాలు వెలసిన 55 ప్రాంతాల్లో వ్యాపార కేంద్రాలు కూడా ఉన్నాయి. విజయవాడ కేంద్రంగా వర్తక, వాణిజ్య రహదారులు వెలిశాయి. ఈరకంగా చూస్తే తెలుగుజాతి మొత్తానికి వర్తక, వాణిజ్యకేంద్రంగా కూడా నిలయాలని చెప్పవచ్చు. రాముడికి విశ్వామిత్రుడు ఆయుధాలు ఇచ్చింది. దండకారణ్యం కాగా, అది గోదావరి తయారుచేసిన విల్లంబులు, బరువైన ఆయుధాలు లభ్యమయ్యేవి. ఉత్తరాదివారు యజ్ఞ, యాగాదులకు రాగిపరికరాలు ఉపయోగిస్తే దక్షిణ భారతదేశానికి చెందిన అస్తికల భరణి గుడివాడ బౌద్ధ క్షేత్రం వద్ద తవ్వకాల్లో బయల్పడింది. ఇదొక్కటే కాదు, ఇక్కడ లభించిన పురాలన ఆధారాలన్నీ అండన్ మ్యూజియంలో భద్రపరచారు. హుయాన్‌త్సాంగ్ తాను సేకరించిన దాన్నిబట్టి విద్యాధరపురంలో బౌద్ధస్థూపాలు వున్నాయని చెబితే దాన్ని చరిత్రకారుడు జావెద్ ఉబ్రేల్ కూడా స్పష్టం చేశారు. కృష్ణాతీరం ప్రాంతంలో బౌద్ధులు, జైనక్షేత్రాలు విస్తారంగా వుండేవి. వాటికి సంబంధించిన శాసనాలు, ఆధారాలు ఇంద్రకీలాద్రిపై భద్రపరచినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. బౌద్ధ జైనులకు సంబంధించిన ప్రాచీన ఆధారాలు గన్నవరం, బుద్ధవరం, కొత్తూరు తాడేపల్లి, మైలవరం, గుడివాడ, ఘంటశాలలో వున్నట్లు చెబుతారు. బుద్ధుడు ఇక్కడ కాలచక్రం నిర్వహించారని, అందుకే ఇటీవల అమరావతిలో కాలచక్రం నిర్వహించినట్లు చెబుతున్నారు. రెండు వేల సంవత్సరాల ప్రాచీన చరిత్రలో రాజరికం, ఆధ్యాత్మికం, వర్తక, వాణిజ్యంలో విజయవాడ కేంద్రం ప్రశంసనీయమైనదని స్పష్టమవుతోంది.

- అమరావతి నేడు-నాడు-రేపు
అనే పుస్తకం నుంచి దాసరి ఆళ్వారస్వామి



ఎన్.ఎల్.సి అహ్మద్ షరీఫ్‌కి వినతి పత్రం అందచేస్తున్న హిదాయత్ న్యాయవాది/అడ్వకేట్ మొహినుద్దీన్, ఆదం, ఇషాక్ మటన్ బాబు

# పచ్చ చొక్కాలకే ప్రభుత్వ పథకాలు



గిడుగు రుద్రరాజు

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్‌రావ్ :** ప్రభుత్వ పథకాలన్నింటిని పచ్చ చొక్కాలు ధరించిన వారికే పరిమితం చేసి నిరుపేదలను విస్మరించిన తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలను ప్రజలు నిలదీయాలని ఏపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సి గిడుగు రుద్రరాజు అన్నారు. ఎన్నికల వాగ్ధానాలను విస్మరించి పాలన సాగిస్తుందని, ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయి అదోగతి పాలవుతున్న టిడిపి జనచైతన్య యాత్రల పేరిట గ్రామాలకు వస్తున్న నేతలను నిలదీయాలని అన్నారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో 600 వాగ్ధానాలను ప్రజలకు ఇచ్చిందని, ఇప్పటివరకూ ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. గృహనిర్మాణం నుంచి ప్రతి చిన్న సంక్షేమం వరకూ పచ్చ చొక్కాలు వేసుకున్న వారికే లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్లిందని, ఆ నినాదంపై వైసిపి నేత జగన్, జనసేన నేత పవన్, కమ్యూనిస్టులు, ఇతర రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నాయని అన్నారు. ఈ నెల 19వ తేదిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ శత జయంతి జరగనుందని దీన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా శత జయంతి ఉత్సవాల నిర్వహణకు పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం పేరిట తమకు అనుకూలమైన వారికి భూములు కేటాయింపు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి ఏజెవిబి.మహేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు కల్వకొలను తాతాజీ, తిక్కా వెంకటప్రసాద్, ఏడిద శ్రీను, మెహబూబ్ షకీలా, కొత్తూరి శ్రీను, షహన్‌షా, విప్పర్తి మాధవరావు, అడపా వీరనూకమాచరావు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ చిక్కాల జన్మదిన వేడుకలు



**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్‌రావ్ :** అమలాపురం పురపాలక సంఘ చైర్మన్ చిక్కాల వినాయకరావు(గణేష్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేశారు. చైర్మన్ తన సొంత ఖర్చులతో సమకూర్చిన వస్త్రాలను మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఆర్ఐ అమర్‌నాథ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు కె.సత్తిబాబు, మాజీ కౌన్సిలర్లు బోనం అప్పారావు, భాస్కర్ల రామకృష్ణ, పట్టణ టిడిపి నేత తిక్కిరెడ్డి నేతాజీ, అల్లాడ శరత్, వలవల శివరావు, గంపల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

ఉండి ఎమ్మెల్యే శివరామరాజు.

**తాళం హనుమంతరావు, ఉండి(రా,వా) :** నియోజకవర్గ కేంద్రం ఉండిలో అత్తినీటి చెరువు వద్ద రూ26లక్షల పంచాయితీ నిధులతో తలపెట్టిన ఫిల్టర్‌బెడ్, సంపు నిర్మాణ పనులకు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అడిగిన వారందరికీ ట్యాప్ కనెక్షన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శివారు ప్రాంతాల్లో సైతం వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఓహెచ్ఆర్‌లు, పైప్‌లైన్లు, అవసరాలకు అనుగుణంగా ఫిల్టర్‌బెడ్, సంప్‌ల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రెండు పూటలా నీళ్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నానన్నారు. కృష్ణమ్మచేరువు కాంఫౌండు వాల్‌కు రూ40లక్షల గ్రాంటు ఇచ్చానన్నారు. సంపులు, ఫిల్టర్‌బెడ్‌లకు రూ10లక్షలు, 1వ వార్డులో పైప్‌లైన్ కోసం రూ10లక్షల గ్రాంటు కేటాయించామని చెప్పారు. ఉండి భవిష్యత్తు నీటి అవసరాల కోసం రూ1.25లక్షల గ్రాంటు కోసం ప్రతిపిదనలు పంపానన్నారు. ఎస్సీ ఏరియాలు గోరింతోట, నక్కరాజు గుంటలకు పైప్‌లైన్ కోసం రూ5లక్షల గ్రాంటు ఇచ్చామని తెలిపారు. అనంతరం సర్పంచ్ విజయకృష్ణరాజు, మోపిదేవి నాగ శ్రీనివాస్, కాగిత బుజ్జి, కోండ్రోతు రాము, నిచ్చెనకొలను వీర్రాజులు మాట్లాడుతూ గ్రామస్తులకు స్వచ్ఛమైన నీటిని సమృద్ధిగా అందించేందుకు ఉండి ఎమ్మెల్యే శివ ఇస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచు చాంబరు అద్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి తులసి, ఎంపిడివో వి రెడ్డియ్య, కార్యదర్శి పార్వతి, వైస్ఎంపిపి మంతెన కృష్ణకుమారిసాయిరాజు, సాంభరాజు, కునుకు శ్రీనివాస్, కాగిత మహంకాళి, బుజ్జి, కట్టా గంగాధరరావు, ఆదూరి రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ

**హనుమాన్ జంక్షన్ రాజధానివార్తలు (కె.రమేష్‌బాబు ) :** టీడీపీ కార్యాలయంలో సభ్యత్వం కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది.బాపులపాడు గ్రామంలో 16వేలు కార్డులు నమోదు కాగా మొదటి రోజు 70 కార్డులు పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి ప్రెసిడెంట్ కొల్లి వెంకట్రావ్,మండల టిడిపి ప్రెసిడెంట్ చెన్నుబోయిన శివయ్య,దయాల రాజేశ్వరరావు,కొల్లి శ్రీను,నాని తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎమ్మెల్యే

ఉండి ఎమ్మెల్యే శివరామరాజు.

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ఉండి నియోజకవర్గంలో రెండో విడత మొక్కల పంపిణీ వచ్చే వారంలో చేబడతామని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి ఎంకట శివరామరాజు వెల్లడించారు. ఉండి కృషీ విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో నర్సరీలను ఎమ్మెల్యే శివ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ, కర్వేపాకు పెరటి మొక్కలతో పాటు అరటి, బొప్పాయి వంటి పళ్ల మొక్కలను ప్రతి ఇంటికీ కోఆర్డినేటర్లు అందజేస్తారని తెలిపారు. ఈసీజన్‌లోనే ప్రణాళికాబద్ధంగా కాలువ గట్ల అంచుల వెంబడి నర్సరీలో పెంచిన ఔషద మొక్కలను పెంచుతామన్నారు. ఈకార్యక్రమంలో ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపలి గోపాల కృష్ణరాజు, కరిమెరక శ్రీనివాసరావు, తాళ్లూరి విజయరత్నం, గిడుతూరి శ్యామ్, ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాధం, కలిసిపూడి సర్పంచ్ మంతెన రామసీతచంటిరాజు, దూసనపూడి రాంబాబు పాల్గొన్నారు.

# చేతలతోనే స్ఫూర్తి

## మాల్విక అయ్యర్

శారీరక అంగవైకల్యంతో కుంగిపోతున్న యువతకు మాల్విక అయ్యర్ స్ఫూర్తిగా నిలిచారు. ప్రమాదంలో చేతులు పోగొట్టుకున్న ఆమె ఇప్పుడు ఎందరికో స్ఫూర్తిగా నిలిచి వితంలో అసలైన విజేతగా నిలిచారు. కథలోకి వద్దాం...

రాజస్థాన్‌లోని బికనీర్‌లో పుట్టిన ఈ అమ్మాయి యువలోకంలో ఇప్పుడొక సంచలనం. శరీరమే సమస్తం అనుకునేవారికి ఏ చిన్న అంగవైకల్యం తలెత్తినా తట్టుకోలేం. కానీ, హృదయంతో మమేకమై జీవించేవారికి అదో సమస్యేకాదు. పదేళ్లప్రాయంలో హఠాత్తుగా వచ్చిపడిన అంగవైకల్యాన్ని చూసిన కొందరు అప్పట్లో మాల్విక అయ్యర్ జీవితం ఇక ఎందుకూ కొరగాకుండా పోయినట్లే అనుకుని ఉంటారు.కానీ అలాంటి ఎందరినో జంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తూ ఆమె తనజీవితాన్ని సాగిస్తోంది. ఏదో తననుతాను ఓదార్చుకుంటూ తనబతుకేదో బతుకుతూ తనలో తానుఉండిపోవడంకాదు..దేశ,విదేశాల్లో స్ఫూర్తికారక ప్రసంగాలు చేస్తూ ఎంతో మంది విలాంగుల హృదయాల్లో జీవచైతన్యాన్ని నింపుతోంది.

రాజస్థాన్‌లోని తన స్వగ్రామమైన బికనూర్‌లో అందరు పసిపిల్లల్లాగే హాయిగా ఉన్న మాల్విక్ ఒక రోజు తన ఇంటి సమీపంలో జరిగిన హ్యాండ్ గ్రెనేడ్ బాంబ్ బ్లాస్ట్‌లో రెండు చేతులూ పోగొట్టుకుంది. ఆమె కాళ్లు కూడా ముక్కచెక్కలయ్యాయి. అయితే పలుసర్జరీల ద్వారా డాక్టర్లు ఎలాగోలా ఆమె కాళ్లను కాపాడగలిగారు.కానీ, రెండుచేతులూ శాశ్వతంగా దూరమయ్యాయి. ఈ సంఘటన జరిగి ఇప్పటికి 14ఏళ్లు కావస్తోంది. మాల్వికకు ఇప్పుడు 27ఏళు ,. తాను కాలేజీకి వెళ్లేరోజుల్లో ఎవరుఎదురైనా చేతుల గురించే అడిగేవారు. దానితో కృత్రిమ ప్రొస్థటిక్ హ్యాండ్స్ ధరించింది. ఫుల్ స్లీవ్ జాకెట్ వేసుకుని తనవి కృత్రిమ చేతులు అనే విషయం కూడా ఎవరికీ తెలియదు.





### మోటివేషన్ స్పీకర్

చాలాకాలం వరకు ఒక గుహలో ఉన్నట్లు జీవితాన్న గడిపేసిన మాల్విక..ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో పీజీ చేస్తున్న సమయంలో మోడల్‌గా మారింది. ఒక దశలో ఇనిషియేటివ్ బై ఎబిలిటీ పౌండేషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ వారు సంయుక్తంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో వికలాంగుల విభాగానికి సంబంధించిన ఒక ర్యాంప్‌వాక్ కూడా మాల్విక చేసింది. అలా మొదలైన మాల్విక ఇప్పుడు దేశవిదేశాల్లోని ప్రధాన మోటివేషనల్ స్పీకర్లలో ఒకరుగా ఎదిగారు. మరొకరి సహకారంతో రాసే బోర్డ్ ఎగ్జామ్‌లో ఆమె రాష్ట్రంలోని ఫస్ట్‌ర్యాంక్ సాధించింది. ఈ విషయం తెలిసిన అప్పటి రాష్ట్రపతి కలామ్ ఆమెను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించి చాలాసేపు ముచ్చటించారు.

### ఆకట్టుకున్న తొలిప్రసంగం

సోషల్ వర్క్‌లో పీజీ చేస్తున్న సమయంలో వికలాంగులైన యువతీ యువకులకోసం మాల్విక ఏదోఒకటి చేయాలన్న సంకల్పం ఆమెలో బలంగా ఏర్పడింది. జీవిత అనుభవాలను నింపి ఉనన్యాసాలతో వారిలో స్ఫూర్తి నింపాలనుకుంది. ఆ క్రమంలో ఆమె చెన్నైలో టీఈడీ యూత్‌లో చేసిన తొలి ప్రసంగం ఎంతో మంది యువతీ యువకుల్ని ముగ్ధుల్ని చేసింది. వారిలో జీవితకాలపు స్ఫూర్తి నింపింది. ఆరోజు చేసిన ప్రసంగంతో నా జీవితమే మారిపోయింది." అని మాల్విక తరచూ చెబుతూ ఉంటుంది. యాక్సిడెంట్ సర్వైవర్‌గా మొదలైన మాల్విక ఆ తర్వాత యాక్టివిస్ట్‌గా మారడం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

ఈ మద్యే నార్వే,ఇండోనేషియా దేశాల్లో కూడా ఆమె స్ఫూర్తి ప్రసంగాలు చేసారు. చెన్నైలోని వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు చెందిన గ్లోబల్ షేపర్స్ మక్యూనిటీ వారు 2014లో మాల్వికను గ్లోబల్ షేపర్‌గా ఎంపికచేసారు. ఈ కమ్యూనిటీ డిప్యూటీ హెడ్ విజయ్ రఘు మాల్విక గురించి చెబుతూ" నా జీవితమే నా సందేశం అన్నారు. గాంధీ,మాల్విక కూడా అనే పంథాలో తన జీవితాన్ని సాగిస్తోంది"అన్నారు.

### న్యూయార్క్‌టైమ్స్ అవార్డు...

వికలాంగుల జీవితాలకోసం ఆమె సాగిస్తున్న సారథ్యానికి న్యూయార్క్‌టైమ్స్ వారు ఇటీవల ఎమర్జింగ్ లీడర్ అవార్డును ప్రకటించారు. వికలాంగుల జీవితాల్లో సాదకబాధకాల మీద ఇటీవలే ఆమె పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారు. ఆమె 5నిమిషాలకు మించి నడవకపోయినా, రెండు నెలలుగా అమెరికాలోని మెంటార్‌షిప్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వికలాంగుల స్ఫూర్తికోసం మెటివేషనల్ స్పీకర్‌గా కొనసాగుతుంటానన్నారు మాల్విక. దేశ విదేశాల్లో స్ఫూర్తి పతాకాన్ని ఎగురవేస్తూనే లక్షలాదిమంది వికలాంగుల్లో చైతన్యాన్ని నింపుతూనే ఉంది మాల్విక.

---

# మన కోసం

## జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మి | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

## రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

## సెలూన్ షాప్

| | | | |
|---|---|---|---|
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

## రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానీస్ | విజయవాడ | ------- | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మీ,గణపతి | 9948462515 |
| అతిథి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |
| శ్రీ దుర్గావిలాస్ | మల్కాపురం | కె.వి.రాజు | 94908 50243 |
| అయ్యప్పభోజనం | వెలగపూడి | | 99084 57372 |

## జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

## షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 94403 07123 |

## ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

## ఎలక్ట్రికల్ వర్క్

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

---

## వక్ఫ్ ఆస్తుల వివరాలపై కదిలిన రెవెన్యూ యంత్రాంగం

**రాజధాని ప్రతినిధి-ఇబ్రహీంపట్నం :** వక్ఫ్ భూములపై జాగీర్దారుల పెత్తనం అనే శీర్షికతో ప్రచురితమైన కథనం స్థానికంగా చర్చనీయంశం అయింది. దీనిపై స్థానిక తహశీల్దారు ఇంతయాజ్ పాషా ఆరా తీసారు. వక్ఫ్ ఆస్తుల వివరాలకు సంబంధించిన సర్వే నంబర్లను వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. అక్రమాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా సంబందిత అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. త్వరలో వక్ఫ్ బోర్డు అధికారులతో కలిసి మజులుమ్‌షా పకీర్ తఖియాతో పాటు స్థానికంగా ఉన్న పంజాలను పరిశీలించబోతున్నట్లు సమాచారం. దీంతో కొండపల్లిలోని జాగీర్దారులలో (సంపన్న వర్గాల ముస్లింలు) కలవరం మొదలైంది. జాగీర్దారుల పెత్తనంతో స్థానిక ముజావర్లు (పేద ముస్లింలు) ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

## 'అమరావతి' నిర్మాణంలో కోట్ల కుంభకోణం :బుగ్గన



**హైదరాబాద్ :** విదేశీ కంపెనీలకు ప్రత్యేకించి సింగపూర్ సంస్థలకు పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని దారాదత్తం చేయడంతో పాటు భూములను అప్పన్నంగా చంద్రబాబు సర్కార్ అప్పగిస్తోందని వైసీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. కనిపించిన భూములన్నింటినీ స్వాధీనం చేసుకుంటూ ఆఖరుకు కనకదుర్గమ్మ భూములను సైతం వదలడం లేదన్నారు. స్విస్ ఛాలెంజ్ విధానాన్ని హైకోర్టు తప్పుపట్టినందున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇక ఎంతమాత్రం అధికారంలో కొనసాగడానికి వీలులేదని, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండు చేశారు. అమరావతి నిర్మాణం పేరుతో వేలాది కోట్లు కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పార్టీ కేంద్ర కర్యాలయం లోటస్‌పాండ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓ వైపు తెలంగాణలో అక్కడి ముఖ్యమంత్రి సచివాలయ నిర్మాణానికి కేవలం రూ. 350 కోట్లు ఖర్చు చేస్తుంటే చంద్రబాబునాయుడు రూ.2 వేల ఖర్చు చేయడం శోచనీయమన్నారు. ప్రతి దానికీ సింగపూర్ జపం చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. విదేశీ కంపెనీలకు వేల కోట్లు ఎందుకు కట్టబెడుతున్నారంటూ నిలదీశారు. స్విస్ ఛాలెంజ్ విధానం ఒక పెద్ద మోసమనీ, ఈ విధానంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సింగపూర్ కంపెనీలకు రూ.15 వేల కోట్ల విలువైన భూములను దారాదత్తం చేయాలన్నదే చంద్రబాబు వ్యూహమంటూ బుగ్గన ధ్వజమెత్తారు.

## శబరిమలైకు ప్రత్యేక అద్దె బస్సులు

**రాజధాని ప్రతినిధి-గుంటూరు :** శబరిమలైకు వెళ్ళే అయ్యన్న భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక అద్దె బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానం శ్రీహరి కలిగిన డ్రైవర్లకు ఏర్పాటు చేయడంతో పాటు బస్సులో ఆడియో, వీడియోతో పాటు సామాన్లు భద్రపరచుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు తెలిపారు. గంటూరు నుంచి శబరిమలైకు వివిధ రూట్లలో 6,8,12 రోజుల టూర్ ప్యాకేజీలు విడుదల చేసినట్లు చెప్పారు.

**6 రోజుల ప్యాకేజీల వివరాలు :** కాణిపాకం, భవాని, గురువాయూరు, ఏరుమేళి, శబరిమలై, కుర్తాళమ్, టంకాసి, మధురై, శ్రీరంగం,

**8 రోజుల రూట్ ప్యాకేజీ వివరాలు :** గుంటూరు నుంచి శ్రీశైలం, మహానంది, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, భవాని, పళని, గురువాయూరు, ఏరుమేళి, శబరిమలై, త్రివేంద్రం, కన్యాకుమారి, తిరుచందూర్, మధురై, రామేశ్వరం, శ్రీరంగం, అరుణాచలం, కంచి, తిరుత్తణి, తిరుపతి, కాళహస్తి, వెంకన్నస్వామి.

**12 రోజుల రూట్ ప్యాకేజ్ వివరాలు :** కేవలం 12 రోజులలో అన్ని క్షేత్రాలు దర్శించుకోవడానికి కర్ణాటక టూరుకు ట్యాక్స్ మినహాయింపు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గుంటూరు నుంచి మహానంది, మంత్రాలయం, హంపి, టిపి డ్యాం, గోకర్ణం, మురదేశ్వరం, మూగాంబిక, శృంగేరి, ఉడిపిధర్మస్థలి, బేలూరు, హలిబేడు, శ్రావణ్‌బెలగోల, మైసూరు, గురువాయూరు, ఏరుమేళి, శబరిమలై, త్రివేంద్రం, కన్యాకుమారి, తిరుచ్చందూరు, రామేశ్వరం, శ్రీరంగం, జూబుకేశ్వరం, అరుణాచలం , కంచి, తిరుత్తణి, కాళహస్తి, వెంకన్నస్వామి.

ఎంచుకున్న బస్సును బట్టి కిలోమీటర్‌కు తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్‌లగ్జరీలకు చార్జీ చేయడం జరుగుతుందని చెప్పారు. బస్సులో ఉన్న సీట్ల సామర్థ్యానికి అదనంగా ఇద్దరు మణికంఠులను, ఇద్దరు వంట మనుషులను ఒక సహాయకుడిని ఉచితంగా తీసుకుని వెళ్ళడానికి ఆర్టీసీ అనుమతి ఇస్తుందని తెలిపారు.

# మైనార్టీలను నిర్లక్ష్యం చేయెుద్దు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** అర్హులైన మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ హిదాయత్ తెలిపారు. స్థానిక ఏపీ మైనార్టీ కార్పొరేషన్ సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2015-16 ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాకు కేటాయించిన ఆర్థిక లక్ష్యాలలో 99 శాతం ప్రగతి సాధించారని, భౌతిక లక్ష్యాలలో 50 శాతం మేరసాధించడం పట్ల మరింత అవగాహన పెంచాల్సివుందని చెప్పారు. ఆర్థిక చేయూతలో 297 మంది లబ్ధిదారులకు రూ.148.50 లక్షలకు గాను 784 మందికి రూ.316.79 లక్షల మేర ప్రగతి చూపడం పట్ల అధికారులను అభినందించారు. ఆదరణ పథకానికి మరింత ప్రాచుర్యం పొందిందని చెప్పారు. జిల్లాకు 841 లబ్ధిదారులకు రూ.89.90 లక్షలు అందిచారని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, కేవలం 47 మందికి 7.74 లక్షల మేర సహాయాన్ని అందించగలుగుతున్నాయని వివరించారు. ఈ పథకం ద్వారా నిరాదరణకు గురైన మహిళాలు, వ్యక్తులు, విద్యాంగులు, వితంతువులకు 60 శాతం సబ్సిడీపై నాలుగేళ్ల కాలపరిమితితో రుణాలు అందిస్తున్నామని వివరించారు. 2016-17వ సంవత్సరాలలో ఆర్థిక చేయూతకింద 496 మంది లబ్ధిదారులకు రూ. 290.66 లక్షలు రోష్ని కింద 562 మంది లబ్ధిదారులకు 128.50 కోట్లు నాలుగు చక్రాల బండి 24 మందికి రూ.24 లక్షలు దుకాన్ - మకాన్ పథకం కింద 70 మంది లబ్ధిదారులకు 70 లక్షల మేరసబ్సిడీలను అందిచాల్సి ఉందని వివరించారు. జిల్లాలో గత ఏడాది శిక్షణ నైపుణ్యం, ఉపాధికార్యక్రమాల్లో భాగంగా 116 మంది లబ్ధిదారులకు రూ.16.42 లక్షలు ఖర్చు చేశామని చెప్పారు. న్యాయశాస్త్ర పట్టా పొందేందుకుగాను ఇద్దరు విద్యార్థులకు రూ.42 వేలు 2015-16లోను, ఆరుగురు విద్యార్థులకు రూ.1.32 లక్షలు అందించామని వివరించారు. గృహం, షాపు నిర్మాణం కోసం యూనిట్ ద్వారా రూ.2.75 లక్షలు నిర్ణయించామని, అందులో హౌసింగ్ సంస్థ ద్వారా రూ.1.25 లక్షలు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ. 50 వేలు బ్యాంకు రుణం అందజేస్తున్నామని వివరించారు. ఈ సమీక్షలో డైరెక్టర్ మొహియుద్దీన్, జీఎంఎండీ లియాకత్ అలీ, ఈడీ కేఈ విజయ్ కుమార్ జిల్లా మైనారిటీ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### 'జాగో ముస్లిం-చలో గుంటూరు' పోస్టరు ఆవిష్కరణ

**రాజధాని ప్రతినిధి ,( గుంటూరు) :** జాగో ముస్లిం - చలో గుంటూరు ముస్లింల ఆత్మీయ సమావేశం ఈ నెల 27వ తేదీన నగరంపాలెంలోని కేకేఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రఫీ తెలిపారు. నగరంపాలెంలోని కార్యాలయంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్లన ఆవిష్కరించారు. రఫీ మాట్లాడుతూ ముస్లింల హకుకలను కాపాడు కొవాలని పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం కల్పించి పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు సబ్‌ప్లన్ అమలుమ చేసి, సచార్ కమిటీ నివేదికలో పొందుపరచిన సూచనల మేరకు వారి అభివృద్ధి కోసం ప్రణాళిరచించాలన్నారు.

# కర్నూలులో మినీ హజ్ హౌస్

- రూ.3 కోట్లను కేటాయించిన ప్రభుత్వం
- ముస్లింలకు సీఎం చంద్రబాబు వరాలు

**రాజధాని,ప్రతినిధి -విజయవాడ :** రాష్ట్రంలో ముస్లింలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వరాలు ప్రకటించారు. కర్నూలులో రూ.3 కోట్ల వ్యయంతో మినీ హజ్ హౌస్‌ను నిర్మిస్తున్నట్లు సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం తనను కలసిన ముస్లిం ప్రతినిధులు, మతపెద్దలకు ఈ విషయాన్ని తెలిపారు. హైదరాబాద్‌లో హజ్ హౌస్ తన హయాంలోనే నిర్మాణం జరిగిందని గుర్తు చేసిన ఆయన ముస్లిం సంక్షేమానికి తామెప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. కర్నూల్‌లోని గణేష్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న మసీదు కోసం నిధులను మంజూరు చేయాలని ప్రతినిధులు కోరగా ఆయన రూ.50లక్షలను ప్రకటించారు. అలాగే జామియా మసీదు విస్తరణలో భాగంగా మొదటి, రెండో అంతస్థుల నిర్మాణానికి రూ.49.50 లక్షలు మంజూరు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కర్నూలు చిత్తారి వీధిలోని మసీదు ప్రహరిగోడ నిర్మాణానికి రూ.9లక్షలు, సంతోష్‌నగర్‌లోని ముస్లిం శ్మశానవాటికతోపాటు మిగిలిన శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈద్గాకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముస్లిం ప్రతినిధుల తరపున కర్నూల్ ఎమ్మెల్యే ఎస్వీ మోహనరెడ్డి కోరగా ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాన్నారు. మరోవైపు ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణానికి రూ.20 కోట్ల నిధులను త్వరితగతిన విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. పేద ముస్లిం యువతుల వివాహానికి 'దుల్హన్ పథకం'లో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న రూ.50వేల నగదు అర్హులందరికీ చేరేందుకు వీలుగా గడువును పెంచేందుకు చంద్రబాబు అంగీకారం తెలిపారు.

### కిడ్నీ వ్యాధి గ్రస్థురాలికి రూ.3లక్షలు సాయం

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మంగళగిరికి చెందిన ఎల్.శివలక్ష్మీకి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3లక్షలను సీఎం మంజూరు చేశారు. క్యాంప్ కార్యాలయంలో పేదల నుండి వినతులను ఆయన స్వీకరించి పలువురికి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. మరికొందరు సమస్యలుచ, అభ్యర్ధనలను పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# బసవపున్నయ్య స్టేడియాన్ని వ్యాపారకేంద్రంగా మార్చొద్దు!



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** కార్పొరేషన్ వారు అజిత్‌సింగ్ నగర్‌లో నిర్మించిన మాకినేని బసవపున్నయ్య స్టేడియాన్ని ఎగ్జిబిషన్లు, ఫుడ్‌కోర్టులతో వ్యాపార కేంద్రంగా మార్చటం తగదని ఏఐవైఎఫ్ నగర్ ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రభాకర్ అన్నారు. స్టేడియాన్ని క్రీడలకే పరిమితం చేయాలని కోరుతూ అఖిల భారత యువజనమాఖ్య విజయవాడ నగరశాఖ ఆధ్వర్యాన ఎంబి స్టేడియం వద్ద సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మారుస్తానని, నియోజకవర్గానికో స్టేడియం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు చెబుతుంటే కాసులకోసం కార్పొరేషన్ అధికారులు క్రీడామైదానాలను మారుస్తున్నారని దుయ్యబట్టారు. లక్షా ముప్పైవేలమంది జనాభా నివసిస్తున్న సింగ్‌నగర్ పరిసర ప్రాంతవాసులకు ఇదొక్కటే స్టేడియం అని, దీనిని కూడా వ్యాపారాలకు పరాధీనంచేస్తే యువత ఆటలాడుకునేందుకు జాగాలేకుండా పోతుందని చెప్పారు. మాకినేని బసవపున్నయ్య స్టేడియంను క్రీడలకే పరిమితం చేయాలని, అందుకు విరుద్ధంగా వ్యాపారాలకు అనుమతులనిస్తే యువజన సమాఖ్య ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు.

### ఎ.ఐ.వై.ఎఫ్ ధర్నా

మాకినేని బసవపున్నయ్య స్టేడియంను వ్యాపార కేంద్రంగా మార్చొద్దని డిమాండ్ చేస్తూ అజిత్‌సింగ్‌నగర్‌లోని కృష్ణాహోటల్ సెంటర్‌లో ఏఐవైఎఫ్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నగర ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ స్టేడియాన్ని క్రీడలకే పరిమితం చేయాలని, అలా కాకుండా వ్యాపారాలకు అనుమతిస్తే ఏఐవైఎఫ్ ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో ఏఐవైఎఫ్ నగర నాయకులు బుద్దె రాజా, బి.లోకేష్ బాబు, చీకటి సైదారావు, గాడి అజయ్, ఎం.డి.ఆలీ, ఆర్ క్రాంతి కుమార్, యువజననాయకులు ఎ. చంద్రబాబు, సుభాని, కంది ఆదినారాయణ, శివకుమార్, ఎం.డి. ఇగ్బాల్, రవికుమార్, చంటి, టి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన నగర కమిషనర్

**కృష్ణలంక :** విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న 1991వ బ్యాచ్‌కు చెందిన మహిళా పోలీసులు 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గుణదలలోని విజయమేరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ బ్లైండ్ స్కూల్‌కు చెందిన 90 మంది అంద విద్యార్థులకు నగర కమిషనర్ డి. గౌతం సవాంగ్ దుప్పట్లు పంపిణీ చేశారు.తొలిత సీపీ కేక్‌ను కట్టచేసి మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీసు కమిషనర్ హరికుమార్, డిసిపి అడ్మిన్ జివిజి. అశోక్‌కుమార్ ,సిటీ స్పెషల్ బ్యాంచ్ ఎసిపి రమేష్‌బాబు, విజయవాడ పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు సోమయయ, అసోసియేషన్ సభ్యులు,91వ బ్యాచ్‌కు చెందిన మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## 'పశ్చిమ' ఇన్‌చార్జిగా జలీల్‌ఖాన్

- 'నాగుల్ మీరా' తొలగింపు
- అధిష్టానం కీలక నిర్ణయం
- మీరా శిబిరంలో వ్యతిరేకత



**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** టీడీపీ నేటి నుంచి చేపట్టనున్న జనచైతన్య యాత్రలో భాగంగా పార్టీ నాయకత్వం పలుకీలక మార్పులు చేపట్టింది. విజయవాడ పశ్చిమనియోకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్న నాగుల్‌మీరాను తొలగించి, ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు అప్పగించారు. గత ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసిపి ఎమ్మెల్యేగా జలీల్‌ఖాన్ ఎన్నికయ్యారు. టీడీపీ చేపట్టిన ప్రజాకర్షంలో భాగంగా జలీల్ వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అటు గత ఎన్నికల సమయంలో నాగుల్ మీరాపశ్చిమ నియోజకవర్గం టీడీపీ టిక్కెట్టు కోసం పెద్దఎత్తున ప్రయత్నించగా, అది పొత్తుల్లో భాగంగా బీజేపీకి రిజర్వ్ అయ్యింది. అదే సమయంలో సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ టిక్కెట్టు కోసం ప్రయత్నించినా, కాపు కోటాలో బోండా ఉమాకు అధిష్టానం కేటాయించింది. మారిన తాజా రాజకీయ పరిణామాలతో జలీల్‌ఖాన్‌కు పశ్చిమ బాధ్యతల్ని అధిష్టానం కేటాయించడం పట్ల నాగుల్‌మీరా వర్గీయులంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పశ్చిమ టీడీపీలో వర్గవిభేధాలు రచ్చకెక్కాయి.

## తహశీల్దార్లకు వాహన సౌకర్యం

### నిర్వహణకు నెలకు రూ.35 వేలు

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** రాష్ట్రంలోని తహశీల్దార్లందరికి కొత్తగా వాహనాలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అద్దె ప్రాతిపదికన వీటిని తహశీల్దార్లకు అందజేసేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పోలీసుశాఖ వినియోగిస్తున్న తరహా వాహనాలను తమశీల్దార్లకు అందజేయాలని భావిస్తోంది. రాష్ట్రలోని 670 మండలాలకు గానూ 581 మండలాల తహశీల్దార్లకు వీటిని అందించాలని అధికారులు నిర్ణయించారు. మిగిలిన మండలాల్లో తహశీల్దార్లు ఇప్పటికే పాత వాహనాలను వినియోగిస్తున్నారు. అయితే అవి తరచూ మొరాయిస్తుండడంతో పాటు సరైన మైలేజీ కూడా రావడంలేదు. దీంతో తహశీల్దార్లు వెళ్లాల్సిన సమయం మించిపోవడం, సకాలంలో విధులకు హాజరుకా లేకపోతున్నారు. రిపేర్లకు ఖర్చు కూడా ఎక్కువవుతోందని గతంలోనే వారు ఉన్నతాధికారులకు నివేదించారు. తమకు కొత్త వాహనాలు కల్పించాలని చాలా కాలంగా ఎపి రెవెన్యూసర్వీసెస్ అసోసియేషన్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. దీనిపై ప్రభుత్వం 670 కొత్త వాహనాలను అద్దెరూపంలో తహశీల్దార్లకు అందజేయనుంది. డిజిల్, అద్దె, డ్రైవర్ జీతం ఇందులోనే కల్పించాలని సూచించింది. నెలకు దాదాపు 2,200 కిలోమీటర్ల మేర తహశీల్దార్లు వాహనాలను వినియోగించుకో వచ్చిన సూచించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జెసి శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

# అవినీతి నిర్మూలనకు చర్యలు : సీవీసీ

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికటేందుకు కేంద్ర విజిలెన్స్ కమిషన్ అవగాహనా (సీవీసీ) సదస్సులు రూపొందించింది. ఇందుకోసం 25 సంస్థల్లో ప్రజా అవగాహనా సూచీలను నిర్వహించి అభి ప్రాయాలను సేకరిస్తారు. అహ్మదాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్‌లో దీనిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తారని విజిలెన్స్ కమిషనర్ టీఎం బాసిన్ తెలిపారు. రైల్వే , కోల్ ఇండియాలతో సహా 25 సంస్థల్లో ఈ ప్రక్రియను ప్రారంభిస్తామని వారంరోజుల విజిలెన్స్ అవగాహనా సదస్సులో కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కేవీ చౌదరి తెలిపారు. అవి నీతిపై అంతర్జాతీయంగా సమాచారం ఉన్నప్పటికీ అధికారికంగా లేదని భారత ప్రభుత్వం తెలిపింది. అవినీతిని అరికట్టేందుకు ప్రజల సహాయసహకారాలు అవసరమన్నారు. దేశం అసమగ్రత, అవినీతిలతో కునారిల్లుతోందని, అది కూడా దీనిలో భాగస్వాములవు తారని చౌదరి అన్నారు. అవినీతి ఎదుర్కోవడానికి ప్రజలంతా కలసి పనిచేసే విధంగా ప్రతిజ్ఞ చేయాలన్నారు. 12.30 ప్రారంభించిన ఈప్రతిజ్ఞను గంటలో 46.500 మంది సోషల్ మీడియాలో ప్రకటించారన్నారు. ఈ ఏడాది చివరినాటికి కోట్లమంది ప్రజలు ఈ ప్రతిజ్ఞ తీసుకుంటారని సీవీసీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అక్రమ బొగ్గుగనుల తవ్వకాలను నిరోధించేందుకు జీపీఎస్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని చౌదరి తెలిపారు. బొగ్గుగనులకు జియో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రవాణా ట్రక్కులను మన్నారు. ట్రక్‌లనే వేరే రూట్‌కు పంపి అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతి అరికట్టేందుకు ప్రభుత్వ, దాని అనుబంధ రంగాల్లోని వ్యవస్థల్లో సమూల మార్పులు తెస్తున్నామన్నారు. బొగ్గు పరిశ్రమలకు కేటాయించిన గనులకు జియో కంచెను ఏర్పాటు చేయడం సహజ సంపద హరించిపోకుండా చర్యలు చేపడతామన్నారు. బ్యాంకులు గుణపాఠాలు నేర్చుకోవాలని, అవినీతి రహితంగా ఉండేందుకు ప్రామాణిక చర్యలు చేపట్టాలని చౌదరి కోరారు. బొగ్గుగనుల కేటాయింపుల్లో రూ.1,86 లక్షల కోట్ల అవినీతి జరిగిందని కంప్ట్రోలర్ ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) తెలిపిన నేపథ్యంలో కోల్ రంగం ప్రక్షాళనకు చర్యలు చేపట్టారు.

# చైనా కోడిగుడ్లపై విచారణ



**తిరువనంతపురం :** కేరళ రాష్ట్రంలో కృత్రిమ (చైనా) కోడిగుడ్ల అమ్మకాలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున ప్రచరాం జరుగుతోంది. ఈ మేరకు కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కేకే శైలజ విచారణకు ఆదేశించింది. నిజానిజాలను నిర్ధారించుకునేందుకే విచారణకు ఆదేశించినట్లు మంత్రి మీడియా సమావేశంలో చెప్పారు. కృత్రిమ కోడిగుడ్ల అమ్మకాలు జరుగుతున్నాయని ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. అయితే మీడియాలో వస్తున్న కథనాలను బట్టే ఈ విచారణకు ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు. ఆహార భద్రతా కమిషనర్ తో ఈ విషయంపై చర్చిస్తానని చెప్పారు. చైనా గుడ్డుకు సంబంధించిన శాంపిల్ ఉంటే అధికారులకు అందించాలని రాష్ట్ర ప్రజలను కోరారు. దీనివల్ల మిగిలిన వాటిని గుర్తించడానికి తక్కువ సమయం పడుతుందని చెప్పారు. పొరుగురాష్ట్రమైన తమిళనాడు నుంచి కృత్రిమ గుడ్లు రాష్ట్రంలోకి వస్తున్నట్లు తమకు సమాచారం ఉందని వెల్లడించారు. పెద్ద ఎత్తున ఉన్నట్లు చెప్పారు. దీనిపై స్పందించిన ఇద్దుకి జిల్లా వైద్యాధికారి రేఖ కృత్రిమ గుడ్లు అంశంపై విచారణ జరుపుతామన్నారు.


# 'యోగా' పై సుప్రీంలో వాదనలు

**న్యూఢిల్లీ :** జాతీయ యోగా పాలసీ ఏర్పాటు, 1 నుంచి 9 తరగతుల వరకూ దేశంలో ఉన్న విద్యార్థులకు యోగా తప్పనిసరి చేయడంపై వచ్చేవారం సుప్రీం కోర్టులో వాదనలు జరగనున్నాయి. చీఫ్ జస్టిస్ టీఎస్ ఠాకూర్,జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎల్ నాగేశ్వరరావులతో కూడిన ధర్మాసనం వాదనలు వినేందుకు అంగీకరించింది. ఈ పిటిషన్‌ను ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి, న్యాయవాది అశ్విన్ కుమార్ దాఖలు చేశారు. యోగా ఆరోగ్యవిద్యపై విద్యార్థులకు అవగాహన కలిగేలా పుస్తకాలు అందించాలని మానవ వనరుల అభివృద్ధిశాకకు, ఎస్‌సీఈఆర్‌టీ, ఎన్‌సీటీఈ, సీబీఎస్‌ఈలకు సూచించారు. యోగా, ఆరోగ్యవిద్య గురించి చిన్నారులకు పూర్తిస్థాయిలో వివరించకుండా 'జాతీయ యోగా పాలసీని ఎలా ప్రచారం చేస్తారని పిటిషన్‌లో ప్రశ్నించారు.

# విద్యా ఉపాధి హక్కుల కోసం 22న చలో పార్లమెంట్

**రాజధాని ప్రతినిధి ,(ఏలూరు) :** కోటి ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన మోడీ దాని అమలులో నిర్లక్ష్యం వహించడం దారుణమని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. అఫ్సర్, ఎన్. లెనిన్‌బాబు విమర్శించారు. విద్యా, ఉపాధి హక్కుల కోసం ఈ నెల 22న జరిగే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరిజిల్లా ఏలూరులోని సీపీఐ కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో ఎఐవైఎఫ్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. వైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కృష్ణ కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో దాగి ఉన్న ఒక్క పైసా కూడా తీసుకురాలేదని పేర్కొన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంస్కరణలు రావాలని , ధన ప్రభావాన్ని నివారించాలని ఆయన కోరారు. విదేశీ విశ్వవిద్యాలయ బిల్లును రద్దు చేయాలని, మైనార్టీలపై జరిగే దాడులను అరికట్టాలని ఆయన కోరారు. అఫ్సర్ మాట్లాడుతూ బాబు వస్తే జాబు అంటూ ప్రచారం చేసుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఖాళీ ఉన్న లక్షా 45 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. అమరావతిని ఫ్రీజోన్‌గా ప్రకటించాలని, ఉద్యోగాల నయో పరిమితిని 42 ఏళ్లకు పెంచాలని కోరారు. నూతన పరిశ్రమలను స్థాపించి యువతకు అవకాశాలు కల్పివచాలని, బేషరతుగా బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి యు. హేమశంకర్, జిల్లా నాయకులు సనపల శ్రీనివాస్, కోశాధికారి తోర్లపాటి బాబు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కె. రాజు, ఎన్. అచ్యుత్ మాట్లాడారు.

# ప్రధాని వద్ద టాటా పంచాయితీ




**న్యూఢిల్లీ :** సైరస్ మిస్త్రీ, టాటా కంపెనీల పంచాయితీ ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు చేరింది. సైరస్ మిస్త్రీని టాటా చైర్మన్ పదవి నుంచి తొలగించడంతో కంపెనీ సంక్షోభంలో కూరుకుపోయింది. మీస్త్రీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉంది. ఆయన కుటుంబ సభ్యుల పేరిట 90 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఉన్నాయి. ఆయన్ని టాటా సన్స్ నుంచి తప్పించినా, అందులో డైరెక్టర్‌గా కొనసాగుతారు.టాటా పవర్, టాటా కెమికల్స్ , జాగ్వర్ ల్యాండ్ రోవర్ లాంటి పలు టాటా గ్రూప్ కంపెనీలకు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వాటి నుంచి కూడా ఆయన్ని కాక తప్పదు. ఈ పరిస్థితుల్లో టాటా సన్స్ వివాదం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వద్దకు వెళ్లింది. పదవీచ్యుడైన సైరస్ మిస్త్రీ, ఆయన స్థానంలో టాటా సన్స్ చైర్మన్‌గా తాత్కాలిక బాధ్యతలు స్వీకరించిన రతన్ టాటా పోటీ పడి ఒకరి తర్వాత ఒకరు వెళ్లి నరేంద్ర మోడీని కలుసుకుని 'అసలు ఏం జరిగిందంటే...' అంటూ వివరణలు ఇచ్చుకోవడం కార్పొరేట్ రంగంలో చర్చనీయాంశమైంది. అక్టోబర్ 24వ తేదీన టాటా సన్స్ కంపెనీ బోర్డు మీటింగ్‌లో చైర్మన్ పదవి నుంచి సైరస్ మిస్త్రీని తొలగించిన విషయం తెల్సిందే. అనంతరం కంపెనీ తాత్కాలిక చైర్మన్‌గా బాధ్యతలు సీక్వకరించిన రతన్‌టాటా ప్రధాని మోడీకి సుదీర్ఘ లేఖరాసి ఎందుకు ఆయన్ని తొలగించాల్సి వచ్చిందో వివరించారు. ఆ తర్వాత టాటా కేంద్ర ఆర్థిక మంత్రి ఆరుణ్ జైట్లీకి స్వయంగా ఫోన్ చేసి కంపెనీలో చోటుచేసుకున్న పరిణా మాలను వివరించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి నరేంద్ర మోడీ, టాటాకు సుపరిచితుడు. పశ్చిమ బెంగాల్లోని సింగూర్‌లో కంపెనీకి కేటాయించిన స్థలం వివాదం అవడంతో నానో కార్ల కంపెనీని అక్కడి నుంచి గుజరాత్‌కు తరలించేందుకు టాటాకు మోడీ సహకరించిన విషయం తెల్సిందే. ప్రధానితో టాటాకున్న సాన్నిహిత్యం గురించి బాగా తెలిసిన సైరస్ మిస్త్రీ అక్టోబర్ 27న ఢిల్లీకి వెళ్లి ఆయనను కలుసుకున్నారు. టాటాసన్స్ పరిణామాలపై తన కథనాన్ని వినిపించారు. తర్వాతి రోజు రతన్‌టాటా ప్రధాని మోడీని కలిశారు. ఇతర కంపెనీలకు టాటాసన్స్ గ్రూపు కావడమే కాకుండా, దానిలో చోటుచేసుకునే పరిణామాలు మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున ప్రధాని దృష్టికి తీసుకెళ్లడంలో తప్పేమీ లేదని కొంత మంది ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

## ఆరోగ్యం



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

# పొట్ట ఖాళీగా ఉంటే సుఖనిద్ర ఎందుకు పడుతుంది

సాధారణంగా పొట్టనిండా ఆహారం తీసుకుంటేనే సుఖంగా నిద్ర పడుతుందని అందరూ భావిస్తారు. పొట్ట ఖాళీగా ఉంటేనే సుఖ నిద్రపడుతుందని నేనంటే, ఇదేమిటి? ఈయన వ్యతిరేకంగా చెపుతున్నాడని మీరందరూ అనుకుంటారు. కానీ ఇందులో ఉన్న అసలు వాస్తవం తెలుసుకొంటే మీరలా అనుకోరు. సాయంకాలం 5.30-6.00 గం॥లకు అందరూ ఇంటికి ఆకలితో చేరతారు. అప్పుడే భోజనం చేస్తే నిద్రరాదని, ఆ టైములో చిల్లరతిండి తిని, రాత్రి 9,10 గంటలకు భోజనం చేస్తే మత్తుగా నిద్ర వస్తుందని భావిస్తారు. పొట్ట నిండా భోజనం చేస్తే వచ్చేది మత్తు. ఎందుకంటే మీ లోపల ఉన్న శక్తి, రక్తం, ప్రాణవాయువు మొదలైనవన్నీ జీర్ణాశయానికి మళ్ళించబడేసరికి, దానిని అరిగించడానికి గుండె, ఊపిరితిత్తులు ఎక్కువ పనిచేసి రక్తాన్ని, ఆక్సిజన్‌ని అందించాలి. పొట్ట, ప్రేగులు, లివరు, పాంక్రియాస్ మొ॥నవి జీర్ణాదిరసాలను ఊరించిఆహారాన్ని అరిగించాలి. ఇన్ని అవయవాలు లోపల పని చేస్తూ ఉంటే దానిని సుఖనిద్ర అంటారా? ఈ పనులన్నీ అయ్యి పొట్ట, ప్రేగులు రెస్టు తీసుకోవడం ఎప్పటి నుండి ప్రారంభిస్తాయో, అప్పటినుండి మీశరీరం అసలైన విశ్రాంతిని పొందడం ప్రారంభిస్తుంది. అప్పటినుండే గాఢనిద్ర లేదా సుఖనిద్ర ప్రారంభం అవుతుంది. తిని పడుకుంటే అది అరిగేదాకా మీకు మత్తునిద్ర మాత్రమే ఉంటుంది.

నేను చెప్పిన సిద్ధాంతం తప్పుకాదని నిరూపించడానికి ఒక చక్కటి ఉదాహరణ అడిగితే అందరూ చెప్పే సమాధానం మాత్రం ఒక్కటే. అది తెల్లవారుఝామున 3,4 గంటల నుండీ అని. రాత్రి అనగా పడుకుంటే తెల్లవారు ఝామునే ఎందుకు సుఖనిద్ర పట్టిందో అర్థమయ్యిందా? మీ లోపల అన్ని పనులు అప్పటికీ పూర్తయ్యాయి. అందుకని, అప్పట్నుండీ శరీరం హమ్మయ్య! ఇంతసేపటికైనా పని పూర్తయ్యిందని సంతోషంతో గాఢ నిద్రలోనికి వెళుతుంది. రాత్రిపూట 10,11 గంటలకు తిని పడుకోవడం వల్ల మీ శరీరం 2,3 గంటల పాటే సుఖనిద్ర పోతున్నది. అందుచేతనే, లేచిన దగ్గర్నుండీ బడలిక పోదు, ఒకటే నీరసంగా ఉంటుంది. అదే మీరు సాయంకాలం '6' గంటల కల్లా తింటే, పడుకునే లోపు తిన్నది అరిగిపోతే, వెంటనే నిద్రలోకి వెళ్ళిపోతారు. మీలో హుషారుసన్నగిల్లి మత్తుగా అవుతారు. అప్పుడు పడుకుంటే మీకు వచ్చేది మత్తు నిద్ర మాత్రమే. మనిషికి కావలసిన గాఢనిద్ర లేదా సుఖనిద్ర కాని మత్తు నిద్రకాదు. అసలు నిద్ర అంటే విశ్రాంతి. ఏ అవయవాలు నిద్రలో విశ్రాంతి తీసుకోవాలి? శరీరంలోని అన్ని అవయవాలా? లేదా కొన్నా? అన్ని అవయవాలు విశ్రాంతి 10.11 గంటలకు పొట్ట నిండా తిని పడుకుంటే ఏవి విశ్రాంతి తీసుకుంటున్నాయో ఆలోచించండి? కాళ్ళు, చేతులు, కండరాలు, నరాలు మాత్రం, తీసుకుంటున్నాయి. మరి పొట్టనిండా ఆహారం తిని పడుకున్నందుకు చెబుతాను. అందరూ తిని పడుకుంటే బాగా నిద్ర వస్తుదనుకుంటున్నారు గదా! ఎంతమంది పడుకున్న 5,10 ని॥లో నిద్రలోకి వెళ్తున్నారు చెప్పండి. నూటికి 90 మంది పైగా నిద్ర పట్టడానికి 30 నుండి 60 ని॥లు టైము వరకు మంచం మీద పడుకుని నిద్రరాక పనికిరాని కబుర్లన్నీ చెప్పుకోవడం, లేదా అటు దొర్ల ఇటు దొర్ల. ఇంకా అంత టైములో కూడా రాకపోతే కొందరు మత్తు బిళ్ళలు వాడుతున్నారు. కొందరు మద్యం సేవిస్తున్నారు.

మనిషి పడుకున్న దర్గర్నుండీ లేచేలోపులో బాగా గాఢంగా, సుఖంగా నిద్రపట్టే టైము ఏదని పడుకున్న దగ్గర్నుండీ సుఖనిద్ర 5,6 గంటలపాటు పట్టి '4' గంటల కల్లా లేపేస్తుంది. నిద్ర లేచిన దగ్గర్నుండీ చాలా హుషారుగా, కొత్త శక్తి పుంజుకుని చురుగ్గా ఏదో ఒక పని చేసుకోవాలనిపిస్తుంది. వెలుతురుండగా భోజనం చేస్తే పడుకున్న వెంటనే గాఢనిద్రలోకి వెళతారని మాత్రం మరువకండి పగలు వెలుతురు, రాత్రికి చీకటి పెట్టి చాలా జంతువులను తిరగకుండా, తినకుండా చేసి ఆ జీవులను సృష్టికర్త ఆ టైములో రక్షిస్తున్నారు. 24 గంటలూ పగలే ఉంటే అన్ని జంతువులు మనిషిలా తిని, తిరిగి మనలా రోగిష్టులుగా జీవితాన్ని గడపవలసి వచ్చేది. వాటికి రాత్రిళ్ళు కళ్ళు కనబడక అదృష్టం చేసుకున్నాయి. లైట్లు మనపాలిట శాపాలుగా మారాయి.

# దీపావళి సంబరాల్లో ఒబామా



**వాషింగ్టన్ :** వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో అమెరికా అధ్యక్షుడు ఒబామా మొట్టమొదటిసారిగా దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. తన వారసులుగా వచ్చిన అధ్యక్షులు కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకోవడాన్ని తాము గుర్తిస్తున్నామని ఒబామా తెలిపారు. '2009లో నేను, మిచెల్ వైట్‌హౌస్‌లో తొలిసారిగా దీపావళి జరుపుకున్నాం. ఆ తర్వాత భారతదేశాన్ని సందర్శించినపుడు మాకు ఆత్మీయ స్వాగతం లభించింది. దీపావళి సందర్భంగా ముంబైలో వారితో కలిసి మేము నృత్యం చేశాం. ఈ ఏడాది నా కార్యాలయంలో తొలిసారి దీపాలు వెలిగించిన అనుభవం మర్చిపోలేనిది.

చీకటి తర్వాత వెలుగు వస్తుందని దీనిని చూస్తే అర్థమవుతోంది' అని వైట్ హౌస్ ఫేస్‌బుక్‌లో ఒబామా పేర్కొన్నారు. దీపావళి రోజు మారంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఒబామా కుటుంబమంతా కోరుకుంటోందని పేర్కొన్నారు. ఒబామా పోస్టింగ్‌ను సామాజిక మాధ్యమాల్లో 1.5 లోల మంది లైక్ చేయగా 33 వేలకుపైగా పోస్టులు కొనసాగాయి.

**శుభాకాంక్షలు చెప్పిన హిల్లరీ :** అమెరికా-భారత సమాజంలో విశేష ఆదరణ కలిగిన అధ్యక్ష డెమొక్రటిక్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపం చెడుపై విజయానికి చిహ్న మని హిల్లరీ పేర్కొన్నారు. తాను అధ్యక్ష పీఠం ఎక్కితే దీపావళి ఉత్సవాలను వైట్‌హౌస్‌లో కొనసాగిస్తానన్నారు. 'అందరూ దీపావళిని ఉత్సాహంగా జరుపుకోవాలని నేను కోరుకుంటున్నా' అని ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. దీనిపై రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి నుంచి ఎటువంటి ప్రకటన వెలువడ లేదు. కానీ ఆమన కుమార్తె లారా ట్రంప్ గతవారం వర్జీనియాలోనిదేవాలయంలో జరిగిన దీపావళి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఏపీకి ఏడు, తెలంగాణకు తొమ్మిదో స్థానం

రైతుమిత్ర ర్యాంకుల ప్రకటన

**న్యూఢిల్లీ :** నీతి ఆయోగ్ మొదటిసారిగా రాష్ట్రాలతో రైతుమిత్ర ర్యాంకులు ప్రకటించింది. రైతుల కోసం అత్యంత సానుకూలమైన చర్యలు చేపట్టటంలో అద్భుత ప్రదర్శనను కనబర్చి మహారాష్ట్ర దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. గుజరాత్, రాజస్థాన్ ఆ తరువాత స్థానాలలో నిలిచాయని వ్యవసాయ రంగంలో సంస్కరణలపై నీతి ఆ ఆయోగ్ సూచి తెలిపింది. ఈ విధమైన సూచిని తయారుచేయటం ఇదే ప్రప్రథమం. వ్యవసాయ రంగ సంస్కరణల అమలుకు సంబంధించి రాష్ట్రాలు తీసుకున్న చర్యల ప్రాతిఆయోగ్ తయారుచేసింది. 29 రాష్ట్రాలలోని దాదాపు 20 రాష్ట్రాలు వ్యవసాయరంగ సంస్కరణలకు సంబంధించి అతి తక్కువ ప్రతిభ కనబర్చాయని ఆ ప్రకటన వెల్లడించింది. సూచి ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలోనూ, తెలంగాణ తొమ్మిదవ స్థానంలోనూ నిలిచాయి. తక్కువ వృద్ధి, తక్కువ వ్యవసాయదాయం, వ్యవసాయక దుస్థితి గురించి రాష్ట్రాలు తెలుసుకునేందు ఈ సుచి దోహద పడుతుందని పేర్కొంది.

## ఒకే రాకెట్ నుంచి 83 ఉపగ్రహాలు



**చెన్నై :** అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ప్రపంచ రికార్డు సాధించనుంది. ఒకే రాకెట్ ద్వారా 83 ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టి మరో నూతన అధ్యాయానికి ఇస్రో శ్రీకారం చుట్టనుంది. వీటిలో 81 ఉపగ్రహాలు ఇతర దేశాలకు చెందినవి కాగా, 2 భారత్‌వని ఇస్రో అధికారులు తెలిపారు. 2017 తొలి త్రైమాసికంలో ఈ ప్రయోగానికి ఇస్రో సిద్ధమవుతున్నట్లు యాంత్రిక్స్ కార్పొరేషన్ సీఎండీ రాకేశ్ శశిభూషన్ తెలిపారు. ఇస్రోకు యాంత్రిక్స్ కార్పొరేషన్ వాణిజ్య విభాగంగా పని చేస్తోంది. ఒకే రాకెట్‌లో 83 ఉపగ్రహాలను పంపిస్తుండగా, వీటిలో ఇతర దేశాలకు చెందిన 81 నానో ఉపగ్రహాలు ఎక్కువగా ఉన్నాయని శశిభూషణ్ వెల్లడించారు. అయితే ఒకే కక్ష్యలోకి 83 ఉపగ్రహాలను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని ఉపగ్రహాలను రాకెట్ నుంచి వదిలేంత వరకూ రాకెట్‌ను అదే కక్ష్యలో ఉంచడం ఈ ప్రతిపాదిత మిషన్‌లోని అతి పెద్ద సవాల్ అని ఆయన పేర్కొన్నారు. ఈ రికార్డు ప్రయోగానికి ఇస్రో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ఎక్స్‌ఎల్ (పిఎస్‌ఎల్‌వి-ఎక్స్‌ఎల్) రాకెట్‌ను ఉపయోగిస్తున్నారు. ఇస్రోకి ఈ విధంగా ఎక్కువ సంఖ్యలో ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. మొత్తం 1,600 కేజీల బరువును ఈ రాకెట్ తీసుకెళుతుందని తెలుస్తోంది. గతంలో కూడా ఇస్రో పలుమార్లు ఇలాంటి ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది.

## యూపీ ఎన్నికల కోసమే ట్రిపుల్ తలాక్

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసమే ట్రిపుల్ తలాక్, ఉమ్మడి పౌరసత్వాలను బీజేపీ ముందుకు తెచ్చిందని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు విమర్శించింది. కాషాయ పార్టీ చేతుల్లో అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు (ఏఐఎంపీఎల్‌పీ) కీలుబొమ్మగా మారి ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు. ఏఐఎంపీఎల్‌పీ స్వచ్ఛంద సంస్థని, ముస్లిం అందరి తరుపునా వాదించదని,అయితే ఉమ్మడిపౌరసత్వాన్ని రూపొందించేముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అందరి వాదనలను వినాలని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు కోరింది. ఒకేసారి మూడుమార్లు తలాక్ చెప్పే అవకాశం మహిళలకే ఉండాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ ఎఫ్‌ఐడబ్ల్యు) డిమాండ్ చేసింది. హిందూ , క్రిస్టియన్ మతాలతో సహా అన్ని మతాల్లో సంస్కరణలు చేపట్టి మహిళలకు న్యాయం చేయాలని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు కోరింది. ట్రిపుల్ తలాక్‌పై శాస్త్రీయ అధ్యయనం చేపట్టిన తర్వాతే ఉమ్మడి పౌరసత్వాన్ని రూపొందించాలని లా కమిషన్ కోరింది. రెండు వేర్వేరు అంశాలను మిళితం చేసి ఉత్తరప్రదేశ్ ఎన్ని కల్లో ప్రయోజనం కోసం బీజేపీ చూస్తోందని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు ప్రధాన కార్యదర్శి అనీరాజా విలేకరులకు తెలిపారు. సుప్రీంకోర్టు చీఫ్‌జడ్జిని కలసి దీనిపై వాదనలు వినాలని కోరతా మన్నారు. ఇద్దరు పెద్దమ నుషుల సమక్షంలో 40 రోజుల వ్యదిలో ట్రిపుల్ తలాక్ చెప్పే అవకాశం మహిళల ఇవ్వాలని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు కోరింది. జంట విడిపోయిన తర్వాత మళ్లి పెళ్లిచేసుకోవాలను కుంటే విధిగా "హలాలా" (భార్య మరొకరిని పెళ్లి చేసుకొని విడిపోయ ఉండటం) ప్రక్రియను పాటించడాన్ని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు ఖండించింది. ముస్లిం పర్సనల్ లాలో చేపట్టవలసిన సంస్కరణలను గురించి అహ్మదాడాద్ లెక్చరర్ ముబీనా ఖూరేషీ, లక్నోవాసి ముంతాజ్ ఫాతిమాలు విలేకరుల సమావేశంలో చర్చించారు.

## రానున్న 12 గంటల్లో బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

**విశాఖ :** ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 12 గంటల్లో తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. తీవ్ర వాయు గుండం వాయువ్యదిశగా కదులుతోందని వాతావరణ నిపుణులు తెలిపారు.

## 'జాతీయగీతం'పై కేంద్రానికి నోటీసులు



**న్యూఢిల్లీ :** సినిమా ప్రదర్శనకు ముందు జాతీయ గీతాన్ని ఆలపించేందుకు చర్యలు తీసుకోవాలన్ని ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై సుప్రీంకోర్టు స్పందించింది.జాతీయ గీతం అగౌరవం, దుర్వినియోగం కాకుండా తీసుకునే చర్యలను వివరించాలని ప్రభుత్వానికి నోటీసులిచ్చింది. ఈ పిటిషన్‌ను పరిశీలించి జస్టిస్ దీపక్ మిశ్రా,అమితవ రాయ్‌లతో కూడిన ధర్మాసనం దీనిపై స్పందిస్తూ వివిధ పరిస్థితుల్లో జాతీయగీతాలాపన ఆమోదయోగ్యం కాదని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజాన్ని శామ్ నారాయణ్ చౌక్సే దాఖలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్నసినిమా థియోటర్లలతో తప్పనిసరిగా జాతీయ గీతాన్ని ఆలపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ, సరైన నిబంధనలు, నిర్వహణ వియమాలను నిర్ణయించాలని కోరారు. దీనిపై నవంబరు 30న సుప్రీం కోర్టు వాదనలు వినేందుకు అంగీకరించింది.

## 5 నుంచి ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

**హైదరాబాద్ :** నవంబరు 5,6 తేదీల్లో సింగపూర్ తెలుగు సమాజం 40వ వార్షికోత్సవం సందర్భంగా '5వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు' ఏర్పాటు చేసిందని మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, సింగపూర్ తెలుగు సమాజం, మలేషియా తెలుగు సంఘం, లోక్‌నాయక్ ఫౌండేషన్ విశాఖపట్నం సంయుక్తంగా దీనిని నిర్వహించనున్నారు. సింగపూర్, మలేషియా, థాయిలాండ్, బర్మా, హాంకాంగ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లోని తెలుగు రచయితలరు ఒక వేదిక పైకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా వారిని భారత్, అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాల్లోని తెలుగు రచయితలకు ఈ సాహతి సదస్సు ద్వారా పరిచయం చేస్తారు. ఆత్మీయంగా తెలుగు సాహితీ కుటుంబమంతా ఒక చోట చేరి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# అపరిశుభ్రత నడుమ పుష్కరఘాట్లు



రాజధాని ప్రతినిధి, సీతానగరం : సీతానగరం కృష్ణానది వద్ద కోట్ల వ్యయంతో నిర్మించిన పుష్కరఘాట్లు నిర్వహణలేక కళావిహీనంగా మారాయి. పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఘాట్లు, మెట్లపై చెత్త పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. రాత్రివేళల్లోలైట్లు వెలగకపోవడంతో మందుబాబులు ఆ ప్రాంతంలో చేరి ఆగడాలు చేస్తున్నారు. ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురు నదీతీరం నుంచి రైలు వంతెన వరకు ఘాట్ల మధ్యలో వెలుగులు నింపడానికి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. కొద్దిరాజుల నుంచి ఘాట్ల మధ్య భాగంలో ఉప్ప లైట్లు వెలగకపోవడంతో తీరప్రాంతంలో రాత్రివేళ చీకట్లు అలుముకుంటున్నారు. దీంతో కొందరు యువకులు అక్కడకు చేరుకొని మద్యం సేవిస్తూ, తాగిన మందు సీసాలను అక్కడే పగలగొట్టడమే కాకుండా గొడవలు కూడా పడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. తెల్లవారు జామున నదీస్నానానికి వెళ్ళేవారికి, వేటకు వెళ్ళే మత్స్యకారులకు పగిలిన గాజు పెంకులు కాళ్ళల్లో దిగుతున్నాయి. పోలీసులు తక్షణమే స్పందించి మందుబాబులను ఘాట్ల వద్దకు రానీయకుండా అరికట్టాలని, అలాగే రూ.కోట్ల వ్యమంతో నిర్మాంచిన ఘాట్లను పరిశుభ్రంగా చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో ఘాట్ల పరిసరాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు. ఘాట్ల వద్ద కూర్చునేందుకు బెంచీలను ఏర్పాటు చేస్తే సాయంత్రం వేళల్లో ప్రజలు అక్కడ సేదతీరేందుకు, ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అవకాశం ఉంటుందని సీతానగరవాసులు చెబుతున్నారు.

# పరమ పవిత్రం కార్తీకం

కార్తీక మాసమంతా ఆధ్యాత్మికత కనిపిస్తుంది. భక్త జనమంతా మహాశివుడి అనుగ్రహం కోసం పూజల్లో మునిగి తేలుతుంటారు. తెల్లవారు జామునే తలారా స్నానంచేసి శివాలయాలకు తరలి వెళ్తారు. శివ కరుణ కోసం నిష్టగా పూజలు చేస్తారు. ఏ శివాలయం చూసినా భక్త జనంతో కళకళలాడుతోంది. దీపాల వెలుగులో శోభిల్లుతోంది. పరమేశ్వరరానుగ్రహం పొందడానికి దక్షిణాయన పుణ్యకాలం ఎంతో మంచిది. ఇది ఉపాసనా కాలం. పరమేశ్వరుని ఆరాధనకు యోగ్యమైన కాలం. ఆషాడమాసంలో గురు పౌర్ణమి, శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం, ఇలా ప్రఖ్యాత తిథులన్నీ దక్షిణాయనంలోనే ఉన్నాయి. దక్షిణాయనంలో కార్తీక మాసం చాలా విశేషమైనది.కార్తీకంలో ఎటు చూసినా దీపమే కనపడుతుంది. కార్తీ మాసంలో శివాలయంలో, విష్ణు ఆలయాల్లో దీపాలు పెడతారు. ఇలా పెట్టే దీపాలకు కార్తీక దీపం అని పేరు.

పూజలో ఒక ప్రారంభంగా దీపం వెలిగిస్తాం. దీనికి ఒక పరమార్థం ఉంది. పరమేశ్వరుడు అయిదు జ్ఞానేంద్రియాలు ఇచ్చాడు. కన్ను,చెవి, ముక్కు, నాలుక, చర్మం. సమస్త సుఖాలు ఈ అయిందింటిపైనే ఆధారపడ్డాయి. బ్రహ్మాండంలో ఉన్న ఏ భోగ సాధనం, సుఖ సాధనం కాదు. కార్తీక మాసంలో సూర్యుడు భూ మండలానికి దూరంగా వెళతాడు.

రాత్రి కాలం ఎక్కువగా ఉంటుంది. పగటి కాలం తక్కువగా ఉంటుంది. అందుకే దక్షిణాయనం ఉపాసకులకు ఇష్టమైన కాలం. కార్తీక మాసంలో పూజలు భక్తి శ్రద్ధలతో సాగుతాయి. దీపాలు వెలిగించి, పుణ్యఫలం కావాలని పరమేశ్వరుడిని వేడుకుంటారు. కార్తీ సోమవారం మరీ ప్రశస్తమైనది. అందుకే ఆ రోజుల్లో ఆలయాలు కిక్కిరిసి పోతాయి.

**కార్తీక సమో మాసో సకృతేన సమ యుగమ్**

**వేదసదృశ్యం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్!**

కార్తీక మాసానికి సమానమైన మాసమేదీలేదు. సత్యయుగంతో సమానమైన





యుగమేదీ లేదు.వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి ఇతర నదేది లేదు. కార్తీక మాసం హిందువులకు చాలా పవిత్రమైన మాసం. శివ,కేశవులు(శివుడు, విష్ణువు)ని ఇద్దరిని ఈ మాసంలో హిందువులు పూజిస్తారు. ఈ మాసంలో చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసి ఉంటాడు. కనుక దీనికి కార్తీక మాసమని పేరు. ధార్మిక యోచన, ఆధ్మాత్మిక భావన కలిగిన ప్రజలు ఎవరైనా మతాలకతీతంగా కార్తీక నియమాలను పాటిస్తారు. ఏకభుక్తము (ఒక పూట ఆహారం తీసుకోవడం)నిరాహారంగా ఉండటం,రాత్రి వేళలో దేవాలయాలలో లేదా తులసి వద్ద దీపాలు వెలిగించడం చేస్తారు. కార్తీక మాసంలో వచ్చే శుక్ల,కృష్ణ పక్షాలు రెండిటిలోనూ అనేక ప్రత్యేకతలు కలిగిన రోజులు ఉన్నాయి. ముఖ్యంగా అయ్యప్ప దీక్ష ఈ మసంలోనే ప్రారంభమవుతుంది.

శివ, కేవవులకు ప్రీతికరమైన ఈ మాసంలో దేశం నలుమూలలూ ఉన్న ఆలయంలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర హోమాలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపిన భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడు. అందుకే స్వామికి 'ఆశుతోషుడు'మ అని పేరు వచ్చింది. శివుడు అభిషేక ప్రియుడు.శివునికి అలంకారాలతో, రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తితో శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో ఆయన ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసే వారికి గ్రహ దోషాలు, ఈతి బాధలు ఉండవు. శివుని బిల్వ పత్రాలతో పూజించిన స్వర్గ లోక ప్రాప్తి కలుగుతుందన్నది భక్తుల నమ్మకం. ప్రదోష కాలంలో పరమేశ్వరుడు ఏక కాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమ భాగాన పార్వతి, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరుడుగా దర్శనమిస్తాడు. ప్రదోష కాలంలో శివారాధన, శివ దర్శనం చేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రులు అవుతారు. శివాలయంలో ప్రార్థన,లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్యకార్యాలు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. అష్టోత్తర లింగార్చన, మహాలింగార్చన, సహస్ర లింగార్చన, ఉత్తమ ఫలితాలను ఇస్తాయి. ఈ మాసంలో శివార్చన చేస్తే సంవత్సరం మొత్తం చేసిన ఫలితం వస్తుందన్నది భక్తుల విశ్వాసం. శ్రీ మహా విష్ణువుని తులసి దళాలతో ఈ మాసంలో పూజిస్తే ముక్తిదాయకమని శాస్త్రం చెబుతున్నది. ఈ మాసంలో విష్ణువు దామోదరనామంతో పిలవబడతాడు. కార్తీక దామోదర ప్రీత్యర్థం అని ఈ మాసవ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరి పూజ పుణ్య ప్రదం. సత్యనారాయాన వ్రతం,విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి,విష్ణు అనుగ్రహానికి ఈ మాసం ఉత్తమమైనది. కార్తీ మాసంలో ఏ మంత్ర దీక్ష తీసుకున్నా మంచి ఫలితములు కలుగును. రోజుకో పారాయణ చేయడం శుభకరం. ఈ మాసం మొదటి నుండి సూర్యోదయానికి పూర్వమే నదీ స్నానం చేయడం అత్యంత ఫల ప్రదం. కార్తీ నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది. నదీ జలాలు కొండలలోనూ,కోనలలోనూ,చెట్లూ, పుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే, ఈశ్వరానుగ్రహంతో సౌభాగ్యాన్ని,సకల శుభాలను పొందుతారు. మనమంతా స్నాన విధిని పాటించలేని వారు పుణ్యతిథులలోనైనా స్నానం ఆచరించాలి. కార్తీక మాసం మొదలు నుండి ఆకాశ దీపం ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో ఇంటి పూజా మందిరములోనూ, తులసి సన్నిధిలోనూ ఆలయాలలోనూ దీపారాధన, ఇహ పర సౌఖ్యాలను కలిగ చేస్తుంది. ఈ మాసం దీపారాధనకి ప్రశస్తం. దీపదానమందు ఆవు నెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఏకాదశి అత్యంత విశేషమైనది. ఈ మాసంలో వచ్చే ఉత్థాన ఏకాదశి, కార్తీక శుద్ధ ద్వాదశి, కార్తీక పౌర్ణమి లాంటి రోజులు ప్రశస్తమైనవి. కార్తీక మాసంలో సూర్యుడు తులా సంక్రమణంలో ప్రవేశించగానే గంగానది ద్రవ రూపం ధరించి సమస్త నదీ జలాలలో చేరుతుంది. ఇట్టి జలాశయాలలో విష్ణువు వ్యాపించి ఉంటాడు. కనుక కార్తీక స్నానం చేసిన వారి పుణ్యం చెప్పనలవికాదు. నదీ స్నాన, జపాదులను ఆచరించేవారు అక్షయమైన అశ్వమేధ ఫలాన్ని పొందుతారని విశ్వాసం. స్త్రీలు గాని, పురుషులు గాని కార్తీక మాసంలో తప్పనిసరిగా ప్రాత: స్నానం ఆచరించాలనీ, కార్తీక మాసపు సాయంకాలం శివాలయాలలోగానీ, వైష్ణవ ఆలయంలో గానీ దీపారాధన చేయడం వలన అనంతమైన ఫలం లభిస్తుంది.శివాలయ గోపుర ద్వార, శిఖరాలయందుగానీ, శివాలయ సన్నిధిని గానీ దీపారాధన చేయడం వలన అన్ని పాపాలు అంతరించిపోతాయి. కార్తీకంలో శివాలయంలో ఆవు నేతితోగాని, నువ్వుల నూనెతో గాని, ఆఖరికి ఆముదంతోగానీ దీప సమర్పణ చేస్తే వారు అత్యంత పుణ్యవంతులౌతారని, నెల పొడగునా చేసిన వాళ్ళు జ్ఞానులై తద్వారా మోక్షాన్ని పొందుతారని పండితులు చెప్పారు. పూర్వ జన్మార్జితాలైన పాపాలన్నీ కూడా కార్తీక వ్రతం వలన హరించుకుపోతాయి. కార్తీకంలో వచ్చే ప్రతి సోమవారం నాడు పగలు ఉపవసించి, రాత్రి నక్షత్ర దర్శనానంతరం భోజనం చేస్తూ ఆ రోజంతా భగవద్ధ్యానంలో గడిపేవాళ్ళు తప్పక శివ సాయుజ్యాన్ని పొందుతారని విశ్వాసం.

## ఉసిరి విశిష్టత

కార్తీక మాసంలో శ్రీ మహా విష్ణువు స్వరూపంగా భావించి ఉసిరి చెట్టు క్రింద కాయలతో దీపారాధన చేసే వారిని చూడడానికి యమునికి కూడా శక్తి చాలదట. కార్తీ మాసంలో వచ్చే సోమ,శనివారాల్లో శ్రీ మహా విష్ణువును ఉసిరితో అభిషేకిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. ఇంకా ఉసిర చెట్లు ఉన్న తోటలో వన భోజనాలు చేస్తే వారి మహాపాతకాలు సైతం తొలగిపోతాయి. ఉసిరి ఔషదీ గుణములు కలది. కనుక వన భోజనాల వలన ఆరోగ్యం చేకూరుతుంది. ఉసిరిపూజ వలన లక్ష్మీదేవి భక్తుల ఇళ్ళలో స్థిర నివాసం ఏర్పరుచుకుంటుందని, కార్తీక మాసంలో స్నానాలు, దీపారాధన,జాగరణ, తులసి, ఉసిరి పూజల వలన, ధన, ఫల, భూదానాల వలన పుణ్యఫలం లభిస్తుందని రుషులు ఉవాచించారు. ఈ కార్తీక మాసంలో పితృ తర్పణ పూర్వకంగా ఎన్ని నువ్వులయితే విడువబడుతున్నాయో అన్ని సంవత్సరాల పాటు పితృ దేవతలు స్వర్గంలో నివసిస్తారని విశ్వాసం. యజ్ఞ యాగాదుల కన్నా కార్తీక వ్రతం వలన గొప్ప పుణ్యం లభిస్తుంది. కార్తీక మాసంలో శివ కేశవులను ఎక్కడైతే పూజిస్తారో అక్కడ భూత, పిశాచ, గ్రహ గణాలుదూరంగా ఉంటాయి. శివుడ్ని ఆయనకు ప్రీతికరమైన జిల్లేడుపూలతో పూజించితే దీర్ఘాయుష్కులై మోక్షాన్ని పొందుతారు. శుద్ధ ద్వాదశి నాడు శివునికి మారేడు దళాలతో, జిల్లేడు పూలతో విష్ణువుకు తులసీ దళాలతో, జాజిపూలతో పూజ అత్యంత శ్రేష్టమని శాస్త్రం పేర్కొంది.



---

## ఎంపీల వేతనాలు 100శాతం రెట్టింపు!

**న్యూఢిల్లీ :** త్వరలోనే ఎంపీల వేతనాలు భారీగా పెరిగే అవకాశాలున్నాయి. పార్లమెంటు సభ్యుల జీతాలు 100 శాతం రెట్టింపు చేసేందుకు కేంద్రం ముందడుగేసింది. ఇప్పటి వరకు ఉన్న మూల వేతనం రూ. 50 వేలను రెట్టింపు చేయడానికి ప్రధాని కార్యాలయం ఆమోదముద్ర వేసింది. బీజేపీ ఎంపీ యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని జాయింట్ కమిటీ చేసిన సూచనలకు ప్రధాని కార్యాలయం అంగీకారం తెలిపింది. మూల వేతనాలే కాకుండా ఎంపీలకు కల్పించే అలవెన్సులు కూడా పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, రాష్ట్రపతి నెలవారీ వేతనం రూ.1.50 లక్షల నుంచి రూ.5 లక్షలకు, గవర్నర్ వేతనం రూ.1.10 లక్షల నుంచి రూ.2.5లక్షలకు పెంచేందుకు కేంద్రం యోచన చేస్తోంది.

## ఆర్టికల్చర్ శాఖకు రూ.17.21 కోట్లు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** వ్యవసాయ శాహాకార శాఖకు రూ.17.21 కోట్లను మంజూరు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 742 నెంబరు జీవోను విడుదల చేసింది. ఈ నిధులను ఆర్టికల్చర్ విభాగానికి కేటాయించారు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ బడ్జెట్ నిధులను కమిషనర్ కోరిన నేపథ్యంలో మంజూరు చేస్తున్నట్లు వ్యవసాయసహకార శాఖ ఎక్స్ ఆఫిషియో సెక్రటరీ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు.

## కర్బన్ ఉద్గారాలను తగ్గించేందందుకు రైల్వే కసరత్తు

**న్యూఢిల్లీ :** కర్బన్ ఉద్గారాలను తగ్గించేందందుకు రైల్వే శాఖ కసరత్తు ప్రారంభించింది. శిలాజ ఇంధనంపై ఎక్కువగా ఆధారపడకుండా ట్రాకుల విద్యుదీకరణ, సౌర, పవన శక్తులు పెంచుకునేలా పటిష్ట ప్రణాళికలను రూపొందించుకుంది. 2020 నాటికి 1000 మెగావాట్ల సౌరశక్తి, 200 మెగావాట్ల పవనశక్తిని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రైల్వే బోర్డు సభ్యులు ఏకే కపూర్ తెలిపారు. ప్రస్తుతం అవుతోంది. ప్రధాన రైలు మార్గాల విద్యుదీకరణ ద్వారా కర్బన్ ఉద్గారాలు తగ్గుతాయని అధికారి వెల్లడించారు. డీజిల్ ఇంజన్ల స్థానంలోకి ఎలక్ట్రికల్ ఇంజన్లను ప్రవేశపెట్టేందుకురద్దీగా ఉంటే మార్గాలను దాదాపుగా విద్యుదీకరించాలని నిర్ణయించినట్టు తెలిపారు. దీంతో కర్బన్ ఉద్గారాలు తగ్గడమే కాకుండా డీజిల్ దిగుమతి వ్యయం తగ్గుతుందని కపూర్ చెప్పారు. ఇప్పటికే 70 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్థానంలోకి ఎలక్ట్రో లోకోస్‌ను ప్రవేశపెట్టామన్నారు. దీంతో దాదాపు రూ.200 కోట్ల మేర డీజిల్ వినియోగాన్ని తగ్గించగలిగినట్టు తెలిపారు. 2020 నాటికి 24 వేల కిమీల పొడవుగల మార్గాన్ని విద్యుదీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. 'డికార్బనైజేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేస్- మిషన్ ఎలక్ట్రిఫికేషన్' అంశంపై అంతర్జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 2020 నాటికి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న లక్ష్యసాధన కోసం భాగస్వాముల నుంచి సలహాలు, సూచనలను సేకరించనున్నారు. వచ్చే ఐదేళ్లకుగానూ పెట్టుబడులు పేట్టేందుకు భారతీయ రైల్వే ఆకర్షణీయమైన గమ్యమని ప్రాజెక్టు చేస్తారు. విధానాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ వినూత్నత, కర్బన ఉద్గారాలు తగ్గించేందుకు ఆర్థిక నమూనా తదితరాలపై సదస్సులో చర్చిస్తారు.

## 10 నుంచి రెవెన్యూ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాష్ట్రంలోని అన్ని భూముల వివరాలను ఒకేచోటకు చేర్చి ల్యాండ్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ప్రత్యేకంగా ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేయనున్నారు. రెవెన్యూశాఖలో సంస్కరణలు తెచ్చేదిశగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 10 నుంచి అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్‌లను ప్రారంభించనున్నారు. మీసేవ ద్వారా వచ్చేదరఖాస్తులను ఫస్ట్ ఇన్-ఫస్ట్ అవుట్ పద్ధతిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. వీఆర్వో నుంచి జిల్లాస్థాయి అధికారుల దాకారెవెన్యూ సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఇక నుంచి గట్టి నిఘా ఉంచాలని నిర్ణయించారు. ఎప్పటికప్పుడు ఉన్న తాధికారులు క్షేత్రస్థాయి సమస్యలపై సమీక్షలు నిర్వహించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు చేస్తున్న తప్పిదాలకు ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతుందనే విషయాన్ని గుర్తించారు. దీంతో సర్కారు ఇచ్చిన లక్ష్యలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్దేశిత గడువులోగా ప్రభుత్వం ప్రత్యేక యంత్రాగాన్ని ఏర్నాటు చేసింది. రెవెన్యూ రికార్డుల్లో భూయజమానులు లేదా లబ్ధిదారుల వివరాల నమోదు విషయంలో ఆర్డీవోలు, ఎంఆర్‌వోలు, ఆర్ఐలు, వీఆర్‌వోలు పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి రావడం జరిగింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేఈకృష్ణమూర్తి అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించి అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా లైసెన్సు కలిగి సర్వేయర్ల వ్యవస్థను కూడా పూర్తిస్థయిలో వినియోగించకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి మండలంలోని కొన్ని గ్రామాలను లైసెన్సులు ఉన్న సర్వేయర్లకు అప్పగించారు. సర్వేతతంగాన్ని భూముల రిజిస్ట్రేషన్లకు ముందే పూర్తి చేయాల్సిందిగా పేర్కొన్న ప్రభుత్వం ఇందుకోసం పైలెట్ ప్రాజెక్టుగా ఒక జిల్లాను ఎంపిక చేసుకుంది. మీ-భూమి పోర్టల్‌లో ఉన్న భూముల వివరాలపై రైతులకు ఏమైన అభ్యంతరాలు ఉంటే వాటిపై ఫిర్యాదు చేసేందుకు అవకాశంకల్పించారు. కాగా రెవెన్యూశాఖలో డాటెడ్ ల్యాండ్స్ సమస్య ప్రబలంగా ఉంది. త్వరలోనే దీనికి సంబంధించి అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకుని పరిష్కరించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది.

## భారత్-పాక్ దౌత్య యుద్ధం



**న్యూఢిల్లీ :** భారత్-పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలను మరింత బలహీన పడుతున్నాయి. ఇరుదేశాలు తమ దౌత్య సిబ్బందిని తమ దేశాలను తిరిగి రమ్మని ఆదేశించాయి. సరిహద్దుల్లో అలుముకున్న యుద్ధ మేఘాలు ఇప్పుడూ దౌత్య సిబ్బందిని కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఆయాదేశాల సిబ్బంది గూఢచారులుగా వ్యవహరిస్తున్నారనే నెపంతో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. పాకిస్తాన్‌లో ఉన్న భారత హై కమిషనర్‌లో పనిచేస్తున్న రాజేష్ అగ్నిహోత్రి, బల్బీర్ సింగ్‌వెంటనే రావాల్సిందిగా భారత్ ఆదేశించింది. వీరి ఇరువురి చిత్రాలను పాక్ తమ మీడియాలో గూఢచారులుగా చిత్రీకరించడంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ జియో టీవీ చేసిన ఒక ప్రసారంలో అగ్నిహోత్రి భారత్‌కు చెందిన "రా" సంస్థకు చెందిన గూఢచారిగా ప్రకటించింది. బల్బీర్ సింగ్‌ను భార నిఘా సంస్థకు చెందిన వ్యక్తిగా పేర్కొంది. వీరు ఇరువురు మారుపేర్లలతో పాక్‌లో ఉన్నారని, రహస్య సమాచారాన్ని భారత్‌కు ప్రకటించింది. భారత్‌లోని పాక్ హైకమిషన్‌లో పనిచేస్తున్న మహ్మద్ అక్తర్ గూఢచారం చేస్తున్నాడని, విచారించి దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీంతో పాక్, భారత దౌత్య సిబ్బందిని లక్ష్యంగా చేసుకుందని విదేశీ మంత్రుత్వశాఖ పేర్కొంది.

## పోలీసు సేవలకు క్యూఆర్ కోడ్ యాప్

**డీజీపీ ఎన్. సాంబశివరావు**



**రాజధాని ప్రతినిధి-తెనాలి :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోలీసు సేవల్లో నూతన శకానికి శ్రీకారం చుదుతున్నామని ఇది దేశంలోనే ప్రధమమని రాష్ట్ర డీజీపీ ఎన్. సాంబశివరావు క్యూఆర్ కోడ్ యాప్ విధానం ప్రారంభించిన సందర్భంగా అన్నారు. తెనాలిలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసుశాఖ నూతనంగా రూపొందించిన క్యూఆర్ కోడ్‌యాప్ విధానాన్ని రాష్ట్ర డీజీపీ ఎన్. సాంబశివరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజిఎన్. సంజయ్ ఆధ్వర్యంలో క్యూఆర్‌కోడ్ యాప్ విధానంపై డెమో ఏర్పాటు చేశారు. డీజీపీ సూచనల మేరకు స్టేషన్లలో వివిధ కారణాలతో నిలిచిపోయిన వాహానాల సంఖ్యను తగ్గించే ప్రక్రియలో భాగంగా క్యూఆర్ కోడ్ యాప్ విధానం అమలులోకి తెస్తున్నామన్నారు. పోలీసులకు వివిధ నేరాల క్రమంలో పట్టుబడ్డ వాహనాల పూర్తి సమాచారాన్ని క్యూఆర్ కోడ్ యాప్‌లో నిక్షిప్తం చేసే విధానాన్ని ఐజి సంజయ్ వివరించారు. అనంతరం డీజీపీ సాంబశివరావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖ ద్వారా ఈ తరహాలో వినియోగించుకోవడం దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రధమస్థానంలో ఉంటుందని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం జాతీయ సంపద పోలీస్ స్టేషన్లలో వ్యర్థంగా ఉండకూడదనే లక్షయంతో యాప్ విధానాన్ని తీసుకువచ్చామన్నారు. ఆదే సభలో విశిష్ట అతిధిగా పాల్గొన్న సంఘీక సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పోలీసుశాఖ మెరుగైన సేవలు అందించే దిశగా చేసే ప్రయత్నం ఓ శుభపరిణామమన్నారు. ఈ తరహా యాప్ సేవలు పోలీసుశాఖ సద్వినియోగం చేసుకోవడం ఇదే ప్రధమమని, ఆ దిశగా పోలీస్‌శాఖను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటుగా సహచర మంత్రులుగా తమ వంతుసహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ యాప్ విధానాన్ని తెనాలిలో ఆవిష్కరించుకోవడం ఓ శుభపరిణామమని ఇందుకు డీజీపీ స్వయంగా రావడం గుర్తుండిపోయే అంశమని అన్నారు. కార్యక్రమంలో అడిషినల్ డీజీపీ ద్వారకా తిరుమలరావు, రూరల్ ఎస్పీనారాయణ నాయక్, డిఎస్పీ జి.వి. రమణమూర్తి, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందుపల్లిలో రహదారిని ప్రారంభించిన ఎంపి రవీంద్రబాబు

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి శివారు భట్లపాలెం శశికాంత్ వీధిలో రూ.5లక్షల ఎంపి లాండ్స్‌తో నిర్మించిన రహదారిని పార్లమెంటు సభ్యులు ఎంపి పండుల రవీంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.చంద్రమౌళి, ఇందుపల్లి సర్పంచ్ బి.గోవిందుశెట్టి, ఎం.పోలయ్య, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'మనగుడి' గోడ పత్రిక ఆవిష్కరణ

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** సమాజంలో ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగిఉండి భగవంతునిపై భక్తిభావం పెంచుకోవాలని అమలాపురం ఆర్డీవొ జి.గణేష్‌కుమార్ సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం , హిందూ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే 8వ విడత మనగుడి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీవొ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంతో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజ శ్రేయస్సుకు ప్రతిఒక్కరూ సన్మార్గంలో పయనించి, బాధ్యత కలిగిన పౌరులుగా మెలగుతూ భగవంతునికి కృపకు పాత్రులు కావాలన్నారు. తదుపరి జిల్లా ధర్మప్రచార మండలి సభ్యులు జిజె.నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మనగుడి కార్యక్రమాన్ని 160 దేవాలయాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కార్తీకమాసంలో ఈ నెల 11వ తేది నుండి 14 వరకు మనగుడి మహోత్సవం శివాలయంలో జరుగుతుందని సిద్ధాంతి బొక్కా సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార మండలి సభ్యులు ఆర్.సింహాచలం, దొమ్మేటి ప్రభాకరరావు, జి.అచ్యుతరామయ్య, పి.చిదానందమూర్తి, కె.నాగమణిరావు, పి.శ్రీరామచంద్రమూర్తి, చి.సూర్యకిరణ్, డి.శ్రీనివాసరావు, ఎస్.సూర్యభాస్కరరావు, నక్కా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లేకుండా పొలం ఎలా కొలుస్తారు..?

**రాజధాని ప్రతినిధి-రాయపూడి :** సాగు భూములు ఫలానా రైతులకు చెందినవి అనే విషయం పరిగణలోకి తీసుకోకుండా అధికారులు ఇష్టానుసారంగా భూముల విస్తర్ణం కొలిచిమీకు ఇంతే ఉందని చెబితే సరిపోతుందా... సంబంధిత రైతులు లేకుండా పొలం ఎలా కొలుస్తారంటూ తుళ్ళూరు మండలం రాయపూడి లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో రైతులు అధికారులపై ధ్వజమెత్తారు. తుళ్ళూరు మండలం రాయపూడిలో ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర భూసేకరణ, సామాజిక ప్రభావం అంచనా అధ్యయనంపై ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు జరిగింది. భూములు సమీకరించే సమయంలో సామాజిక ప్రభావంపై అధ్యయనం చేయాల్సి ఉండగా, రెండేళ్లు గడిచిన తర్వాత అధ్యయనం అంటూ సదస్సులు నిర్వహించడం సబబేనా అని అనుమోలు గాంధీ అనే రైతు అధికారులను ప్రశ్నించారు. అధికారులు ఇష్టానుసారంగా చేసుకుపోతున్నారని రైతులకు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని వాపోయారు. లంకభూముల విషయాన్ని ఇంత వరకు తేల్చలేకపోయారని, అటు పంటలేక, ఇటు పనులు లేక ఇబ్బందులు పడుతున్నా అసైన్డ్ రైతుల గోడు వినే నాథుడులేరని ఎస్సీ రైతులు చెప్పారు. లంక భూముల్లో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగుచేస్తుంటే, వారి భూములను యజమానులు లేకుండా కొలతలు తీసి సగానికి సగం మాత్రమే భూమి ఉందని రికార్డుల్లో నమోదు చేస్తున్నారని మల్లెల శేషగిరిరావు అనే రైతు చెప్పారు. దీంతో మనోధైర్యం కోల్పోయిన రైతులు అయినకాడికి అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. ఇందులో అధికారుల పాత్ర కూడా ఉందని ఆరోపించారు. సర్వే చేసేటప్పుడు ఎఫ్ఎంబీ (ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్) లేకుండా సర్వే ఎలా చేస్తారంటూ ధ్వజమెత్తారు. దీనిపై డిప్యూటీ కలెక్టరు ఏపీ సీఆర్‌డీఏ భూ వ్యవహారాల అధికారి మురళి మాట్లాడుతూ రైతులు విన్నవించిని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయపూడి కాంపిటేటివ్ అధికారులు ఉమాదేవి, దొర, సర్పంచి రెంటపల్లి నాగమణిమ్మ, రైతులు పాల్గొన్నారు.



రాయపూడి రైతుల మండిపాటు

## శ్రీభగవాన్ పెదబాలయోగీశ్వరుల 86వ జయంతి



**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** ముమ్మిడివరంలో శ్రీభగవాన్ పెదబాలయోగీశ్వరుల 86వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలయోగీశ్వరుల తపో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతం, గోపూజలను బాలయోగీశ్వరుల జన్మస్థలంలో నిర్వహించారు. అలాగే సమాధి మందిరం వద్ద కూడా పూజలు జరిపారు. భారీ అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం బాలయోగీశ్వరుల చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు బాలయోగీశ్వరుల వారిని దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. వైసిపి పార్లమెంట్ పరిశీలకులు వి. బాబ్జీ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజివేమా, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ, యాళ్ల దొరబాబు, కాశి బాలమునికుమారి, జిన్నూరి బాబి, ఈవో భూపతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పసిడి భూముల పందేరం

**కర్నూలు :** ఫ్యాక్షన్‌కు నిలయమైన రాయలసీమలో ఇక పట్టిందంతా బంగారమే. రాళ్లసీమగా మారిన రాయలసీమ మళ్ళీ పసిడి కాంతులతో కళకళలాడనుంది. ముఖ్యంగా కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేయనున్న రతనాలు, వజ్రాలు, బంగారు, ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతో వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా వివిధ సంస్థలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సమాయత్తమవుతున్నాయి. దీంతో కర్నూలు జిల్లా పారిశ్రామిక హబ్‌గా మారనుంది ఓర్వకల్లు సమీపంలోని గుట్టపాడులో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సమారు వెయ్యి ఎకార్లలో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా 20వేల మందికిపైగా స్థానికులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.అందులో భాగంగా మొదటిఇ విడతగా ప్రభుత్వం 370 ఎకరాలు కూడా కేటాయించింది. త్వరలో పరిశ్రమకు కావాల్సిన మిగతా భూమిని కూడా కేటాయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 2018లో ఉత్పత్తులు ప్రారంభించేందుకు గాను జయరాజ్ ఇస్పాత్ కంపెనీతో 3000 కోట్ల రూపాయలతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడంతో అందుకుగాను మొదటి దశగా370.39 ఎకరాలు భూమిని కేటాయిస్తూ ఎపిఐఐసికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఒక్కో ఎకరం భూమిని3.5 లక్షల రూపాయల చొప్పున సంస్థకు అప్పగించనున్నారు.మరో 600 ఎకరాలను రెండు మూడు దశల్లోకేటాయించనున్నారు.



కొలిమిగుండ్ల సమీపంలో సిమెంటు పరిశ్రమ, తంగడంగ గ్రామ సమీపంలో మెగా ఫుడ్ పార్క్ వంటి పరిశ్రమలు ఏర్పాటుకు భారీగా సన్నాహాలు జరుగుతున్నాయి. అలాగే కర్నూలు జిల్లాలో వెనుకబడిన పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బంగారు, వజ్రాల నిక్షేపాలు ఉండడంతో ఆయా ప్రాంతాలలో బంగారు తవ్వకం పనులు చేపట్టేందుకు ఆస్ట్రేలియాకు చెందిన జియోమైసూర్ కంపెనీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ పగిడిరాయి, జొన్నగిరి, బొల్లవాని పల్లె గ్రామాలలో సర్వే నిర్వహించి,హెవీ మిషన్లతో డ్రిల్లింగ్ పనులు చేపట్టింది. ఈ ప్రాంతంలో బంగారు, వజ్రాల గనులు ఉన్నట్లు పరిశోధనలో వెల్లడి

- బంగారు తవ్వకాలకు ఆస్ట్రేలియా కంపెనీ సన్నాహాలు
- భూములు కోల్పోతున్నామన్న భయంతో రైతులు

కావడంతో వచ్చే నవంబర్ నుండి తవ్వకం పనులు చేపట్టనుంది. సుమారు 1498 ఎకరాల విస్తీర్ణంలో ఈ గనులున్నట్లు గుర్తించిన జియోమైసూర్ కంపెనీ, ముందుగా రైతులతో సమావేశం కానుంది. అయితే రైతులు తమ భూములు శాశ్వితంగా కోల్పోవాల్సి వస్తున్నందున తమ భూములకు పంట నష్టం అధికంగా చెల్లించాలని ఆయా ప్రాంతాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. మొదట2013లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఈ ఏడాది నవంబరు 7 తేదీతో లీజు గడువు ముగుస్తుంది. ఆ తర్వాత పనులు చేపట్టాల్సి ఉంది. దీంతో త్వరలో రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారంపై కంపెనీ సమావేశం నిర్వహించాల్సి ఉంది. జాతీపిత మహాత్మా గాంధీ మనువడు తుషార్ గాంధీ ఈ కంపెనీకి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే రైతులకు నష్టపరిహారం చెల్లించే విషయంపై అన్యాయం జరుగుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది బడానేతలు తమకు రావాల్సిన పరిహారాన్ని రాకుండా అధికమొత్తాన్ని మెక్కేస్తూ, కేవలం కొద్ది మొత్తం మాత్రం చెల్లించే విధంగా చేస్తున్నారు. మెట్ట భూములకు ఎకరాకు 30 నుండి35 లక్షల రూపాయలు చొప్పున చెల్లించాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంస్థాగత ఎన్నికల రాష్ట్ర కన్వీనర్‌గాచినరాజప్ప

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికల రాష్ట్ర కన్వీనర్‌గా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నియమించారు. ఈమేరకు టిడిపి జిల్లా కార్యాలయానికి రాష్ట్రశాఖ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ కమిటీలో ఎంఏ షరీఫ్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మల రామానాయుడు, వర్ల రామయ్య, రెడ్డి సుబ్రహ్మణ్యం, డాక్టర్ బివి.జయనాగేశ్వరరెడ్డి సభ్యులు కాగా ఏవి రమణ సమన్వయకర్తగా వ్యవహరించారు. తనను సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికల నిర్వహణ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నియమించినందుకు చంద్రబాబుకు చినరాజప్ప కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడలో టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం నుంచి అల్లవరం నియోజకవర్గంలో ఒక సామాన్య కార్యకర్తగా తాను పనిచేశానన్నారు. అంచెలంచెలుగా పార్టీ వివిధ పదవుల్లో నియమించగా పదవులకు, పార్టీని బలోపేతం చేసేందకు కృషిచేశానన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రతి రెండేళ్లకోసారి సంస్థాగత ఎన్నికలు నిర్వహించి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో కార్యవర్గాలను ఏర్పాటుచేసే ఒక పార్టీ టిడిపి అన్నారు. రాష్ట్రంలో 2014-16 సంవత్సరాలకుగాను 54లక్షల సభ్యత్వ నమోదు జరిగిందన్నారు. 2016-18 నాటికి మరో 20శాతం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. టిడిపి విధానాల పట్ల అవగాహన ఉన్న ప్రతి



హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప

ఒక్కరూ రూ.100 చెల్లించి సభ్యత్వం పొందవచ్చన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనల మేరకు, పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు చేపడతామన్నారు.

రాష్ట్రస్థాయి కన్వీనర్‌గా చినరాజప్ప ఎంపిక కావడం పట్ల జిల్లాలోని టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కాకినాడలోని ఆ పార్టీ కార్యాలయంలో చినరాజప్పకు పలువురు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టిడిపి కాకినాడ నగరశాఖాధ్యక్షుడుగ నున్న దొరబాబు, జిల్లా కార్యాలయ సమన్వయ కార్యదర్శి మందాల గంగాసూర్యనారాయణ, నాయకులు నిమ్మకాయల జగ్గయ్యానాయుడు, జిలానీ, సయ్యద్ తదితరులు ఉన్నారు.

## నాక్ బృందం పర్యటనకు సమాయత్తం

- భవనాలకుమరమ్మతులు,
- రంగులద్దటంపై దృష్టి
- కారిడార్,తరగతి గదుల్లో కొత్త
- లైట్లకు సన్నాహం
- నామినేషన్ పద్దతిలో పనులకు శ్రీకారం

**రాజధాని,ప్రతినిధి -గుంటూరు :** నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(నాక్) బృందం పర్యటనకు ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం సమాయత్తమవుతోంది. ఈ మేరకు ఏర్పాట్లలో విశ్వవిద్యాలయం నిమగ్నమైంది. విశ్వవిద్యాలయాన్ని నాక్‌బృందం ఈ ఏడాది డిసెంబరు 5 నుంచి 7 వరకు సందర్శించనుంది. విశ్వవిద్యాలయంలోని బోధన, పరిశోధన రంగాలతో పాటు మౌలిక సదదుపాయాలు, బ్యూటిఫికేషన్‌ను బృందం పరిశీలించనుంది. దీంతో విశ్వవిద్యాలయం విభాగాలకు మరమ్మతులు నిర్వహించి

రంగులద్దటంపై ఉన్నతాధికారులు దృష్టిసారించారు. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయం భవనాల గోడలకు అంటించి ఉన్న వాల్‌పోస్టర్లు, పాత సున్నంను తీసివేసే పనులను ఆరంభించారు. వాణిజ్యభవన్ తదితర విభాగాలలో కారిడార్ నేలమట్టం పగిలిపోవడంతో వాటిని తొలగించి కొత్తగా రాళ్ళు వేసే పనులకు శ్రీకారం చుట్టారు. మరుగుదొడ్లను బాగుచేయించి పరిశుభ్రంగా ఉంచటంపై దృష్టిసారించారు. ఈ పనులన్నీ నిర్వహించుటకు విశ్వవిద్యాలయం కొంత నిధులను కేటాయించింది. ఇంజనీరింగ్ విభాగం వారు నామినేషన్‌ల విధానంలో ఈ పనులను పూర్తిచేయాలని నిర్ణయించారు. అలాగే తరగతి గదులు, కారిడార్‌లలో లైట్లు సక్రమంగా వెలగటంలేదు. పాడైన లైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవాటిని వేసేందుకు సిద్ధమవుతున్నారు. నాక్ బృందం పర్యటన తేదీ దగ్గర పడే సమయానికి విశ్వవిద్యాలయం భవనాలకు మరమ్మత్తులు పూర్తిచేసి రంగులద్ది అందంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో వర్కిటీ యంత్రాంగం ముందుకు వెళుతోంది.విభాగాల అభివృద్ధి వివరాలను బోర్డులపై రాసి విభాగాల గోడలకు అమర్చడం తదితర పనులను పూర్తిచేసేందుకు ఒక్కొక్క విభాగానికి రూ.20వేలు మంజూరు చేస్తూ వర్శిటీ యంత్రాంగం నిర్ణయం తీసుకుంది.

## 10వ తేదీన గుంటూరులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవం

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** ఈ నెల 10 వ తేదీన మౌలానా అబుల్ ఆజాద్ 118వ జయంతిని పురస్కరించుకోని గుంటూరులో "స్వాతంత్రోద్యమంలో ముస్లింల పాత్ర"అన్న అంశంపై సభ జరగనుంది.లక్ష్మీ పురంలోని కాటన్ అసోసియోషన్ హాలులో జరిగే సభకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కు చెందిన సెంటర్ ఫర్ సైంటిఫిక్ సోషలిజం ప్రొఫెసర్ ఎన్. అంజయ్య అధ్యక్షత వహించనున్నారు. కేంద్రియ విశ్వవిద్యాలం చరిత్ర ఉపన్యాసకులు అట్లూరి మురళి, చరిత్ర కారులు , సీనియర్ జర్నలిస్టు సయ్యద్ నజీర్ అహ్మద్, ప్రముఖ కవి ఖాదర్ మొహియుద్దీన్‌తో పాటు మాజీ మంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ పాల్గొంటారు. కార్యక్రమాంలో ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ యమ్‌డి. హిదాయత్‌ను సన్మానించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## చంద్రన్న బీమాలో 18.19 లక్షల మంది చేరిక

### గళ్లా రాము

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రన్న బీమా పథకానికి అనూహ్య స్పందన లభిస్తోందని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గళ్లా రాము అన్నారు. ఈ ఏడాది జూలై 6వ తేదిన ప్రారంభమైన నమోదు కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 31నాటికి జిల్లావ్యాప్తంగా 18.19 లక్షల మంది ప్రజాసాధికార సర్వే ద్వారా చంద్రన్న బీమాలో చేరినట్లు తెలిపారు. అమలాపురం రూరల్ గున్నేపల్లి అగ్రహారంలో మురుగులమ్మ కొబ్బరి ఒలుపు కార్మిక సమావేశం స్థానిక అమ్మవారి ఆలయం వద్ద జరిగింది. మామిడిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్మికసంఘ సమావేశానికి రాము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గాంధీ జయంతి రోజు నుంచి చంద్రన్న బీమా అమలులోకి వచ్చిందన్నారు. ప్రమాదవశాత్తూ మరణించినా, అంగవైకల్యం సంభవించినా ఆ కుటుంబానికి రూ.5లక్షలు బీమా వర్తింపజేస్తారన్నారు. అసంఘటిత రంగాల్లో



ఉన్న రెండు కోట్ల మంది కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో సిఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. బీమాలో నమోదైన సభ్యులెవరైనా మరణిస్తే వెంటనే 155214 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. అలాగే కొబ్బరి కార్మికులంతా విధిగా బీమాలో చేరాలని ఆయన సూచించారు. బీమాలో చేరిన కుటుంబాల్లోని విద్యార్థులకు 2017 ఫిబ్రవరిలో ఉపకార వేతనాల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ముమ్మిడివరపు ఏడుకొండలు, కాంగ్రేగుల సాయిబాబు, యార్లగడ్డ వెంకట్రావు, యార్లగడ్డ రామకృష్ణ, ముమ్మిడివరపు వెంకటరెడ్డి, నాగళ్ల శ్రీను, ఉందుర్తి బాలాజీ, ముమ్మిడివరపు సత్యనారాయణ, ముమ్మిడివరపు గణేష్, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, నాగళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే.. గడప గడపకూ వైఎస్సార్‌సీపీ



వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బత్తులకిషోర్

**రాజధాని ప్రతినిధి, (తుళ్లూరు) :** ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే గడప గడపకూ వైఎస్సార్‌సీపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బత్తుల కిషోర్ చెప్పారు. తుళ్ళూరులో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అలవికాని వాగ్ధానాలు చేశారని వాటిని అమలుచేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని వడ్డమాను బోరుపాలెం తదితర గ్రామాల్లో గడపస గడపకూ వైఎస్సార్‌సీపీ కార్యక్రమాన్నీ నిర్వహించడం జరిగిందన్నారు. తుళ్ళూరు ప్రాంతాన్ని ప్రభుత్వం రాజధానిగా ప్రకటించి గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించిందని కానీ వాస్తవంలో ఆ విధంగా జరగడంలేదన్నారు. ఇప్పటికి అనేక గ్రామాల్లో తాగు నీరు, వైద్య సౌకర్యం, సరైన రహదారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలి ప్రజలు అల్లాడుతుంటే సరైన వైద్యం అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉన్నారు. తుళ్ళూరులో 30 పడకల ఆసుపత్రికి ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారని కానీ నిర్మాణ పనులు ఎప్పటికి మొదలవుతాయో తెలియని దుస్థితి దాపరించిందన్నారు.108 వాహనం సైతం లేక అత్యవసర పరిస్థితిలో వైద్యం అందడం లేదన్నారు.రాజధాని 29 గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ఒక్కొక్క గ్రామానికి సీఆర్‌డీఏ నిధులు రూ.25 లక్షలతో పాటు ఎన్.ఆర్.జి.యస్. నిధులు మరో రూ.25.లక్షలు ఇవ్వడం జరుగుతుందని మంత్రులు చెప్పారని ఆయన గుర్తు చేశారు. అయితే అత్యధిక గ్రామాలకు ఇప్పటికి నిధులు మంజూరు కాలేదన్నారు.కృష్ణానదికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికి మందడం, వెలగపూడి తదితర గ్రామాలకు పూర్తి స్థాయిలో మంచి నీళ్ళు అందని దుస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గడప గడపకూ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుందన్నారు. రాజధాని అంశాలను ప్రస్తావిస్తూ రైతులకు ప్లాట్లు పంపిణీలో పారదర్శకత లోపించిందన్నారు.గ్రామ కంఠాల సమస్యను ప్రభుత్వం ఇప్పటికి పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు.

## హిందూ ధర్మ ప్రచారానికి రూ.200 కోట్లు కేటాయించాలి

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** రాష్ట్రంలో హిందూ ధర్మ ప్రచారానికి అధిక నిధులు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చేయూత నందించాలని భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు.2015-16 సంవత్సరానికి గాను తిరుమల తిరుపతి దేవస్థానానికి భక్తుల ద్వారా రూ.1120.69 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. వివిధ భక్తి సంబంధమైన సంక్షేమ కార్యక్రమాలకు ఆ నిధులను వినియోగిస్తున్న తరుణంలో హిందూ ధర్మ ప్రచారానికి కేవలం రూ.82 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు ఎండోమెంట్ శాఖ తెలియజేయడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని రూ.200 కోట్లకు పెంచి హిందూ దేశంలో ఉన్న మన రాష్ట్రంలో హిందూ ధర్మ ప్రచారానికి ప్రభుత్వం తనవంతుగా సహకరించాలన్నారు. రాష్ట్రంలోని శ్రీశైలం, విజయవాడ, సింహాచలం ప్రాంతాల్లో వేద పాఠశాలలు నిర్వహిస్తున్నారన్నారు. అలాగే రాజమహేంద్రవరం, రాయలసీమ, ఉత్తరాంధ్రలోని కొన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాలలో వేద పాఠశాలలను నిర్వహించ డానికి, వేదం అధ్యయనానికి, వేద పండితుల జీతభత్యాలకు టీటీడీ ద్వారా నిధులు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి చొరవ చూపాలన్నారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో వేద పండితుల పోస్టుల కోసం ప్రకటన జారీ చేయడం జరిగిందని, అనేక మంది అర్హులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఆ ఉద్యోగాలను భర్తీ చేయాలేదన్నారు. అలాగే ఒంటిమిట్ట దేవాలయ నిర్వహణకు టీటీడీ రూ.100 కోట్ల నిధులను కేటాయిస్తామని ప్రకటించడం జరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత ఒంటిమిట్ట ఆలయ ఆదాయం పెరిగినప్పటికీ ఇంతవరకు టీటీడీ ఆ నిధులను కేటాయించలేదన్నారు. దీనితో ఒంటిమిట్ట ఆలయంలో కనీస మౌలిక సదుపాయలు కరువై వేలాదిగా తరలి వస్తున్న భక్తులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే టీటీడీ ప్రకటించిన నిధులతో రామాలయంలో మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



బీజేపీ ఎమ్మెల్సే సోము వీర్రాజు.


## మోహం మొత్తింది..

**రాజధాని ప్రతినిధి, (తుళ్లూరు) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్నారని ఊదం గొడుతున్నా ప్రజల్లో స్పందన కరువైంది. గతంలో తుళ్లూరు ప్రాంతం వస్తున్నారంటే ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూచేవారు. ఏదైనా పార్టీ కార్యక్రమంకు సంబందించి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన సందర్భంలోనూ,ఎన్నికల ప్రచారంలో భాగం గానో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆయనను చూచేందుకు జనం ఆసక్తి కనబరిచేవారు. కానీ ఇప్పుడు పరిస్తితి మారింది. తుళ్లూరును రాజధాని ప్రాంతంగా ప్రకటించాక ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తరచూ ఈ ప్రాంతానికి వస్తుండడంతో జనంలో ఆయనను చూడాలన్న ఆసక్తి క్రమేపి తగ్గుతోందన్న అభిప్రాయం రాజధాని ప్రాంత ప్రజల్లో వ్యక్తం అవుతుంది.ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటుచేసి రాజధానిలో జరుగుతున్న కార్యక్రమాలకు రావాలంటూ మైకులలో ప్రచారం చేసినప్పటికీ ఆశించినమేరకు స్పందన లభించడం లేదు. డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలకు ముఖ్యమంత్రి వస్తున్న ప్రతి సందర్భంలోనూ కార్యక్రమానికి రావాలంటూ హుకుం జారీ చేస్తున్నప్పటికీ వారిలో సైతం సానుకూలత వ్యక్తం కావడంలేదు." ఎప్పుడన్నా ఒకటి అర కార్యక్రమాలకు రావాలంటే సబబుగా ఉంటుంది కాని, ముఖ్యమంత్రి వచ్చిన ప్రతీ సారి హాజరు కావాలంటే ఇబ్బందిగా ఉందంటూ డ్వాక్రా మహిళలు వాపోతున్నారు. రాజధాని, భవన నిర్మాణాల,విట్ శంకుస్థాపన తదితర ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్ళాలంటే కొంత ఇబ్బందిగానే ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మోహం మొత్తిందంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

## ముఖ్యమంత్రి స్వగ్రామంలో పోలీసుల డేగకన్ను

### నాలుగు ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు

**రాజధాని, ప్రతినిధి- విజయవాడ :** విజయవాడలోని వెలగపూడి సచివాలయంతో పాటు క్యాంపు కార్యాలయం కరకట్ట లోని నివాసం వద్ద ముఖ్యమంత్రి భద్రతా కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు మరో అడుగు ముందుకేసి సీఎం స్వస్థలం నారావారి పల్లెలో కూడా పోలీసు బలగాలను నియమించారు. తిరుపతి కేంద్రం సమీపంలోని నారా వారి పల్లె మీదుగా వెళుతున్న వాహనాలను భద్రత నెపంతో జల్లెడపడుతున్నారు. మవోయిస్టు ప్రముఖులు ఆంధ్రా, ఒరిస్సా సరిహద్దులో హతమైన నేపథ్యంలో నిఘా వర్గాలు ముఖ్యమంత్రి భద్రతకు సంబంధించి హెచ్చరించాయి. ఈ నేపథ్యంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ బలగాలు ఆంధ్రప్రదేశ్ పోలీసులు నారావారి పల్లెలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద మోహరించారు. చుట్టూ ఇంటికి రక్షణగా కాపలాగా ఉన్నారు. సంక్రాంతికి బంధువులు, వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు నాలుగు రోజుల పాటు స్వగ్రామంలో గడుపుతారు.ఈ క్రమంలోనే ముందు జాగ్రత్త చర్యగా నారా వారి పల్లెలో 50 మంది పోలీసులను శేషపూర్ వద్ద నలుగురు, రంగం పేట వద్ద 12 మంది పోలీసులను నియమించారు. నారా వారి పల్లెతో పాటు ఆరేపల్లి, రంగం పేట, శేషపురం వద్ద పోలీసు పికెట్లు ఏర్పాడ్డాయి. నారా వారి పల్లెకు నాలుగువైపులా పోలీసు పహారా ముమ్మరమైంది.



## కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ టెండర్ రద్దు

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి-జిఎన్.రావ్ :** కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైనుకు సంబంధించి గౌతమి నదిపై నిర్మించే వంతెన నిర్మాణానికి పిలిచిన టెండర్లు రద్దయిన కారణంగా ఈ అంశంపై తదుపరి చర్యగా రైల్వేశాఖ జనరల్ మేనేజర్ రవీంద్రగుప్తా, చీఫ్ ఇంజనీర్ బ్రహ్మానందరెడ్డిలతో సికింద్రాబాద్‌లో చర్చించడం జరిగిందని అమలాపురం ఎంపి రవీంద్రబాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వంతెన నిర్మాణానికి ఒక్క టెండరు మాత్రమే దాఖలైందని, ఇందులో టెక్నికల్ బిడ్ అర్హత పొందని కారణంగా తిరిగి మారోసారి టెండర్లు పిలిచి డిశంబర్ నెలాఖరుకు ఖరారు చేయనున్నట్లు రైల్వే జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్లు చెప్పడం జరిగిందన్నారు. ఈ టెండర్లలో ఎక్కువ కంపెనీలు పాల్గొనేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని జిఎం, చీఫ్ ఇంజనీర్లు తెలిపినట్లు ఎంపి చెప్పారు. అలాగే కోటిపల్లి గోదావరిలో వివాదాల్లో ఉన్న రైతుల భూములకు సంబంధించి ఇవ్వవలసిన పరిహారంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు ఎంపి రవీంద్రబాబు పేర్కొన్నారు.

## దుర్గమ్మ భూములు ధారాదత్తం

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేలకోట్ల రూపాయల విలువైన విజయవాడ కనకదుర్గమ్మ భూములను కూడా వదలటంలేదని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో బుగ్గన మాట్లాడుతూ రాజధాని ముసుగులో ప్రజాసంపదను విచ్చలవిడిగా బినామీలకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమని చంద్రబాబును హెచ్చరించారు. ఎకరం 12 కోట్లు విలువచేసే భూమిని కేవలం రూ.4 కోట్లకే సింగపూర్ కంపెనీలకు ఎలా కట్టబడతారని ప్రశ్నించారు.ప్రజలకు, ప్రతిపక్షానికి సమాధానాలు చెప్పని చంద్రబాబు కనీసం కాగ్ సంస్థకు, న్యాయస్థానాలకు కూడా సమాధానం చెప్పరా అని నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రులు ఎంతో విలువైన పాలన చేశారని వారి అడుగు జాడల్లో నడిచి మంచి సాంప్రదాయాలను కాపాడాలని సీఎంకు హితవు పలికారు. గతంలో నీలం సంజీవరెడ్డి రోడ్లను జాతీయం చేయగా కోర్టు ఆక్షేపించిందని, ప్రతిస్పందనగా నీలం తన పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. అలాగే నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు 9 మెడికల్ కాలేజిలకు ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వగా, అందులో ఆయనకు కూడా ఒక కాలేజి ఉన్నట్టు విమర్శలు రాగా అందుకు ఆయన రాజీనామాకు సిద్ధపడ్డారన్నారు.



## ఉణుదుర్రులో టీడీపీలోకి వలసలు!

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ఉణుదుర్రు గ్రామంలో జన చైతన్య యాత్ర సందర్భంగా ఉండి ఎమ్మెల్యే శివ సమక్షంలో వైసీపీకి చెందిన ఎస్సీ యువకులు, మహిళలు 20మంది తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈగ్రామంలో ఎస్సీ సామాజిక వర్గం అధికంగా ఉంది. ఎస్సీ సబ్ ప్లాన్‌లో రూ30లక్షల వ్యయంతో ఎస్సీ ఏరియాల్లో సీసీ రోడ్లు నిర్మించినందుకు కృతజ్ఞతగా టీడీపీలో చేరినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు కె సూర్యనారాయణరాజు, మాంద్రు వెంకన్న, మాంద్రు ఆనందకుమార్, ఎంపిటిసి వీరరాఘవులు, నడింపల్లి కనకరాజు, వాసాబత్తుల నిర్మల, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్టీఆర్ కిట్స్ పంపిణీ!



**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్‌సి)లో శిశు సంరక్షా యోజన పథకంలో భాగంగా శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన ఎన్టీఆర్ కిట్స్‌లను పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ కట్టా రామచంద్రుడు(రాంబాబు) పంపిణీ చేసారు. ఈసందర్భంగా చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ శిశు మరణాలను తగ్గించడం కోసం మాతా–శిశు సంరక్షణకు తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ బాద్యతతోనే శిశువుకు తేమ తగలకుండా, ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడం కోసం కిట్స్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. ఈకిట్‌లో బేబి టవల్ ద్వారా శిశువులు పొత్తిళ్ల అనుభూతిని పొందుతారన్నారు. బేబి బెడ్ ఆఫ్ బ్యాగ్ వల్ల బేబి సౌకర్యంగా పడుకోవడం, అలాగే సురక్షితంగా తీసువెళ్లేందుకు దోహదపడుతుందన్నారు. కిట్‌లో తల్లి శిశువును తాకే ముందు, పాలిచ్చే ముందు చేతులను శుభ్రం చేసుకునేందుకు లిక్విడ్ హ్యాండ్ వాష్(సోప్ ద్రవం) ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్ బార్గవ్, సూపర్‌వైజర్ ఎం మాణిక్యం, స్టాఫ్ నర్సు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ నినాదాలకే పరిమితమా....?



**హనుమాన్‌జంక్షన్ రాజధానివార్తలు (కె రమేష్‌బాబు) :** స్వచ్ఛభారత్ నినాదాలకే పరిమితమౌతోందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. హనుమాన్‌జంక్షన్ నూజివీడు రోడ్డులో ఉన్న చికెన్ షాపుల వద్ద వ్యర్థ పదార్థాలు కుళ్ళిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తుంది. దుర్వాసన ఎక్కువగా వ్యాపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. స్వచ్ఛభారత్ అని అధికారులు చెప్పుకోవడం తప్ప ఎక్కడ స్వచ్ఛభారత్ కనబడటం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. చికెన్ వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించడంతో ఆదివారం వస్తే ట్రాఫిక్ ఎక్కువగా నిలిచిపోతుంది. వాహనదారులు, పాదచారులు వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యర్థపదార్థాలు డ్రైనేజిలోకి వెళ్ళడంతో డ్రైనేజిలోని వ్యర్థపు నీరు రోడ్డుపైకి వస్తున్నాయి. రోడ్డుపైన నీళ్ళు నిల్వడంతో పాదచారులు ఇక్కటు పడుతున్నారు. ఈ విషయం గమనించి అధికారులు చికెన్ షాపులకు ఒక స్థలం కేటాయించి చికెన్ షాపులను మళ్ళించి ప్రజల ఆరోగ్యాని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ ధ్యేయం!



కలిగొట్లలో జెండా ఆవిష్కరిస్తున్న ఉండి ఎమ్మెల్యే శివరామరాజు

### ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా పేదరిక నిర్మూలనే ప్రధాన ద్యేయంగా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు స్పష్టం చేసారు. మండలంలోని కలిగొట్ల గ్రామంలో జన చైతన్య యాత్ర జరిగింది. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే శివ, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పార్టీ పతాకాన్ని ఎగుర వేసారు. అనంతరం ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ గ్రామస్తుల చిరకాల స్వప్నంగా అయిన వెంకయ్య–వయ్యేరు కాలువపై వంతెన నిర్మాణాన్ని పూర్తి చేస్తానన్నారు. ఇప్పటికే రూ25లోలతో గ్రామంలోని సిసి రోడ్లు నిర్మించానని, మరో రూ25లక్షల గ్రాంటుతో గ్రామంలోని రోడ్లన్నింటినీ సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలోని ప్రధానమైన ఆర్ అండ్‌బి రోడ్డును బిటీ రోడ్డును పునర్నిర్మించాలని ఈరోడ్డు చెక్కుచెదరకుండా ఉండేందుకు కాలువకు రిటైనింగ్ వాల్‌కు రూ2కోట్లు మంజూరైందన్నారు. అభివృద్ధి పనుల్లో దాతల సహకారం అపూర్వమని అభినందించారు. గ్రామ పార్టీ అద్యక్షులు యశోదకృష్ణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పాటుపడిన ఎమ్మెల్యే శివకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అన్ని కుటుంబాలకు రేషన్‌కార్డులు, అర్హులకు ఫించన్లు, రోడ్లు, మౌళిక సదుపాయాలను కల్పించిన ఘనత ఎమ్మెల్యేదే అన్నారు. ప్రతి ఇంటికీ ట్యాపు కనెక్షన్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఆర్వో ప్లాంటు ద్వారా అందరికీ పరిశుభ్రమైన త్రాగునీరందిస్తున్న చెప్పారు. గ్రామంలో నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం ఎమ్మెల్యే సహకారంతో పూర్తి అయ్యిందన్నారు. మండల పార్టీ అద్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, కాగిత మహంకాళి, ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాల కృష్ణరాజు, ఎంపిపి దలియ లక్ష్మి, మోపిదేవి నాగ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఊరూరా డంపింగ్ యార్డుల నిర్మాణాలు, పుంత రోడ్ల నిర్మాణానికి పక్కా ప్రణాళికతో ఉండి ఎమ్మెల్యే శివ కృషి చేస్తున్నారని అభినందించారు. కూరగాయల విత్తనాలు, మొక్కలు, నీడనిచ్చే చెట్లకు ట్రీగార్డులను సమకూర్చి ఎమ్మెల్యే శివ రాష్ట్రానికే ఆదర్శప్రాయుడుగా నిలిచారని అన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన యువ ఎమ్మెల్యేగా అవార్డును దక్కించుకోవడం ఆయన పట్టుదలకు తార్కాణమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కరిమెరక తులసి, మహిళా సంఘం అద్యక్షురాలు సుజాత, పార్టీ మండల ఉపాధ్యక్షులు సాగిరాజు సాంబరాజు, డీసీ చైర్మన్ తోట ఫణి, రూప్ కుమార్ వర్మ, కోమటి బాబులు, కాతిత బుజ్జి, , చింతలపాటి సీతారామరాజు, కట్టా గంగాధరరావు, రామకృష్ణరాజు, సుబ్బరాజు, కళ్ళేపల్లి సతీష్‌రాజు, పోలేశ్వరరావు, బాబీ, చంటిరాజు, యిరింకి బుజ్జి, రూరల్ బ్యాంకు అధ్యక్షులు చింతలపాటి శ్రీహరిరాజు, తాడి శ్రీనివాస్, యర్రా చిట్టిబాబు, కరిమెరక శ్రీనివాసరావు తదితరులు నాయకత్వం వహించారు.

# పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం !

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** టీడీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పాలన సాగిస్తుందని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. ఆరేడు, పాందువ్వ, ఉణుదుర్రు, కోలమూరు గ్రామాల్లో జరిగిన జన చైతన్య యాత్రల సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే , మండల పార్టీ అద్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, మంతెన సూర్యనారాయణరాజు తదితరులు పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు నిర్మించి, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించానన్నారు. అర్హులకు రేషన్‌కార్డులు, ఫించన్లు, హౌసింగ్ రుణాలను అందిస్తున్నానన్నారు. ప్రణాళికాబద్ధంగా రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తానన్నారు. త్వరలోనే పుంతరోడ్లను నిర్మించేందుకు 20వేల గ్రావెల్ లారీలను సంసిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు. రుణ మాఫీల ద్వారా రైతులు, కౌలురైతులు, మహిళలకు మేలు చేస్తున్నారని వివరించారు.. పేదరిక నిర్మూలనకు చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న దేశ నాయకులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాత్రల సందర్భంగా పూర్తి అయిన రోడ్లకు ప్రారంభోత్సవాలు, కొత్త రోడ్లకు శశంకుస్థాపనలు చేసారు. జనం చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే ఓపిగ్గా విని త్వరలో వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆరేడులో పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే శివను ఘనంగా సత్కరించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలను పరిశీలించి హౌళిక వసతులపై ఎమ్మెల్యే ఆరా తీసారు. ఈకార్యక్రమాల్లో సర్పంచులు పిప్పిరశెట్టి పోలేశ్వరరావు, అల్లూరి రాంబాబు, దాట్ల పర్వతవర్ధని, నేతల మంగన్న, ఉప సర్పంచులు, ఎంపిటిసిలు నీలం సూర్యనారాయణ, చింతలపాటి కృష్ణవేణి, బండారు వీరరాఘవులు, పార్టీ అద్యక్షులు సత్తిబాబు, మంతెన సూర్యనారాయణరాజు, కూనపరాజు రామకృష్ణరాజు, కృష్ణరాజు, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తులసి, సుజాత, నిర్మల, అనంతలక్ష్మి, ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణ, డీసి చైర్మన్ తోట ఫణి, నాయకులు కాతిత మహంకాళి, బుజ్జి, దండు సుబ్బరాజు, సతీష్‌రాజు, గంధం బుజ్జి, తాళ్లూరి విజయరత్నం, తేలి రాజారావు, కందుల బలరామ్, రూప్‌కుమార్ వర్మ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని భీమవరం మున్సిపాలిటి

మాజీ ఎంఎల్ఎ గ్రంధి




**రాజధాని ప్రతినిధి, (కరింశెట్టి మూర్తి) (భీమవరం) :** ఏళ్ళ తరబడి పనులు నత్తనడకన సాగటం వలన భీమవరం మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవటం లేదని భీమవరం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాజీ ఎంఎల్ఎ, వైయస్ఆర్ పార్టీ భీమవరం నియోజకవర్గ కన్వీనర్ గ్రంధి శ్రీనివాస్ ఆరోపించారు. అధికార తెలుగుదేశం ప్రభుత్వం స్థానిక ఎంఎల్ఎ అంజిబాబు మాటల్లో తప్ప చేతల్లో ఏ పని చెయ్యటం లేదని, భీమవరం బైపాస్ రోడ్డులో రైల్వే గేటు లేకపోవటం వలన నిత్యం భీమవరం లో ట్రాఫిక్ సమస్య తీరటం లేదని, చాలా ఏళ్ళ నుండి గేటు లేకపోవటంతో పాలకొల్లు, వీరవాసరం, మార్టేరు నుండి భీమవరం మీదుగా వెళ్ళే వాహనాలు టౌన్ లోపలి నుండి వెళ్ళటం వలన చాలా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఈ విషయం పై ప్రస్తుత ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు చొరవ చూపక పోవటం చాలా సిగ్గు పడాల్సిన విషయం అని అన్నారు. అలాగే తాను ఎంఎల్ఎగా ఉన్న సమయంలో యనదుర్రు కాలువపై 4 వంతెనలు శాంక్షన్ చేయించానని అవి ఇప్పటికీ పూర్తికాలేదని. ఇటీవల పేదలు గృహాల కోసం మట్టిపూడిక చేసిన పనుల్లో చాలా అవకతవకలు ఉన్నాయన్నారు. యనమదుర్రు కాలువలో మున్సిపాలిటి వారు చెత్త డంపింగ్ గా మార్చేసారని, కాలువ పూడిపోవటం వలన భవిష్యత్తులో ప్రవాహానికి చెత్త అడ్డుపడి భీమవరం మునిగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే నాకు సంబందంలేని వారు చాలాచోట్ల తన పేరు వాడుకుంటున్నారని, అలా ఎక్కడైనా జరిగితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరిచర్ల నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.


## 16న జరగనున్న కాపు సత్యాగ్రహ పాదయాత్రపై సమీక్ష

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి–జిఎన్‌రావ్ :** కాపు సామాజిక వర్గాన్ని బిసి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నవంబర్ 16 నుంచి కోనసీమలో చేపట్టే సత్యాగ్రహ పాదయాత్ర ఏర్పాట్లపై కాపు సంఘం నాయకులు సమీక్ష నిర్వహించారు. కాపునాడు కన్వీనర్ నల్లా విష్ణుమూర్తి స్వగృహంలో రాష్ట్ర కాపు జెఏసి జాయింట్ కన్వీనర్ ఆకుల రామకృష్ణ స్థానిక కాపు నాయకులతో వివిధ అంశాలపై చర్చించారు. నవంబర్ 16న రావులపాలెం నుంచి ముద్రగడ పాదయాత్ర ప్రారంభమై ఆరురోజులు కొనసాగుతుందని మొత్తం 125 కిలోమీటర్లు ఆయన పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. కాపులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ సత్యాగ్రహ పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు.

**ముద్రగడ పర్యటన సాగేదిలా..**


నవంబర్ 16న రావులపాలెం నుంచి ప్రారంభమై కొత్తపేట, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు మీదుగా అంతర్వేది వరకూ జరుగుతుంది. ఆరురోజుల పాటు జరిగే పాదయాత్రకు బస, భోజన సదుపాయం, ఇతర సదుపాయాలపై కమిటి చర్చించింది. ఈ కార్యక్రమంలో కాపుసంఘం నేతలు కల్వకొలను తాతాజీ, నల్లా పవన్. ఏడిద దొరబాబు, పెద్దిరెడ్డి రాంబాబు, అరిగెల నాని, సలాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకొత్తలంక వలీబాబా ఉరుసు మహోత్సవములు



**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి–జిఎన్.రావ్ :** ముమ్మిడివరం పరిధిలోని కొత్తలంక గ్రామంలో ఉన్న శ్రీకొత్తలంక వలీబాబావారి ఉత్సవాలు, శ్రీశ్రీశ్రీ మహాత్ములగు హజరత్ సయ్యద్ అహ్మద్ వలిషా ఖాదర్ వలీబాబా 70వ వార్షికోత్సవ మహోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు దర్గా నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉరుసు మహోత్సవములు పురస్కరించుకుని డిశంబర్ 12వ తేది సోమవార రాత్రి గంధం పూయుట, 13వ తేది మంగళవారం దీపారాధన, 14వ తేది బుధవారం జిఆర్ఎస్ ఉరుసు ఉత్సవములు అత్యంత వైభవంగా జరుగును.

## వైభవంగా నాగులచవితి మహోత్సవాలు



**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి–జిఎన్.రావ్ :** కోనసీమలో అమలాపురం పరిధిలో నాగులచవితిని పురస్కరించుకుని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలు, నాగేంద్రుని ఆలయాలతో పాటు పాముల పుట్టల వద్ద భక్తజనావళి అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులచవితి రోజున ఉదయమే తలస్నానంచేసి పుట్ట దగ్గరకు వెళ్లి నాగరాజును పూజించి పాలు, కోడిగుడ్లు, చలిమిడి, చిమ్మి, అరటిపండ్లు, తాటిబుర్రగుంజు, తేగలు మొదలగు వాటిని నాగరాజుకు నివేదన చేస్తారు. ఈ పుట్ట మట్టిని పుట్ట బంగారమని, దాన్ని కొద్దిగా తీసుకుని చెవి దగ్గర పెట్టుకుంటే చెవి బాధలు ఉన్నవారికి తొలగిపోతాయని విశ్వాసం. పుట్ట వద్ద దీపావళి నాడు మిగిలిన మతాబులు, కాకరకొవ్వొత్తులు, టపాసులు కాలుస్తారు. కోనసీమలో అమలాపురం శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గండువీధి, దడ్డువారి అగ్రహారం వద్ద ఉన్న పుట్టలు, బండారులంక సుబ్రహ్మణ్యుని ఆలయం, ఎ.వేమవరం స్కందవనం, పలు ప్రాంతాల్లోని ఆలయాలు, పుట్టలు భక్తజనావళితో పోటెత్తాయి.

## అప్రమత్తం

- సీఎం క్యాంపు వద్ద పోలీసు బలగాలు
- మావోయిస్టుల బంద్ ప్రభావం

రాజధాని ప్రతినిధి–విజయవాడ : మావోయిస్టుల బంద్‌తో విజయవాడ నగరంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సీఎం కార్యాలయం దగ్గర భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం క్యాంపు కార్యాలయం నుంచి అనుసంధానంగా ఉన్న రహదారుల మార్గాలను మూసివేశారు. ఆయా మార్గాల్లో పోలీసు ఆంక్షను విధించారు సీఎం క్యాంపు కార్యాలయం చుట్టూ భద్రతా బలగాన్ని మరింత పెంచారు. అనుమానితుల కదలికలపై నిఘా ఉంచారు. నగర పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ పర్యవేక్షణలో ప్రత్యేక నిఘా ఉంచారు.

# 19న రాజమహేంద్రవరంలో జరిగే సభను విజయవంతం చేయండి

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శివాజీ

**రాజధాని వార్తలు, కోనసీమ ప్రతినిధి–జిఎన్.రావ్ :** దళిత, గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. ఈ నెల 19న రాజమహేంద్రవరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందన సభ ఏర్పాటు తదితర అంశాలపై దళిత నాయకులతో అమలాపురం జడ్పి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శివాజి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనులు ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు పదిహేను రోజుల్లో స్పందించకపోతే కమిషన్ దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా వినియోగించే విధంగా పర్యవేక్షిస్తున్నామని చైర్మన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్సి కార్పోరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు పొంది ఆర్థికంగా ఎస్సీలు బలోపేతం కావాలన్నారు. అయితే రుణాలు పొంది యూనిట్లు ఏర్పాటు చేయట్లేదనే అపోహ ఉందని, ఆ అపోహాలకు తావు లేకుండా ఎస్సీలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను తాను పంచుకుని దళితుల కోసం పోరాడి జైలుకు వెళ్లిన తొలి వ్యక్తి తానని అన్నారు. దళిత గిరిజనులు ఈ నెల 19వ తేదిన రాజమహేంద్రవరంలో



ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేసి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుందామని శివాజి పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలో నిర్వహించనున్న మహాగర్జన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అమలాపురం మండల తహసీల్దార్ నక్కా చిట్టిబాబు, ఇసుకభట్ల రఘుబాబు, జంగా బాబూరావు, బొంతు బాలరాజు, చిల్లా జగదీశ్వరి, పెనుమళ్ల చిట్టిబాబు, చిల్లా పురుషోత్తం, సాపే బాలరాజు, కాశి వెంకట్రావు, బొమ్మి ఇజ్రాయేల్, దేవరపల్లి శాంతకుమార్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ధనరాశి శ్యామ్‌సుందర్, రాజోలు నియోజకవర్గ షెడ్యూలు కూలాల సంక్షేమ అధ్యక్షులు కె.మురళీకృష్ణకుమార్, రిటైర్డ్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ సాపే బాలరవి, కనీస వేతన సలహా మండలి సభ్యులు కుసుమ సూర్యమోహన్, నాగాబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎం.ఎల్.ఏ మొడియం శ్రీనివాసరావు

**అన్నంరెడ్డి సుబ్బారావు రాజధాని ప్రతినిధి- కొయ్యలగూడెం :** అభివృద్ధి అజెండాగా ముఖ్యమంత్రినాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం అహర్నిశలు కష్టపడి పనిచేస్తోందని పోలవరం ఎం.ఎల్.ఏ మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ తలపెట్టిన జనచైతన్య యాత్రను పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఎన్.టి.ఆర్ భరోసాపథకం ద్వారా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పదిహేనువందల వంతున ప్రతి నెలా ఫెన్షన్లు పంపిణీ జరుగుతోందని. రైతురుణ ఉపశమన పథకం ద్వారా రైతుకుటూంబాలకు రూ.1.50లక్షలు, డ్వాక్రా సంఘాలకు ఒక్కొక్క సభ్యురాలుకు పదివేలరూపాయలు వంతున రుణమాఫీ చేసినట్లు ఎం.ఎల్.ఏ ప్రజలకు వివరించారు. ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకంద్వారా పేదప్రజలకు ఉచితంగా ఆధునిక వైద్యం, శస్త్రచికిత్సలు చేయిస్తున్నట్లు ఆయన వివరించారు. చంద్రన్న బీమా పథకం ద్వారా అసంఘటిత కార్మికుల కుటుంబాలకు బీమా సదుపాయం కల్పించినట్లు చెప్పారు. 24గంటలు గృహలకు విద్యుత్‌సరఫరా, నదుల అనుసంధానం నదుల జలాలను కృష్ణానదికి, అక్కడినుంచి రాయలుసీమకు సరఫరాచేయటం చంద్రబాబువల్లే సాధ్యమయిందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. సమాజంలోని కాపులు, నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌లు ఏర్పాటుచేసి వారి ఆర్థికాభివృద్ధికి వారి పిల్లల విద్యాభ్యాసానికి ప్రభుత్వం ఉచిత ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎం.ఎల్.ఏ. వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ద్వారా ఆయావర్గాల ప్రజల సంక్షేమానికి, వారినివాస ప్రాంతాలకు అభివృద్ధికి విలుగా నిదులుకేటాయించినట్లు వివరించారు. కొయ్యలగూడెం పట్టణంలో గత రెండున్నరేళ్ల కాలంలో కోటి యాభైలక్షల రూపాయలు ఖర్చుతో సి.సి. రహదారులు నిర్మించటం జరిగిందిని మరో రూ.60లక్షలు నిధులుతో మిగిలిన వీధులలోకూడా సి.సి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. తొలుత శ్రావణసిద్ధివినాయకుడి



జనచైతన్య యాత్రలో భాగంగా కొయ్యలగూడెం ప్రధాన రహదారిపై పార్టీ కార్యకర్తలతో కలసి నడుస్తున్న ఎం.ఎల్.ఏ.

గుడిలో కొబ్బరికాయలు కొట్టి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.టి.రామారావు విగ్రహానికి ఎం.ఎల్.ఏ తదితరులు పూలమాలలు వేసారు. అనంతరం ప్రధానరహదారులలో పాదయాత్రలు జరిపి పార్టీ జనచైతన్య యాత్రల కరపత్రాలను ప్రజలకు పంచారు. తర్వాత 11వ వార్డు మీదుగా వారపు సంతలోకి వెళ్ళి కూరగాయల దుకాణలను, కూరగాయలుకొంటూన్న ప్రజలను ఎం.ఎల్.ఏ పలకరించి మాట్లాడారు. ఒక కూరగాయల దుకాణంలో ఎం.ఎల్.ఏ నేలమీదకూర్చోని కూరగాయలను తక్కెళతో తూచికొను గోలుదారులకు విక్రయించారు. అక్కడినుంచి 12వవార్డు అటోనగర్, 8,9,7,6. వార్డులలో ఎం.ఎల్.ఏ. విస్తృతంగా పాదయాత్ర జరిపి జనచైతన్య యాత్రలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు ఇచ్చి ప్రభుత్వ పథకాలను వివరించటంతో పాటు వారి సమస్యలను కూడా తెలుసుకున్నారు. కొన్ని సి.సి. రోడ్లను ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్.పి. ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఎం.పి.పి అయిన పర్తి చందనశ్రీదేవి, ఎన్. సతీష్, పారేపల్లి శ్రీనివాస్, ఎం.పి.టి.సి యం. సత్తిపండు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రుణాల కోసం దళారులను ఆశ్రయించవద్దు.. ఎం.పి.డి.ఓ

**అన్నరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి–కొయ్యలగూడెం :** స్వయం ఉపాధిరుణాల కోసం దరఖాస్తు చేసే వారు రుణాలు మంజూరు కోసం దళారులను ఆక్రయించి మోసపోవద్దని, వారికి డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని ఎం.పి.డి.ఓ.ఎం.రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుణాలు మంజురు చేయిస్తామని, అధికారులతో మాట్లాడుతామని చెప్పిలబ్ధిదారులను మోసగిస్తున్న విషయం మండల పరిషత్ కార్యాలయం అధికారుల దృష్టికి వచ్చిందని అటువంటి దళారులను, మధ్య వర్తులను ఎవరినీ నమ్మవద్దని ఆయన కోరారు. దళారుల ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందని. దరఖాస్తు దారులు నేరుగా అధికారుల దగ్గరకు వచ్చి ధంఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

## వీరవాసరంలో శాఖా గ్రంధాలయంకు శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు

**రాజధాని ప్రతినిధి, (కరింశెట్టి మూర్తి) (వీరవాసరం) :** పురాతనమైన వీరవాసరం బోను పవిడయ్య గ్రంధాలయాన్ని తొలగించి సుమారు రూ. 30.25 లక్షలతో నూతన భవనం నిర్మించటానికి భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు శంఖుస్థాపన చేసారు. అనంతరం నిర్వహించిన సభలో గ్రంధాలయాల విశిష్ఠత గురించి వివరించారు. గ్రంధాలయాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేలా జిల్లా గ్రంధాలయాల సంస్ధ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ గ్రంధాలయం డిజిటల్ గ్రంధాలయంగా రూపుదిద్దాలని ఆకాంక్షిచారు. వీరవాసరం లో చాలా సమస్యలు ఉన్నాయని త్వరలో ఒక్కోక్కటిగా పరిష్కరిస్తానని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ జయ్యవరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జిల్లాలో నిబ్బంది కొరత, అరకొర నిధులతో గ్రంధాలయాలు కొనసాగుతున్నాయని కనీసం రోజూవారి వేతనంతో సిబ్బందిని నియమించుకొనేలా ప్రభుత్వం వెసులు బాటు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోతహశీల్ధార్ ఎం.వి.తిలక్ స్థానిక ఎంపిటీసిలు, సర్పంచ్ పీతల విక్టోరియా మహారాణి, వీరవల్లి చంద్రశేఖర్, గుండా రామకృష్ణ, పోలిశెట్టి దాసు, నూకల అప్పాజీ, రాయపల్లి వెంకట్, పాల్గొన్నారు.

**ప్రోటోకాల్ రగడ**

వీరవాసరం బోను పవిడయ్య గ్రంధాలయం శంకుస్థాపన కార్యక్రమం వివరాలు జిల్లా మంత్రి పీతల సుజాత కు తెలియజేయలేదని సుజాత వర్గీయులు ఆగ్రంహం చెంది కొంత సేపు జాతీయరహదారిని స్ధంబింపజేసి రాస్తారోకో నిర్వహించారు. ప్రోటోకాల్ ప్రకారం మంత్రికి వీరవాసరంలో జరిగే కార్యక్రమాలు తెలియజేయటంలేదని నిరసన తెలియజేసారు. ఇదిలా ఉండగా ఎంఎల్ఎ అంజిబాబు, మండల టి.డి.పి అధ్యక్షులు చంద్రశేఖర్ వివరణ ఇవ్వగా రాస్తారోకో విరమించారు.

# టగ్ ఆఫ్ వార్‌గా అమెరికా అధ్యక్ష ఎన్నికలు

తెలంగాణ లోనేకాదు, అమెరికాలోనూ వేర్పాటు వాదమే పనిచేస్తుందనిపిస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో నిన్నమొన్న వరకు వెనుకబడిన రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ రోజు రోజుకు ముందు కెళ్లటం ఆశ్యర్యం కలిగిస్తోంది. అమెరికా ప్రజలు స్వతంత్ర్యంగా ఆలోచిస్తారని, కలివిడిగా ఉంటారని పేరొందారు. అయితే ట్రంప్ ముందుకు దూసుకుపోవడం సాంప్రదాయ వాదులను భయపెట్టిస్తోంది. నిజానికి ట్రంప్ వ్యక్తిగత విషయాలు ఏమంత మంచిగా ఉండవు. జాత్యహంకారంతో కూడిన ఆయన ప్రచారం వలసవాదులను చాలా ఇబ్బంది కలిగిస్తోంది. ఆసియా దేశాల నుంచి వచ్చిన వారిని వెనక్కు పంపుతామని, ముస్లింలను దేశం నుంచి వెలివేస్తామని ఆయన ప్రకటించడం ప్రపంచ దేశాలు ఉలిక్కి పడేలా చేసింది. అమెరికన్లకే ఉద్యోగాలని, మిగతావారిని ఇక్కడి నుంచి పంపేస్తామని హెచ్చరించారు. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ రియల్ ఎస్టేట్ కింగ్, ఆడవారిపై ఆయన అభిప్రాయాలు కూడా చాలా నాసిరకంగా ఉంటాయి. నలుగురు భార్యలు, కూతుర్లను కూడా ఆడవారిగానే చూసే మనస్థత్వం... ఇప్పటికే అనేక మంది మహిళలు ట్రంప్ తమను లైంగికంగా వేధించాడని బహిరంగంగా ప్రకటించారు. అంతేకాదు ట్రంప్ రియల్ ఎస్టేట్‌లకు అడ్డువచ్చిన వారిని ఎలాగొలా అడ్డు తప్పించుకుంటారు. ఆస్ట్రియాలో తనకో గోల్ఫ్‌కోర్టు ఉంది. దానికి ఎదురుగా కుమారుడితో ఒక వృద్ధురాలు నివాసముంటుంది. ఆ స్థలాన్ని అమ్మాల్సిందిగా ట్రంప్ అనునాయులు ఆమెను అడిగారు. దానికి ఆ వృద్ధురాలు సమేమిరా అంది. అంతే ఆమె ఇంటిపై రాత్రిళ్లు ఫ్లడ్ లైట్లు పడేవిధంగా చేశారు. అంతేకాదు ఆమెకు నీటి కనెక్షన్ కూడా కట్ చేయించాడు. నాలుగేళ్లనుంచి ఆమె బయట కాలువ నుంచే నీళ్లు తెచ్చుకుంటోంది. సామాజిక అంశాలపై గాని, సమాజిక బాధ్యతగాని లేని రాజకీయ నాయకుడని మేథావులు మధన పడుతున్నారు. అయితే ప్రస్తుతం భారత దేశం విషయంలో ఆయన తన వైఖరిని మార్చుకున్నారు. మొన్నటికి మొన్న బాలీవుడ్ తారాగణంతో కార్యక్రమాలను నిర్వహించి భారత్‌ను పొగిడారు.

### అనూహ్యంగా పెరిగిన ట్రంప్ ఓటింగ్ శాతం



### హిల్లరీ క్లింటన్‌కు పెరుగుతున్న ఒత్తిడి

డెమాక్రటిక్ పార్టీకి చెందిన హిల్లరీ క్లింటన్ విషయం వేరు... ఆమె వాగ్ధాటి అసామాన్యం.. అనేక విషయాల్లో ఆమె చక్కటి చతురోక్తులతో ప్రేక్షకాదరణ పొందారు. డోనాల్డ్ ట్రంప్‌తో జరిగిన మొదటి రెండు చర్చావేదికల్లోనూ ఆమె మంచి ప్రసంగాలను చేశారు. మొదట్లో ఆమె విజయం నల్లేరుపై నడకనుకున్నా...రానురాను... ట్రంప్ ఆమెకు గట్టి ప్రత్యర్థిగా మారారు. ప్రస్తుతం ఆమె కఠిన పరీక్ష ఎదుర్కొంటున్నారని చెప్పక తప్పదు. ఒబామా ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల శాఖా మంత్రిగా పనిచేసినప్పుడు అనేక ప్రభుత్వ మెయిళ్లను స్వంత సర్వరు నుంచి నిర్వహించారని, ఉత్తర కొరియా అణ్వాయుధాలు కలిగిఉండటం, దానికి చైనా మద్దతు ఇవ్వడంపై అవసరమైతే చైనాను చుట్టుముడతాం అని రహస్య సమావేశాల్లో ఆమె వ్యాఖ్యానించడం లీక్ అవ్వడంతో ఆమె దారుణ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తోందం టున్నారు నిపుణులు. ట్రంప్ బాలీవుడ్‌తో భారతీయ ఓటర్లను ఆకర్షించగా, ఒబామా వైట్ హౌస్‌లో తొలిసారిగా దీపావళి జరిపి భారతీయుల మనస్సులను గెలుచుకున్నారు. నిజానికి అమెరికన్లంతా ట్రంప్‌కు బాసటగా నిలవగా, ఒబామా వలసవాదులను ఆకట్టుకుంటున్నారు. ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న హిల్లరీ క్లింటన్.. న్యూమెక్సికోలో ప్రచార ర్యాలీలో మాట్లాడుతూ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. దశాబ్దాలుగా ట్రంప్ మహిళలను అవమానిస్తూ.. హేళనచేస్తూనే ఉన్నారని ఆరోపిస్తూ, వారి శరీరాకృతులకు రేటింగులు ఇస్తుంటారని మాజీ విశ్వసుందరి అలీషియా మచాడోను ట్రంప్ ఎలా హేళన చేశారో వివరించారు . ఈ ర్యాలీలో హిల్లరీ అలీషియాతో కలిసి పాల్గొన్నారు. ఆడవారిని హేళన చేయడం ద్వారా తాను గొప్పవాడై పోయినట్లుగా ట్రంప్ భావిస్తుంటారని, వారిని మనుషుల్లాగే చూడరని మండిపడ్డారు. ట్రంప్ తనను పిగ్గీ అని హేళన చేయడంతో కొన్నేళ్ల పాటు తాను సరిగ్గా ఆహారం తీసుకోలేక ఈటింగ్ డిజార్డర్స్‌తో బాధ పడ్డానని అలీషియా పేర్కొంది. ట్రంప్‌ది వికృత మనస్తత్వమని విమర్శించింది. హిల్లరీక్లింటన్ ప్రైవేటు సర్వర్‌తో మెయిల్స్ చేశారని, దాదాపు 65 వేల మెయిళ్లను ఆనాటి అధ్యక్షుడు బిల్‌క్లింటన్‌తో పంచుకున్నారని, 33 వేల ఈ మెయిల్స్ లేకుండా చేశారని ఎఫ్‌బీఐ విచారణకు ఆదేశించడం ఆమెకు ప్రతికూల అంశంగా మారింది.

### అధ్యక్షపీఠం ట్రంప్‌దైతే..

డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవి నలంకరిస్తే ముస్లింలతోపాటు, ఆసియా దేశాల వలసవాదులకు ముప్పుఉంటుందని భావిస్తున్నారు. స్థానికులకే అన్ని ఉద్యోగాలు పేరుతో విదేశీయులను వెనక్కి పంపుతామని ఆయన ఇదివరకే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే... ఈ మధ్యకాలంలో భారతీయుల ఆత్మీయులని ఆయన పేర్కొన్నప్పటికీ విజేత అయిన తర్వాత ఈ వాగ్ధానాన్ని నిలబెట్టుకుంటారన్న నమ్మకం ప్రజల్లో లేదు. హిల్లరీ క్లింటన్ ఉదార వీసా విధానంతో వారానికి సుమారు 60 కోట్లమంది వారానికి అమెరికా చేరతారని, అలాంటి పరిస్థితుల్లో అమెరికా ప్రజల భవిష్యత్ ఏమిటని తాజాగా ప్రకటించిన విషయం తెలిసిందే...

డోనాల్డ్ ట్రంప్ గెలిస్తే అమెరికా శత్రుదేశం రష్యా పండుగ చేసుకుంటుంది. 1980 శతకంలో మైఖేల్ గోర్బచేవ్ రష్యా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సరళీకృత విధానాన్ని దేశంలో ప్రవేశపెట్టగానే అమెరికా ఆదేశ వ్యవహారాల్లో తలదూర్చి సోవియట్ యూనియన్ ఆఫ్ రష్యాను ముక్కలు చేసింది. దానికి ప్రతీకారం తీర్చుకునే అవకాశం ట్రంప్ ద్వారా రష్యాకు వచ్చినట్లే...అంటే అమెరికా అగ్రదేశం అంటానికి ఇకపై ఉండదు. **- బోస్**

### గెలిస్తే హిల్లరీ మొదటి మహిళా అధ్యక్షురాలు

హిల్లరీ క్లింటన్ అధ్యక్ష పదవిని అలంకరిస్తే రష్యాకు, అమెరికాకు ప్రచ్ఛన్న యుద్ధం తప్పకపోవచ్చు. ప్రపంచ దేశాలు 190 ఉండగా వాటిలో 120 దేశాల్లో అమెరికా సైన్యం ఉంది. అది మరిన్ని దేశాలకు విస్తరించే అవకాశం ఉంది. అంతేకాకుండా అగ్రదేశం తన అహంభావాన్ని చిన్న దేశాలపై రుద్దుతూనే ఉంటుంది. ఆయుధాల అమ్మకాలను నిరంతరాయంగా కొనసాగించడానికి దేశాల మధ్య వైరం కల్పించే అవకాశాలు అమెరికాకు ఇకపై కూడా ఉంటాయి.



విట్ యూనివర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి వెంకయ్య, చంద్రబాబు తదితరులు

# అమరావతిలో విట్ విశ్వవిద్యాలయం

- శంకుస్థాపన చేసిన మంత్రి వెంకయ్య నాయుడు
- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



విట్ యూనివర్సిటీ నిర్మాణం జరిగే ప్రదేశం ఇదే

**రాజధాని ప్రతినిధి ,(తుళ్ళూరు) :** వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) బ్రాంచీని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు విట్ నిర్మాణానికి రాజధానిలోని ఐనవోలులో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ దేశంలో వాణిజ్యపరంగా రెండు తెలుగు రాష్ట్రాలు ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. వ్యాపారం, వ్యవసాయం రెండు కళ్లులాంటివన్నారు. సంపద పెంచుకోనేందుకు రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నారు. విట్‌ను అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన చక్కటి విద్యా సంస్థగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విట్ సంస్థల్లో అమరావతి నంబర్‌వన్ క్యాంపస్‌గా ఉండాలని ఆకాంక్షించారు. విట్ సంస్థ ఛాన్సలర్ విశ్వనాథన్ మాట్లాడుతూ ప్రసుత్తం ప్రపంచ వ్యాప్తంగా రెండువందల విశ్వవిద్యాలయాలతో విట్ అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుందని వివరించారు. దీనివల్ల తమ సంస్థలో రెండేళు ళ పూర్తి చేసుకున్న విద్యార్థులు అమెరికా, అస్ట్రేలియా, యుకెల్లోని ఉన్నత విశ్వవిద్యాలయాల్లో మరో రెండు సంవత్సరాల పాటు విద్యను అభ్యసించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇటువంటి ప్రస్థిది విశ్వవిద్యాలయం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరావతి ప్రాంతంలో స్థలం కేటాయించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలోనే ఇక్కడ కోర్సులు ప్రవేశపెట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.విట్ చేరేందుకు ఏప్రిల్ ఐదు నుంచి ఏప్రియల్ 16 వరకు దేశవ్యాప్తంగా 120 పట్టణాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తమ సంస్థలో 52 దేశాలకు చెందిన 32 వేలమంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. విట్ అందిస్తున్న 14 బిటెక్ కోర్సులకు అమెరికాలోని ఎబిఈటి అక్రిడేషన్ సంస్థ ప్రపంచస్థాయిలో ఉత్తమంగా గుర్తించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రావెల కిషోర్‌బాబు, నారాయణ, చిన్నరజాప్ప, గంటాశ్రీనివాస్,ప్రత్తిపటి పుల్లారావు, ఎంపీ రమేష్,మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలకు మెడికోలు బలి

**రాజధాని డెస్క్, విజయవాడ :** దేశంలో వైద్యుల కొరత విపరీతంగా ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి 2 వేల మందికి ఒక వైద్యుడు ఉంటే, దేశంలో 20వేలమందికి ఒక డాక్టరు ఉన్నారు. డాక్టర్ల నిష్పత్తిని పెంచడానికి, పల్లెల్లో కూడా వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైద్య వృత్తిలో ప్రవేశించలేమేని కొందరు, అహర్నిశలు కష్టపడి చదివి ప్రవేశం పొంది, వేధింపులు తాళలేక మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడం సభ్య సమాజాన్ని నివ్వెర పరుస్తున్నాయి.



సంధ్యారాణి పెళ్లి ఫొటో (ఫైల్)

వైద్యవిద్యారంగంలోని అసాధారణ పరిస్థితులను కళ్లకు గట్టిన సంఘటనలే ఐదురోజుల్లో నలుగురు మెడికోల ఆత్మహత్యలు. మెడికోలు మృతిచెందడం తల్లిదండ్రులకే కాకుండా సమాజానికి కూడా ఊహించనంత నష్టం. ఒక్కో డాక్టరుపై ప్రజలు కట్టే పన్నుల నుంచి అనేక లక్షలు వెచ్చించి ప్రభుత్వం వారిని ప్రజలకోసం తయారు చేసుకుంటుంది. అయితే ఆయా వ్యక్తులు చిన్నప్పటి నుంచి అసామాన్య ప్రతిభాపాటవాలు కలిగి, లక్షల మందిలో తమ ప్రతిభను నిరూపించుకొని డాక్టరు కోర్సులో ప్రవేశం పొందుతారు. చాలా మంది ఇక్కడితో అతని / ఆమె భవిష్యత్ సుఖసంతోషాలతో వర్ధిల్లితుంద నుకుంటారు. కాని కథ అక్కడే మొదలవుతుంది.

మెడికల్ కాలేజీలోకి కాలు పెట్టంగానే, కులాలు మొదలవుతాయి. ప్రతికులాన్ని భుజాల మీద మోసుకెళటానికి ఒక ప్రొఫెసర్ అక్కడ తయారుగా ఉంటాడు. మరి కొందరికి డబ్బు పిచ్చి చాలా ఎక్కువగా ఉంటుంది. ఒక నలుగురైదుగురిని కలసి టైటాన్ గోల్డ్ వాచ్ గిఫ్టిగా ఇవ్వండి అంటారు .అంతే వారంతా తలా పదో,పాతికో ( వేలు) వేసి సదరు గిఫ్ట్ అందిస్తారు. అలా జరగలేదంటే పరీక్షలకు హాజరయ్యే అవకాశం లేకుండా చేస్తారు. ఈ తతంగాన్ని విద్యార్థులు కాలేజీ నుంచి బయటకు వచ్చేవరకు కొనసాగిస్తారు.

మరి కొంతమందిపై ఎందుకో అకారణంగా విరుచుకు పడుతుంటారు.ఓర్చుకోవాలి. లేడీ డాక్టర్లపై పురుష ప్రొఫెసర్ల లైంగిక వేధింపులు మరీ దారుణంగా ఉంటాయి. ఒకవైపు చదువు, రెండువైపు కుటుంబం, మూడో వైపు ఈ వేధింపులు వారిని చావువరకు తీసుకువెళుతుంటాయి. నిజానికి డాక్టరు చదివిన ప్రతిఒక్కరూ ఈ వేధింపులను చాలా వరకు భరించిన వారే... వారి తల్లిదండ్రులు ఆయా కాలేజీల్లో ప్రొఫెసర్లయితే తప్ప ఈ వేధింపులను అతీతులుగా ఉండటం చాలా కష్టం. సంధ్యారాణి పీజీ చదువుతున్నారు. పెళ్లయింది.. అంటే ఎంతోకొంత పరిపక్వత పొందిన వారే.. అయినప్పటికీ ఆత్మహత్య చేసుకున్నారంటే అందుకు బలమైన కారణమే ఉంటుంది. ప్రొఫెసర్ లక్ష్మి ఆమెను మానసికంగా దారుణంగా కృంగదీశారని ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ప్రొఫెసర్ లక్ష్మి కాబోయే డాక్టర్లకు విద్యతోపాటు, సమాజానికి వారి సేవలు పనికి వచ్చేవిధంగా విద్యార్థినులను మోటివేట్ చేయవలసిన స్థానంలో ఉన్నారు. ఆమె అందుకు విరుద్ధంగా విద్యార్థులను మానసికంగా చిత్రహింసలు చేసి, వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడం అమానుషం.

తెలుగురాష్ట్రాల్లో ఎక్కువ మంది కార్పొరేట్ విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యలోనే తమ అమూల్యమైన ప్రాణాలను బలితీసుకుంటున్నారు మెడికల్ సీటు సాధించలేదని, మెడికోలు కూడా బలవత్మరణానికి పాల్పడటం మనసుల్ని మెలితిప్పే విషయం. దేవుళ్లుగా ఉండాల్సిన డాక్టర్లు సైకోలు గా మారుతున్నారు. అందుకు ఉదాహరణే అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ . లక్ష్మి.

నల్గొండకు చెందిన రెండో ఏడాది వైద్య విద్యార్థి సాయికుమార్ రెడ్డి స్వంత ఇంటిలోని డాబా నుంచి దూకి చనిపోయాడు. ఎంతో ఇష్టంతో మెడిసిన్‌లో చేరాడు. కలుషిత వాతావరణంలో ఇమడలేక, ఇంట్లో వాళ్లకి చెప్పలేక, బాధను భరించలేక చనిపోవడం కుంటుంబానికి తీరని వ్యధ మిగిల్చింది. నల్గొండ జిల్లా మిర్యాల గూడాకు చెందిన ఉస్మానియా పీజీ వైద్య విద్యార్థిని శ్రావణి ప్రైవేట్ హాస్టల్‌లో సెలైన్‌లో అనెస్థీషియా అధికమోతాదులో కలుపుకొని చనిపోయింది. పశ్చిమ గోదావరి ఆశ్రమ్ ఆసుపత్రిలో బలబద్ర రిషికేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు రాజమండ్రికి చెందిన డా. వెంకటరాజు కుమారుడు. రాష్ట్రంలో సంచలనం కలిగించిన మరొక ఆత్మహత్య సంధ్యది. ఈమె గుంటూరు మెడికల్ కాలేజీలో గైనకాలజీ (స్త్రీప్రసూతి వైద్యం) పీజీ రెండో సంవత్సరం చదువుతున్నారు. గత డిసెంబరులోనే పెళ్లయ్యింది. భర్త పిడియాట్రిస్ట్ (చిన్నపిల్లల డాక్టరు)హైదరాబాద్‌లో ప్రాక్టీసు ఉంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.లక్ష్మి వేధింపులు తట్టుకోలేకే చనిపోతున్నానని ఆమె సూసైడ్ నోట్‌లో రాసిపెట్టుకుంది. పెళ్లికి సెలవలు ఇవ్వడం నుంచి ప్రతి చిన్నవిషయానికి విపరీతంగా వేధించేదని, అందరిముందు చిన్నబుచ్చేదని ఆమె తల్లిదండ్రులకు , భర్తకు రాసిన వేర్వేరు లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆమె మరణం జీర్ణించుకోలేని భర్త డాక్టర్. రవికూడా ఆత్మహత్యకు పాల్పడి ఆసుపత్రిపాలవడం హృదయవిదారకం. చదువు చెప్పే కళాశాలలు, వాటి వాతావరణం, బోధన సిబ్బంది విషయంలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి, దేశానికి విలువైన సేవలు అందించే ఉన్నత విద్యావంతుల బలవన్మరణాలను తగ్గించాలి. ఉన్నత విద్యాబోధనలో సంస్కారవంతులనే నియమించి, విలువలతో కూడిన విద్యను అందించేందుకు తక్షణమే కృషిచేయాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్ లాంటివారికి కనువిప్పుకలిగేలా కఠిన చర్యలు తీసుకోవాలి.

యం.డి. బాబు
డి.టి.డి.సి & కార్గో
డొమెస్టిక్ & ఇంటర్‌నేషనల్ లిమిటెడ్ అన్ని రకముల కొరియర్స్
మరియు 25 కె.జి ల వరకు పార్సిల్స్ దేశవిదేశాలకు పంపబడును
స్పీడ్ కొరియర్ కలదు.
అడ్రస్ :
కాలేజి రోడ్, బ్రాంచి, తుళ్ళూరు : 99852 56797

శ్రీ కల్కి అందరివారు
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి,
లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
ఎం.బేగ్ 8143307812
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు
3658 వ సం॥ క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో
హో హో 1 లా ఇలాహ
హూ హూ 2 ఇల్లల్లాహు
హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహి
ఎవరూ నరకాని పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

మధ్యతరగతి కుటుంబాలకు శుభవార్త
రూ.15 లక్షల నుంచి 20 లక్షలల్లో
అపార్ట్‌మెంట్ కొనాలనుకుంటే
సంప్రదించండి
96768 44442

డెవలప్‌మెంట్ కోసం
రాజధాని అమరావతి ప్రాంతంలో
డెవలప్‌మెంట్ కోసం భూమి కావాలన్నా
లేక భూమి ఇవ్వాలన్నా
సంప్రదించండి
96768 44442

# సమ్మోహితం ..కూచిపూడి నాట్యం ..




**హైదరాబాద్ :** భారతీయ సంగీతం, సంప్రదాయ నృత్యాలు మన సంస్కృతికి ప్రతిబింబమనని,కూచిపూడి నాట్యానికి ఆదరణ తగ్గలేదని, సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమి అధ్యక్షురాలు డాక్టర్. సీ దేవసేన తెలిపారు. మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రామకృష్ణమఠం అధ్యక్షుడు జ్ఞానానంద స్వామి అన్నారు. మానసిక పరమైన ఆనందాన్ని ఇచ్చేవి సంగీతం, నృత్యాలేనని త్యాగరాయ గాన సభ నందనంలో ఏర్పాటుచేసిన మాతృదేవోభవ కార్యక్రమంలో ఆయన అన్నారు. కూచిపూడి నృత్యాలను చక్కని అభినయాలతో ప్రదర్శించిన సరితీదిలీప్‌ను, బాల నృత్యాలను కళాకారులను ఆయన అభినందించారు. ఉత్తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సిద్ధేంద్ర అకాడమి నిర్వాహకులు డాక్టర్ దేవసేను స్వామిజీ కొనియాడారు. మల్లెల బాబూరావు, సంఘ సేవకురాలు బైరిన్నిసాల కూచిపూడి నాట్యాన్ని స్వామి ప్రశంసించారు. నృత్య గురువు సరితా దితీప్‌ను, ఆమె శిష్యురాళ్లను నిర్వాహక సంస్థ తరపున సత్కరించారు. సభకు ముందు కూచిపూడి నృత్యగురువు డాక్టర్ సరితాదిలీప్, అమె శిష్యులు కలిసి ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. వైష్ణవి, హర్షిణి, అక్షర, శ్రావణి, లాలినిధి, కాత్యాయని, శివాని, రుషికి ఈ బాల నర్తకీమణులతో పాటు గురువు సరితీ దిలీప్ వీరంతా కలిసి "జయజయస్వామి", "గణపతి కౌత్వం", ఇందరికీ అభయమిచ్చే చేయి కొలువైయున్నాడే, మహిషాసుర మర్ధిని, నృత్య ప్రియుల నీరాజనాలు అందుకున్నాయి.

నిర్యాణం

మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషి,
శ్రీ ఆకుల శ్రీనివాసరావు గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ....
భగవంతుని ప్రార్థిస్తూ....
ఆకుల శ్రీనివాసరావు
విజయవాడ
పెద్ద కర్మ 06.11.2016
స్నేహితులు :
భాను,పండు,కుమార్,
శ్రీనివాస్, ఖాన్
మరియు
కుటుంబసభ్యులు
అభిమానులు

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18